శ్రీ

మందపాల చరిత్రము.

అయిదంకముల నాటకము

ఇది

ఇంగ్లీషులో షేక్సిపియర్ మహాకవి రచించిన

కింగు లియరు నాటకమునుండి

చెన్నాప్రగడ - భానుమూర్తిచే

తెనిగింపఁబడినది.

రాజమహేంద్రవరము:

యస్. గున్నేశ్వరరావు బ్రదర్సువారి

శ్రీ చింతామణీముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1907.

దీనివెల 8 అణాలు.

కథాసంగ్రహము.

మందపాలుఁ డను భరతఖండపు రాజునకు చండిక, మందర, సుశీలయు నను ముగ్గురుకొమారిత లుండిరి. అతఁడు వార్ధకమున రాజ్యభారము డించి సుఖం బుండఁ గోరిన కాలమున కాలమునకు చండికామందరలవివాహము లాయెనుగాని సుశీల వివాహము కావలసియుండెను. శ్వేతధ్వజుఁడు చండిక భర్త. వర్ధమానుఁడు మందర భర్త. మాళవేశుఁడును మద్రేశుఁడును సుశీలను వరింపఁగోరి రాజాస్థానముననుండిరి. అంత నొక నాఁడు రాజు తన తనయలకుఁ దనయెడఁగల భక్తితాత్పర్యంబుల కనురూపంబుగ తనరాజ్యంబు వారలకుం బంచియిచ్చు నుద్దేశముతోఁ గొలువున వారిం జేరఁబిలిచి వారియెడలఁ బొడలు ప్రేమానుబంధంబు వివరముగఁ దెలుపు మని యానతిచ్చె. కపటస్వభావు లగు చండికామందర లతిశయోక్తులతో నొండొరుల గడువంబారి యమాయికుఁ డగుతండ్రిని కనుగప్పి రాజ్యభాగములు వడసిరి. ధర్మదయాసత్యశీల యగుసుశీల తనయక్కల యిచ్ఛకములకు రోసి తండ్రియెడ సమగ్రభక్తివినయవిధేయతలు గలదయ్యుఁ దన్ను సహధర్మచారిణిగ వరింపఁబోవు భర్తయెడలఁ దనకుఁ గలవిధుల సూచించుచుఁ దండ్రియెడలఁగూడ ప్రేమగౌరవములు తనకు ధర్మసిద్ధము లనిచెప్పె యథార్థవాదీ బంధువిరోధి యన్నట్లు స్తోత్రప్రియుఁ డగుతండ్రి యాగ్రహమునకుం బాత్రంబయ్యె. మందపాలుఁడును సత్యవాది యగుసుమిత్రుఁ డనుపాంచాలదండనాథుని హితోపదేశంబుల నరకుగొనక యతని నిష్ఠురోక్తులకుం గినిసి రోషావిలచిత్తుఁడై వానిని తనరాజ్యము వెలువడ శాసించి సుశీలను విడనాడి యామెకు రావలసిన మూఁడవపాలును దదగ్రజాతలపా లొనర్చి తాను కతిపయపరిజనసమేతుఁడై వారియొద్ద వంతులవుసనుండ నిశ్చయించుకొనెను. ఐశ్వర్యకాముఁ డగుమద్రేశుఁడు మనువు వదులుకొనిపోయె. గుణగ్రహణపారీణుఁ డగు మాళవేశుఁడు సుశీల పాణిగ్రహణంబు సేసి యామెం దోడ్కొని తనవీటి కేఁగె. ప్రభుభక్తిసంపన్నుఁ డగుసుమిత్రుఁడు మాఱువేషమున రాజు పరిచారకులలోఁ జేరెను.

చంద్రసేనుఁ డను సామంతరాజునకు శ్వేతకీర్తి యను నుదారగుణరత్నాకరుఁ డగునొకపుత్రుఁడును, అఖిలదోషకరుండై దోషాకరుఁ డనునన్వర్థనామముగల యొక దాసీపుత్రుఁడును గలరు. మిత్రభేదకుశలుఁ డగు దోషాకరుఁడు సులభస్వభావుఁ డగు తండ్రిని వంచించి యన్న నరణ్యములపా లొనర్చి తండ్రిరాజ్యంబు సర్వంబును బడయఁ

గ్గోరి శ్వేతకీర్తి వ్రాసిన శ్లోక యుత్తరమును సృష్టిచేసి తండ్రిమనసు విఱిచి శ్వేతకీర్తిని తండ్రికన్నులఁ బడకుండు మనిహితోపదేశముగఁ జెప్పిపుచ్చెను.

అంట మందపాలుఁడు చండికచేత నవజ్ఞాతుఁడై శ్వేతధ్వజుని యనునయోక్తుల నుపశాంతి నొందక రౌద్రంబు దాల్చి చండికను శపించి మందరపాలికేఁగ నిశ్చయించి ముందు సుమిత్రునిచే నామెయొద్దకు జాబుపంపెను. చండికయు నట మున్న కుక్షింభరుఁ డనుతనపరిచారకుని యుత్తరమిచ్చి మందరతావుకంపెను. జాబులలోని విరువురును జేరువఱకు మందరయు వర్ధమానుఁడును చంద్రసేనుని నగరమునకుఁ బోయి యుండిరి. చంద్రసేనుఁడు వారితో సంప్రతించి శ్వేతకీర్తి శిరంబుఁ ద్రెంచి తెచ్చినవారికిఁ బారితోషిక మిచ్చెదనని చాటఁబంచెను. శ్వేతకీర్తి యున్మత్తవేషముఁ గైకొని పురమునకు వ్యాలిరాయి చెట్టుఁ బుట్టలు పట్టెను. కుక్షింభరుఁడును సుమిత్రుఁడును చంద్రసేనుని నగరు ముంగిటఁ దారసిల్లగ వారిలో వాక్కలహము పుట్టి చినికిచినికి గాలివానయై నంతట సుమిత్రుఁడు కత్తిఁదూసి కుక్షింభరునిపై కడరెను. ఆంత నాసంక్షోభము విని మందరయు వర్ధమానుఁడును పైకివచ్చి జాబులంది సుబంధునియందు నేరము మోపి వానిం బొండ కొయ్య నుంచిరి. అంతఁ గొంతతడవునకు రాజును విదూషకసమేతుఁడై వచ్చి చంద్రసేనమందిరద్వారమునఁ జేరినవాఁడై పరిచర పరిభవమూలమునఁ దనకుఁ గలిగిన యవమానమునకుం గోపోద్దీపితుఁడై కూఁతునకు నల్లునకుఁ దనరాక నెఱిఁగింపఁ బుచ్చినవారలు మిడిపట్టి జాగుసేసి యెట్టకేలకు వచ్చి సుమిత్రుని బంధ మూడ్చిరిగాని రాజు నెడ నాదర మించుకయులేక భాషింపఁజొచ్చిరి. ఇంతలో చండికయుఁ జేరుటవలన నొకరికొకరు తోడై తండ్రి పరివారమును బరిహాస్యపఱుచు ప్రసంగములో నొకరినొక రతిశయించి పలుకుచుఁ గడ కాముదుకని మతిగలఁచి యాతని వదల్చుకొను నుపాయ మొనర్చిరి. సుమిత్రవిదూషకమాత్ర పరిచరుఁడై రాజు పురము వెడలి తలవాయ విసరు గాలివానలో నడిరేయియైనం దలదాఁచికొన నెలవొసంగని బట్టబయట నివసించి యుండవలసె. అప్పుడున్మత్తవేషధారియై యందంద నల్లాడు శ్వేతకీర్తి వీరికి జతపడియె. శ్వేతకీర్తి యున్మత్త ప్రలాపములతోడను విదూషకుని చాటూక్తులతోడను చిత్తాపస్మార మందిన రాజునకుఁ గాలక్షేప మగుచుండెను. ఈయవస్థలో సదయాంతరంగుఁ డగుచంద్రసేనుఁ డనుకంపాయత్తచిత్తుఁడై రాజు నొకకుటీరముఁ జేర్చి కొంతయుపచారము సలిపెను. ఇంతలో వర్ధమానసితధ్వజులకుఁ గలహములు పొసఁగెను. రాజు దురవస్థయు సల్లిర వైషమ్యమును చారులవలన నెఱింగినవాఁడై నీతివిశారదుం డగు మాళవుండు ప్రభుభక్తి సంపన్నులగు సుమిత్రచంద్రసేనుల యాలోచనతో వర్ధమానశితధ్వజుల గెల్చి రాష్ట్రము రాజునకు

సమర్పించువాఁడై నిగూఢముగ సేనలఁగూర్చి యుద్ధసన్నద్ధుఁడాయెను. చంద్రసేనుఁడీ వ్యవహారమునందుఁ దనకుఁ గల జోక్యమును రాజునకుఁ దానొనర్చిన యుపచారములు నెప్పటికి వప్పకు దోషాకరునితో మర్మము విడిచి తెలుపుచుండువాఁడు. నాస్తికుఁడగు దోషాకరుఁడు పితృసర్వస్వలోలుఁడై భ్రాతృద్రోహమునకుఁ దోడు పితృద్రోహమునకును సమకట్టి తన రాజభక్తి యుట్టిపడఁ బలుకుచు నీరహస్యము లెల్ల మందరావర్ధమానులకుఁ దెలిపి వారి నిష్ఠురకృత్యమునకుం బురికొల్పి తాను చండిక యింటికేఁగె. చంద్రసేను నింట నతిథులయ్యు దాక్షిణ్య మెంచక యాక్రూరకర్ములు వృద్ధుఁడగు చంద్రసేనుని గ్రుడ్డితోడి యిల్లు వెడల నడచిరి. ఈదారుణకృత్యముఁ జూడనోపక చంద్రసేనుని పురజనుఁ డొకఁడు వర్ధమానునితోఁ గలహించి వానియొంట గాయము నాటి తాను మందరచే నిహతుఁడయ్యె. తదనంతర మావర్ధమానుఁ డావ్రణకారణమున నీల్గెను. అదివఱలోనే పాడిదప్పి చండికామందరులతో ననుచిత రహస్యవర్తనలకుం జొచ్చిన దోషాకరుఁడు వర్ధమానుఁడు గతించినతోడనే మందరకు సర్వకార్యధురంధరుఁడై చండికకు మందరయం దనూయాభివర్ధనం బొనర్చుచుండె. చండికయు నిజభర్తృవధోపాయములు చింతించుచు దోషాకరునకుఁ దనహృదయ మెఱింగించుచు కుక్షింభరని వలన జాబు లంపుచుండె.

దిక్కుమాలిన చంద్రసేనున కున్మత్తవేషధారియైన శ్వేతకీర్తియే చేదోడై తన సాంత్వనవచనములతోడను తంత్రకౌశలముచేతను, అతని యార్తిహేతూద్దేశముల నివారించుచుండెను. ఇంతలో మందరయాజ్ఞానుసారముగ చంద్రసేనుని శిరముఁ ద్రుంప కుక్షింభరుఁడు సమీపించుటయు శ్వేతకీర్తి వానిం దెగటార్చి వాని కంచుకాంతర్గుప్తమగు చండికజాబులఁ గైకొని చూచి చండికాదోషాకరుల ద్రోహము బయల్పఱచి శ్వేతధ్వజునింగాయు నుద్దేశముతో జాబులు వానికందఁజేసి దోషాకరుఁడు తన ద్రోహమొప్పుకొననినాఁడు తనకై భేరిమ్రోయించిన ఖడ్గపాణియైవచ్చి యంతయు బుజువుచేయించెదనని చెప్పిపోయెను.

మాళవుఁడు కార్యాంతరవ్యాపృతుఁడై తనపీటికి మరలిపోవలసి వచ్చినందున సుశీల తనసేనాని యాధిపత్యముక్రింద సేనల నాయితంబుసేసి తండ్రిని వెదకి కాంచి తగుసంరక్షణలోనుంచి బయలువెడలుటయు శత్రుసేన శ్వేతధ్వజ దోషాకరుల యాధిపత్యమున యుద్ధసన్నద్ధమయ్యె. శ్వేతకీర్తి తండ్రి నేకాంతస్థలమున సురక్షితుఁజేసి ధర్మపక్షమవలంబించి పోరఁజేరె. దైవబలము చాలమింజేసి మాళవసేన పరాజితమగుటయు సుశీల మందపాలులు బందీకృతులై దోషాకరునిచేతఁ జిక్కిరి. దోషాకరుఁడు వారలం

దన సేనాధికారి యధీనముచేసి రహస్యవధోపాయం బుపదేశించిపుచ్చె. ఇంతలో దోషాకరునకును స్వేతధ్వజునకును వాగ్వాదము పొసఁగిన స్వేతధ్వజుఁడు స్వేతకీర్తి యఖిలపఁజేసిన జాబులలోని దుర్గుణము లుగ్గడించి దోషాకరునియందు దోషమారోపణసేసి ద్వంద్వయుద్ధమున దాని నిర్ధారణసేయువానికై భేరిమ్రోయించెను. ఈలోపల చండికాదత్త విషకారణమున మందర ప్రాణములు వాసెను. చండికయుఁ దన దుష్కృత్యములుఁ బయల్పడినందులకై లజ్జాపరిభూతమానసయై కత్తివాతఁబడి మడిసె. భేరిమ్రోత విని స్వేతకీర్తి దోషాకరునితో నెక్కటికయ్యమునకుం గట్టాయితుండై తండ్రికి రాజు దుర్వర్తనదెల్పి తన్ను తింగించుటయు నమ్మదుకని హృదయమలిసిపోయె. స్వేతకీర్తి దోషాకరుం దలపడి యసిధార నాతని నేలంగూల నేసిన నాతఁడు ప్రాణావశిష్టుండై తన ద్రోహ మెల్లఁ గడవెట్టక బయటవెట్టినతోడనే సుశీలామందపాల ప్రాణరక్షకై స్వేతకీర్తి యుఱుకుతతికి సుశీల పనిదీ తెను. దోషాకరుఁడును ద్వంద్వయుద్ధమున స్వేతకీర్తిచే నందినగాయమున నచిరముననే యుసురువిడిచె. అంతలో రాజును జింతచే జివికిముగ్గిన పండుపలె నేలవ్రాలుటయు సుమిత్రుఁడు వైరాగ్యముగొని పని వినియె. అంత స్వేతధ్వజుఁడు స్వేతకీర్తి కాతని పూర్వపదంబొసంగి తాను రాజ్యభారమువహించి మృతులైనవారి కుచితక్రియలొనర్చి దుష్టశిక్షాశిష్టరక్షణపరుఁడై ప్రజాపరిపాలనంబు చిరంబొనర్చె.

ఈనాటకమునందు వచ్చుపాత్రములు.

పురుషులు.

మందపాలుఁడు—వృద్ధుఁడగు భరతఖండపు రాజు.

శ్వేతధ్వజుఁడు—మందపాలుని మొదటియల్లుఁడు.

వర్ధమానుఁడు—మందపాలుని రెండవయల్లుఁడు.

మాళవేశుఁడు—
మద్రేశుఁడు— } సుశీలను వరించుటకై కొల్వున వచ్చియున్న యిద్దరు రాజులు.

సుమిత్రుఁడు—పాంచాలఖండనాధుఁడు.

చంద్రసేనుఁడు—ఒక సామంతరాజు.

శ్వేతకీర్తి—చంద్రసేనుని పుత్రుఁడు.

దోషాకరుఁడు—చంద్రసేనుని దాసీపుత్రుఁడు.

విదూషకుఁడు, వైద్యుఁడు, సభికుఁడు, పరిచారకులు, చారులు, భటులును.

స్త్రీలు.

చండిక—
మందర—
సుశీల— } మందపాలుని కొమార్తెలు.

మందపాలచరిత్రము.

రంగము—భరతఖండము.

చ. ఎవఁడు గణింపఁగానలవియీని యజాండము లెల్లఁద్రిప్పువాఁ
డెవఁడు తదాశ్రితంబులగు నెల్ల చరాచరమో లిమన్పువాఁ
డెవని యలంఘ్యశాసనము లించుకయేనియు మీఱనేర వీ
భువనములున్న సమస్తమగు భూతచయంబును వానినెంచెదన్.

ప్రథమరంగము—మందపాలుని నగరు.

[సుమిత్రుఁడు, చంద్రసేనుఁడు, దోషాకరుఁడును ప్రవేశించుచున్నారు.]

సుమి—వర్ధమానునికంటె శ్వేతధ్వజునిపైన మన ప్రభువునకెక్కువ మక్కువగల దని నాకుఁదోఁచెడిని.

చంద్ర—ఇదివరలో మనమందఱ మట్లే యనుకొనుచుంటిమిగాని, నేఁడు తూఁచినట్లు లేశమేనియు వారలేకుండ స్వరాజ్యముఁ బంచియిచ్చినరీతిఁ జూడ, నాయన కెవరియం దధికాదరముఁ గలదో తెలియ వలనుపడకున్నయది.

సుమి—ఇతఁడు మీ యాత్మజుఁడే కాఁడా?

చంద్ర—వీఁడు నా సంరక్షణలోనివాఁడే యైనను, వీనిం బుత్రుఁడని యొప్పికొన నాహృదయ మొల్లకయున్నది. నాయెడఁ గలలోపముఁ బొడగనఁగల్గితిరా?

సుమి—లోపమెట్టిదైనను ఫలమింత యాదరణీయంబగుటంజేసి యుక్తముగ నే దోఁచెడిని.

చంద్ర—నాకు ధర్మపత్నియందుఁ గల్గినవాఁడు వీనికంటె నొక హాయన మెక్కువవయసు వాఁడొకరుఁడుఁ గలఁడుకాని, నాకు వానియం దింతయాదరము లేకున్నయది. కోరిపడసినవాఁడు గాకున్నను, తల్లి సౌందర్యగరిమఁ జేసి వీనిం బుత్రుఁగా నేలందగు. దోషాకరా! నీవీమాన్యచరితు నెఱుంగుదే?

దోషా—అయ్యా యెఱుంగను.

చంద్ర—పాంచాలదేశనాథుఁ డగుసుమిత్రుఁ డితని మత్ప్రియసఖుంగాఁ దెలియుము.

దోషా—వందనమో యార్యా.

సుమి—మాబోంట్ల ప్రేమకాస్పదంబవై యాయుష్మంతుఁడవై వర్ధిల్లెదవుగాత!

దోషా—శ్రద్ధచేసి మీప్రేమకుం బాత్రత వడసెదను.

చంద్ర—వీఁడు తొమ్మిది సంవత్సరములనుండి పరదేశవాసము చేసివచ్చినవాఁడు. వెండియు నిలువెడలనై యున్నవాఁడు.

[మందపాలుఁడు, వర్ధమానుఁడు, శ్వేతధ్వజుఁడు, చండిక, మందర, సుశీలయుం బరిచారకులునుం బ్రవేశించుచున్నారు.]

మంద—ఓయి చంద్రసేనా! నీవును దోషాకరుఁడును బోయి మాళవప్రదేశులం బరివేష్టించి యుండుఁడీ.

చంద్ర—దేవర యాజ్ఞానుసార మొనర్చెదను.

(చంద్రసేన దోషాకరులు నిష్క్రమించుచున్నారు.)

మంద—ఉ. క్రమ్మఁదె శరీరపాటవము, మందటిలె న్విషయేచ్ఛలెల్ల, నా
డెందము రాజ్యభారమిఁక డించి సుఖంబుననుండఁగాఁ గడుం
దొందఱ సేయుచున్నయది, తోడనె పిన్నలపై భరంబుమో
పందగుఁ ద్రోవచూచి, పిదప న్నడుపందగు పుణ్యకర్మముల్.

గీ. అట్లుగావున నాకూర్మియల్లురైన
వర్ధమాన, సితధ్వజవర్మలార!
అనఁగు తనయులకే నిచ్చు నరణములను
ముందు నందియ మేమియుఁ జెందకుండఁ
బూని వివరింపఁగా నిచ్ఛ వొడమె నాకు.

క. మాళవప్రదేశులును, సు
శీలంబడయంగఁ గోరిచేరి కొలువునం
జాలదినంబులు వేచిరి
వాలాయముఁ జేయవలయు వరనిర్ణయమున్.

ఉ. కూర్మితనూజలార! యిఁకఁ గోరికల న్విడనాడి యెంతయు
న్నిర్మల చిత్తవృత్తిమెయి నిత్యసుఖస్థితి నందఁగోరి మీ

కీర్తిఁ బెంచియిత్తు భువి నందులకై వివరించి చెప్పుడీ
మర్మములేక ముప్పురను మానుగ నాదెసఁ గల్గు కూరిముల్.

గీ. కన్నమోహంబుఁ గూర్మియుఁ గలసి యమరు
తావున గరిష్ఠ భాగంబు దగులునట్లు
పంచియీఁదగు గావునఁ బలుకవమ్మ
తొలుతఁ దొలుపట్టి, చండికా! తోడరి నీవు.

చండి—శా. తండ్రీ నాయెడఁ దండడించు మమతల్లభ్యంబు భూమండలిం
దండ్రుల్ బిడ్డలయందు నెందును గనంగాఁ బోవఁ బిడ్డలే
వాంఛుం దండ్రుల పట్లసేయుటవి నే వాక్రుచ్చనా నాలుకల్
పండ్రెండైనను జాలవైన వివరింపం బూనెదన్న క్రిమై.

ఆ. కన్నదోయికంటె, కాంతయౌవన రూప
గుణవిలాసములను గొమరుమిగిలి
యఖిలగౌరవముల కాస్పదంబై యొప్పు
బ్రతుకుకంటె, భాగ్యవితతికంటె,
నిఖిలకామ్య సౌఖ్యనిచయంబుకంటె, నో
యార్య! నిన్గణింతు నతిశయముగ.
పలుకులిన్ని యేలఁ బాయని నాకూర్మి
యింతయనుచు నిశ్చయింపరాదు.

సుశీ—(తనలో) సుశీల యేమిసేయందగు. సౌహార్దము హృదయాంతర్గతమ్ము నుంచి మౌనముద్రం దాల్పనగు.

మంద—(పటము గైకొని)

ఉ. కాటుకకొండ చాలుగతిఁ గార్కొను కానన పఙ్క్తులన్ మా
పాటల హృద్యశాద్వల విభాసిత పార్శ్వములౌ స్రవంతులన్
హాటక గర్భితస్థలుల నచ్ఛజలాఢ్య సరోవరంబులం
బాటిలు ప్రాజ్య రాజ్యమిది తత్పరిపాలితమై చనందగున్.

గీ. కాన నీనాల్గు హద్దుల గ్రాలుపుడమి
భర్తయును నీవు సంతతివారు నెలమిఁ
జేరి భుజియింపుఁ డాచంద్రతారకముగ
ఇఁకను నీక్షేమ, మందర! యెఱుఁగవలతు.

మందర—ఉ. చెండియుఁజెప్ప నేల? ఘనవిన్న యుదంతము నింతదాఁకయీ
చంద్రిక యేమి చెప్పె నది సర్వము మద్ధృదయాంతరస్థమై
యుండినదయ్యె, దీన మఱియొండు విశేషము, నిన్నుఁ బాసినం
బందువులెల్ల శాములగుఁ బ్రాణములు న్బరువౌ మదాత్మకున్.

సుశీ—(తనలో) సుశీలా! ఇఁకఁ జేదజీకమే నీపాలు. అయినను నేమి? నా ప్రేమవాలుకను దనుభావమందియు హృదయమునఁ బుష్పలతనే ఫలించుచున్నయది.

మంద—గీ. ఉదయచరమాద్రిమేఖల లూరసి నాదు
యాజ్ఞ వర్తిల్లుచున్న యీయవనిలోన
నీవు మూఁడవపాలగు నీవిశాల
ధాత్రిఁ బాలింపు మాపుత్రపౌత్రకముగ.

గీ. తనయావర్గమునం దుదిదాఁపవయ్యుఁ
గాంత! గుణరూపముల నగ్రగణ్యవౌ సు
శీల! నాపాలిభాగ్యమ! చెప్పుమ నీదు
మల్లమువఁ బాదుకొను కూర్మికెల్ల నిపుడు.

సుశీ—ఏమియును లేదు తండ్రీ!

మంద—ఏమియును లేనిచో నిచ్చునదియు నేమియు నుండదు.

సుశీ—ఆహా! నే నెంత యదృష్టహీనను! ఎదనున్నది పెదవులకుం జేర్ప లేరను. తండ్రీ! నిన్నెంత ప్రేమింపవలెనో యంతవట్టున కించుకేనియు నెక్కువ తక్కువలు లేకుండ నిన్నుఁ బ్రేమించెదను.

మంద—ఏమేమి? సుశీలా! నీపలుకుల నిలకడగా విచారించి యించుక సవరించికొనుము. లేనియెడల, నీయదృష్టం బదృశ్యంబయ్యెడు.

సుశీ—తండ్రీ!

క. కనిపెంచి విద్యబుద్ధియుఁ
జనవు మెయిం గఱపినట్టి జనకుఁడ వటుగా
వునని నుఁ గొల్వఁగవలదే
వినయమునను బరమభక్తి విశ్వాసములన్.

గీ. తలపు లెల్లను నీయంద తగిలియున్న,
మగలచేటికి వడసి నీమగువలిట్లు

వల్కినంత నీమాటలు పాటిసేయ
నగునె? నామాట దెల్పెద నవధరింపు!!

గీ. అవని నాచెట్టవట్టనున్నట్టిఘనుఁడు
డక్కఁగొను నాదుహృదయంబు చక్కఁగను
నేను వీరలవలెఁ దండ్రి కెల్ల కూర్మి
యును నొసంగఁగఁ జెల్లియాడను నిజంబు.

మంద—అగుఁబో! ఇది యెల్ల నీహృదయ పూర్వక మేకదా?

సుశీ—అట్లే తండ్రీ.

మంద—ఈ లేతవయసేడ? ఈ జాతిగుండెయేడ?

సుశీ—తండ్రీ! నిజమాలోచించిన నింత లేతవయసున నీసత్య వాదిత్వమేడ? యనందగు.

మంద—కానిమ్ము. నీసత్యవాదిత్వమే నీకరణముగానిమ్ము.

మ. భువినీరంబులు వహ్ని వాయువు నభంబుం గైర వాబ్జాతబాం
ధవులు న్నాత్ములుగాఁగ మోహమయబంధం బొక్కటం ద్రెంచి యీ
యవనీనాథసభాంతరంబున నవశ్యం బేను నేఁడీతనూ
భవమున్ర్మాసముఁ బోవఁ ద్రోచెద్ద ననల్ప ప్రీతిసంధిల్లగాన్.

గీ. ఇంతనుండియుఁ దనకూన్న లేచ్చి ప్రమింగు
వ్యాఘ్రియును, ధాత్రిమనుజులనాఁకటికి
మెసవురకఁసిమూఁకయు, మేలు నాకు
న శ్మహృదయావు నీకంటె నవనిలోన!

సుమి—మహాప్రభూ:—

మంద—సుమిత్రుఁడా! నీవూరకుండుము. రోషభీషణంబగు కేసరి బారికిం దొలంగుము. నేనీకృతఘ్నను నాబహిఃప్రాణముగఁ జూచుకొనుచు నిది నన్ను ముప్పునఁ గడువం బెట్టునేని కొండంత యాసతో నుండినాఁడ. నేఁటితో నది యెల్ల యుంజెల్లె. అట్లగుట నాకీతనువున చిత్తశాంతియుండదు. ఎవఁడురా హాజారమున? మాళవ మద్రదేశులఁ బిల్వనంపుము. వర్ధమాన సితధ్వజులార! ఇదివరలో నాప్రియతనయల కొసంగిన యరణంబులతో నీమూఁడవపాలునుం గూర్చి యనుభవింపుఁడు. సత్యవాదిత్వమవి

కా క్రమించెదు తనగర్వమే యీసుశీలం జెందుఁగాక! గజతురగాద్రి మదీయసమస్త రాజ్యసంపదలను నేటినుండియు మీయధీనములు సేసెద. శతపరిమితపరిజనసమేతుండనై రాజచిహ్నమాత్రావశేషుండనై వంతుల వెంబడి మీయుభయులమందిరంబులం బ్రొద్దుపుచ్చెద. దీనికిం బ్రమాణంబుగా నీమకుటంబు మీరుభయులును బంచికొనుండు.

(మకుటము నిచ్చుచు)

సుమి—గీ. అనఘ! ప్రేమింతునిన్ను మజ్జనకునట్లు,
ప్రభునిగా భక్తిఁజూచెద, స్వామిఁబోలె
సేవలొనరింతు, నాపాలిదైవముగతిఁ
గొల్తుమదిలోని కోర్కులు కొనలు సాగ.

మంద—విల్లెక్కుడంబడియె. నంపకోలకగ్గంబుగాకుము.

సుమి—

సీ. పడనిమ్ము విశిఖంబు బెడదంబుగాముట్టి యెదగాడఁజొచ్చినఁ గదలనేను
స్వామిచిత్తమొకప్డు స్వార్థ్యంబువీడిన భృత్యునందవినయంబె గణఁబు
తతవివేకము ముఖస్తుతులపాలుగఁజేయు ప్రభువు తప్పులు దిద్దవలదె భృత్యుఁ
డట్లుగావున వినుమప్రియంబనకేను వాక్రుత్తునిటఁగల వాస్తవంబు
నీదుచిన్నతనయ నీకన్నసంతాన
మున సమగ్రభక్తివినయమహిత,
నిందుకుండ తొణుకకుండుట యెఱుఁగవే
యేలనిచ్చకముల చేలవైతి?

ఆ. వె. అయిన నెమ్మనమున నాలోచనముసేసి
యీసుదక్క నీదుశాసనంబు
ద్రిప్పుకోలుమేలు దీనననర్థంబు
వాయువేగిరంబు వలదుసుమ్ము.

మద—సుమిత్రుఁడా! ఇంకనం బ్రేలెదవేని ప్రాణంబులకుం బాసెదవుసుమ్మీ.

సుమి—క. నాయసువు లివెల్లప్పుడు
నీయొద్దంబూటకాలె నీకరవిజయ
శ్రీయొనగూర్పఁగనవి నీ
కై యే విడువంగ వెఱువఁగర్జంబుతలీన్.

మంద—ఛీ! పాపిష్ఠ! నా కనులం బడకుము.

సుమి—తెన్నుగనరసితేని నాహితంబ కర్ణంబుగాఁ దెలిపెదవు.

మంద—నిన్ను సృజించిన దేవునియాన.

సుమి—ఓయి రాజా! నీవేల యిట్లు నిర్నిమిత్తముగఁ బ్రతిజ్ఞలు సేసెదవు?

మంద—ఓరీ! కృతఘ్న! భక్తిహీన! (కత్తిదూసి)

వ.
సి. } దేవా! క్షమింపుము.

సుమి—వైద్యునిం జంపి రోగమును సత్కరించికొనుము. నీశాసనము మరల్పలేని వాఁడనగుటఁ గొన యూపిరియున్నంత దనుక నను నీచేయు నకార్యంబు వలదని వారింపక మానను.

మంద—సీ. విను మూఢ! ప్రభుభక్తి వీసమైనను లేదు మదిఁ గల్గ లేనియిమ్మాడ్కిఁ బూని
సమయోల్లంఘనమును దలపంగ నీవిట్లు నను వాదులాడఁ బట్టంగఁ జనునె తెలివిరె?
ఆడితప్ప నేర్తురె మానధనులు మూర్ధాభిషిక్తులు నగు నవనిపతులు
తెలిసి ప్రల్లదములు వలికితి గాన నా రాష్ట్రంబు వెల్వడి బ్రతుకఁగనుము
నేఁడు మొదలు దీని నేడుదినంబులు
గడువు పెట్టెద నది గడచనంగఁ
బడసి నీ విపటను బొడసూపెదేని నీ
మేనఁ బ్రాణము లుండ మానుమాను.

సుమి—అధిపా! సెలవొసంగుము. నీవీ చందమైన నాకీదేశమే పరదేశము. అన్యదేశములే వాసయోగ్యములు.

(సుశీలతో) త్రికరణశుద్ధిగ ధర్మచారిణివై వసునిను గరుణామయుండగు పరమేశ్వరుఁడే పాలించుఁగాత!

(చండికామందరలతో) మీమాటల యౌదార్యమును సత్ప్రక్రియలం దేటపఱతురు గాక. ఇంతటినుండియుం బ్రపంచమునం దియ్యనిమాటలనే నెయ్యంపుఫల మెల్లయుం జేకూరెడు గాక. ఇదె సుమిత్రుఁడు మీ యందఱ యనుజ్ఞయుం బడసి దేశాంతరమున కేఁగుచున్నాఁడు.

[చంద్రసేనుఁడు మాళవమద్రదేశులను వారి యనుచరులను గూడి తిరిగి ప్రవేశించుచున్నాఁడు.]

చంద్ర—మహాప్రభూ! వీరే మాళవమద్రదేశులు.

మంద—మద్రాధిపా! నా కూఁతుం బరిగ్రహింప నేపాటి కారణంబు గాఁగలయో నో తెలియవలతుం జెప్పుమా.

మద్రే—ఓయుదారచరితా! నీ విదివరలో నేర్పఱచిన ప్రాన్ని కధికారం బపేక్షించు వాఁడను గాను. అంత్యకురం గొదువసేయ నీవును దలంపవే కద?

మంద—ఓ నరపాలోత్తమా! ఇది నాహృదయంబునకుం బ్రియంబై యుండినంత కాల మట్లే యూహించుచుంటిని గాని యిప్పుడు దీనియం దట్టి గౌరవం బెల్లయుం దీఱెఁ; నాయాగ్రహంబునకుం బాత్రంబై యీ కనఁబడు వామాధమయెడ నీ కేమేని యిష్ట ముండినచో దీనిం గైకొమ్ము నీ కిచ్చెద.

మద్రే— నా కుత్తర మేమియుం దోఁచకున్నయది.

మంద—గీ. భువిని దుర్జనపుంజంబు పుట్టినిల్లు
కన్నతండ్రికి నెదలోని కంటకంబు
నయిన దీనికి నాకోపమ యరణంబు
కొనుము వలపున్న, లేకున్న మనుపుడుగుము.

మద్రే—నృపాలోత్తమా! మన్నింపుము. ఇట్లేని నే నీమన్నవు వదలఁ గోరెద.

మంద—మాళవనాధా! మన పూర్వపరిచయంబుం బాటింపవలయునేని నే నసహ్యపడు నెడ నీ వాసఁ జేయవల దని వారింపవలసినవాఁడ. కన్నతండ్రనేనియుం గౌమారిత యనం దలవంపు వాటిల్లు నిద్దురాత్మం బరిహరించి నీ నెయ్యం బెయ్యెడ కేని యర్హ్యం బగుతావునం దగులనిమ్ము.

మాళ—చ. ఇది కడువింత గాదె నృప! యాత్మణికంబున నిక్కమూలనీ
మదికిన నర్ఘరత్నముగ మాన్యగుణోత్తరగా ధరిత్రి నీ
ముదిమికి నూతగాదగిన పుణ్యచరిత్రగఁ దోఁచి యింత నే
యొదకుశిలీముఖుం బగుట కేమియొనర్చె మహాపరాధముల్!

మళి—సీ. అధిప నేఁ జేయంగ నాత్మఁ గోరెడుదానిఁ జేసిచెప్పకె గాని చెప్పఁజేరు
మాటలందునఁ దే నెమ్మదిలోన విసమును గలిగి యిచ్ఛకములు పలుక నేర
నిదియ కాదె మనల నెడవాపె నింతసు వేరు నాచేసిన నేర మొక్కటి
హానియొండె లేక యపకీర్తి యొండె నాకలుగ జేయుండ నను దెలియఁబలుక
మయ్య నిన్ను భక్తిఁ బ్రార్థింతు నీయున్న
వారు నిశ్చయించువారు దీనఁ

గూడియుండునట్టి గుణదోషముల నెట్టి
ధర్మనిర్ణయంబుఁ దల ధరింతు.

మంద—నన్నింతకంటె నెక్కువ సంతోషపెట్టలేని నీబోటి దుస్స్వభావవు పుట్టకుండినను మేలు.

మాళి—గీ. ఇంతియేకథ కొందరు హృదయసీమ
విస్తరిల్లెడు దానిలో వీసమైన
వెలువరింపఁగ నేరరు వినయవతులు
దాన దోషంబు వాటింపఁ దగవు తెలఁగ?

క. ఏమయ్య మద్రనాథా
నీమదిఁ గలయట్టి వలపు నిజము దెలుప వీ
భూమిఁ దదితరాపేక్షా
వ్యామిశ్రితమైన వలపు వలెనే తలఁపక?

ఈ నారీరత్నంబు దక్కుం దాన యరణంబు. వేఱ యరణం బేల? శంకింపక పరిగ్రహింపుము.

మద్రే—నరపాలాగ్రణీ! మొదల నీవనుగ్రహించిన యామూఁడవపాలాసంగము. ఇదె నీకుమారిని నా రాణిగాఁ బరిగ్రహించెద.

మంద—నా శపథం బమోఘంబు. సూదిమొన మోపునంతయైన నే నోప.

మద్రే—అట్లేని, సుశీల! నీతండ్రి యనుగ్రహముతో నాయనురాగముం గొల్పడితివి.

సుశీ—మద్రాధిపా! పరమేశ్వరుఁడు నిను నైశ్వర్యయుతుం జేయుత నీవు సంపదల నే వరించువాఁడవె కాన నేను నీపత్నిగ నుండనొల్ల.

మాళి—గీ. వనిత నీయెడ జనకుఁ డవజ్ఞసేయ
నాదు ప్రేమాంకురంబు గ్రొన్ననలు సాగి
విస్తరిల్లెడు నిదియేమి విస్మయంబొ!
తండ్రి కైడ పైనకోలఁది నం దారసిలెదు!

చ. హరుణ మొకింత లేమినయి యనర్ఘతమద్రబహుచ్ఛిదుర్మదిచే నిరా
కరణము నొందియుండుటకె కానవర్తితమంబవు నీవని
ర్భర పితృకోపవహ్ని నిగర్వంబుగఁ దప్పించుటఁ జేసి యేమనో
హరలతమవు సుశీల! యిటు లర్మిలి నీకదె కేలు వట్టెదన్.

గీ. ఒప్పులకు నెల్లఁ గుప్పవై యొప్పునీవు
ధరణి నాకూర్మిరాణివై బరగు టరయ
నింతి నాపూర్వపుణ్యసమృద్ధి ఫలము
పండి రాశిగ నాపాలఁ బడుట కాదె?

(మాళవేశుఁడును చండికామందర సుశీలలును దక్క తక్కినవారందఱు నిష్క్రమించుచున్నారు.)

మాళ—గీ. అతివ నీవారియెదల నెయ్యంబు సుంత
యేని నీదెస లేదున్నైన నిచటు
వాసి మనవీటి కిపుడ పోవలయుఁ గాన
వేగ వారల వీడ్కొని సాగిరమ్ము.

సుశీ—చ. ఇదె చనుచున్నదాన పతియింటికి నన్నుజ్ఞ యొసంగుఁడమ్మ వే
డెద నయనాంబువుల్దొరుగ డెందము కొంపలమంచఁ దండ్రి మి
మ్మెద ననురక్తిఁ జొబ్బిలఁగ నెప్పుడుఁ జూచెదుఁగాదె మీర లా
ముదుసలికే కొఱంతయును ముప్పున గల్గక యుండఁ జూచుఁడీ
యాదిమును మీదువాక్యముల నంతయుఁ దేలినదయ్యె నిష్ఠ దా
ల్పెద నెదలోని తాలిమి చలింపఁగ నిల్వఁగలేక వెండియున్.

(తనలో) గీ. తెలిసియును మీదుమర్మంబు వెలికిఁ జెప్ప
తోడఁబుట్టినకతన మోమోడుదాన
తండ్రియును నేను పల్కుహితంబు వినదు
ఏమి కానయి యున్నదో యెఱుఁగరాదు.

మంద—మావిధుల నిరూపింప నీకేమి ప్రసక్తి?

చండి—నిన్నుం దనపాలిటి భాగ్యదేవతగా మఱియు నీమగని ననుకూలవర్తనలం దనియింప యత్నింపుమే కాని నీ కొండువిచారంబు లేల? వినయవిధేయతాశూన్య వగు నీకుం బితృధనభాగంబు గోల్పడుట యర్హఫలంబు కాదె?

సుశీ—మోసమెన్ని మడతలలోఁ బొదివి దాచినను కాలాంతరంబు నొకంబయల్పడి, చేసినవారి లజ్జాతిరస్కృతులపాలు సేయకమానునె? సర్వేశ్వరుఁడు మీ కభ్యుదయం బొసంగుఁగాత.

మాళ—రమ్ము పోదము సుశీలా! (మాళవేశుఁడును, సుశీలయు నిష్క్రమించుచున్నారు.)

చండి—మనయుభయులకు నత్యావశ్యకము లగునంశములు పెక్కులు నీతో సంప్రతింపవలసి యున్నవి. జనకుఁడు నేఁటిరేయి యిచటనుండి వెడలువాఁడుఁగాఁబోలు.

మంద—అది నిశ్చయమే. ఈసెల నీయొద్దకును పైనెల నాయొద్దకును.

చండి—వార్ధకమున నీయనచిత్తమున కెంతచాంచల్య మొదవినదో కంటివా? మన మీయనచర్యలను జిరకాలమునుండి కాఁచి వడపోసినవారము. ఇంతకుమున్ దెల్ల మనయందఱిలో మనతోఁబుట్టువు నెక్కువ ప్రేమించె ననుట నిస్సంశయము. అట్లయ్యు నేఁడామె నెట్లు నిరాకరించెనో చూచితివి గదా?

మంద—ఇది యంతయు జరాచాపల్యమే కాని యాయన మేలుకాలమున నైన నొడలెఱింగినవాఁడు కాఁడు.

చండి—అట్లగుటం జేసి యిపుడితని చిరనైసర్గికంబు లగుదర్పధార్ష్ట్యంబులకుం దోడు వార్ధకస్వభావధర్మంబు లగుముంగోపచాపల్యంబులుగూడ జతపడినవి.

మంద—సుమిత్రుని దేశత్యాజనమువంటి యవివేకకృత్యంబులకుం దలయొగ్గవలసిన వారము.

చండి—మాళవరాజు వీడ్కోలుపు లాంఛన మింకను నవశిష్టముగా నున్నయది. ముందు మనము సేయు నన్నికార్యముల నేకీభావముతోఁ జేయుచుండవలయును. ఇది మఱువవలదు సుమీ. మనజనకుఁడు మునుపటి యధికారముఁ జూపంచలంచునేని సహనము నైరించుట కడు దుష్కరము.

మంద—ఆలాగే. దీనింగూర్చి ముందాలోచింతము.

చండి—అదను దప్పకుండ నీతఱుణములోనే యేదో యొకటి సేయవలెను.

ద్వితీయరంగము—చంద్రసేనునినగరు.

[దోషాకరుఁడుత్తరము పట్టుకొని ప్రవేశించుచున్నాఁడు.]

దోషా—గీ. ప్రకృతిధర్మమ నిన్ను నాపాలిదైవ
తంబుగాఁ గొల్తు నెప్డుఁ గరంబు భక్తి
లేనిపోనివిచారము ల్సేసి పుడమి
జనులు న్యాయాతిరిక్తంబుగను విధించు
సాంఘికాచారజాలంబు సమయు గాత
నట్లు కాకున్న భువి ధర్మ మెట్లు నిల్చు?

చ. పదిపదునాల్గువర్షములు ప్రాయమునం గొఱవడ్డయంత నే
వదలఁగనేల జ్యేష్ఠునకుఁ బైతృకమైన మదీయసర్వసం
పదలదిగాక నన్జనులు బానిసెబిడ్డని రోయ నేల నా
నుదుటను వ్రాసియున్నదొకొ నొచ్చెడు నామది దీని కెంతయున్.

గీ. కాన దా నీసుతుం డను కానివాఁ
డేల మాతండ్రి యిరువుర నేకరీతిఁ
గూర్చువాఁ డయి యుండ నా నేర్చినంత
వన్ని నీభాగ్య మెల్ల నాపాలఁ బడఁగఁ
జేయ నోపుదునో యన్న స్వేతకీర్తి
అహాహా! యీలేఖ చరితార్థ మయ్యెనేని
వసుధ నీశ్లాఘ్యజన్మంపు వసయ దేమొ
చూత మిందుకు దైవంబు సూటిపడిన.

[చంద్రసేనుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

చంద్ర—సుమిత్రుఁ డీవఱువున వెడలనడువంబడియె. మాళవేశుఁ డీసునం బాసి చనియె. అసంప్రేక్ష్యకారిత్వముచే రాజునుం దనపరివారమును ప్రాస్వపఱచుకొని యీ రేయి నగరు దిగనాడి పోయె. దోషాకరా! ఏమిసమాచారము?

దోషా—(ఉత్తరము దాఁచుచు) ఏమియును లేదు మహాప్రభూ.

చంద్ర—ఆయుత్తరము దాప నంతత్వర యేల పలసె?

దోషా—విశేష మేమియును లేదు తండ్రీ!

చంద్ర—నీ వాజాబులోఁ జూచునదేమి?

దోషా—మరేమియును లేదు.

చంద్ర—లేమా లేనిదాని దాపరమున కేల నంత వేగిరపాటు? తెమ్ము చూతము. ఏమియులేనిచో సంకోచనముల యవసరముగూడ నుండదు.

దోషా—అయ్యా క్షమింపుము. ఇది నాయగ్రజునియొద్దనుండి వచ్చిన యుత్తరము. తుదముట్టం జదువుకొనలేదు. చదివినంతవఱకు తాము చూడఁదగియెడునది కాదు.

చంద్ర—ఇటు లిమ్ము. తడవు సేయకుము.

దోషా—ఇచ్చిన నీకున్న నపరాధినే యగుదును. చదివినంతవఱకు క్రిందలి సంగతుల నొగే కన్పట్టెడిని.

చంద్ర—తెమ్మిటు చూతము.

దోషా—నాకు మీయెడఁ గలవిశ్వాసమును బరీక్షింపఁ దలఁచి యాతఁ డిట్లు వ్రాసెఁగావలయు.

చంద్ర—(ఉత్తర మందుకొని చదువుచున్నాఁడు) వార్ధకముయొక్క లోభ పైశున్యములకు మన మొదిగియుండవలయునది కారణంబుగా మనకు యౌవనదశయందే ప్రపంచ మన్న వెగటు తోఁచుచున్నయది. వయఃకాలమున ననుభవింప నగు సంపత్స్వాతంత్ర్యములు వార్ధకముపైఁబడి వాంఛ లుడుగునంతవఱకును మనలం జెందకున్నయవి. ఇవంతయుఁ బెద్దవాండ్రు పెద్దతనమునం దీక్షిక గల్గియుండ నొల్లక లేనిపోనితాపత్రయముపైఁ బెట్టుకొనుటవలని యనర్థము మనము సాగనిచ్చుటవలన జరుగుచున్నదే కాని, చెల్లియుండి చేయునది కాదు. నీ వొకసారి వచ్చెదవేని యన్ని సంగతులును సమక్షమున మాటాడుకొందము. మనతండ్రి తెలివి దెచ్చుకొనక నేను మేలుకొల్పునందాఁక నిద్దుర పోవువాఁడేని నీ వాయనసర్వస్వములో నర్ధభాగమునకు స్వామివై నాప్రియసోదరుఁడవయి యుండెదవు గాక.

స్వేతకీర్తి.

ఏమీ! కుట్ర! తాను మేలుకొలుపువఱకును నేను నిద్దుర వోవుట! నీవు నాసర్వస్వములో నర్ధభాగమున కధికారి వగుటయు నా? ఔరా! స్వేతకీర్తి! దీని నాలోచింప నీహృదయ మెట్లొప్పెరా? వ్రాయఁ జే యెటులాడెరా! దోషాకరా! దీని నీ కెవ్వ రెప్పు డందఁజేసిరిరా!

దోషా—ఎవరు నందఁజేయుట లేదు తండ్రీ. హా! ఆమోస మేమోకాని జాల మార్గమున నాగదిలో పడుచుండ నిది నాకనులఁ బడినయది.

చంద్ర—ఇందలి లిపి మీయన్నదేనా?

దోషా—విషయ మనింద్య మయినచో, లిపి యతనిదని ప్రమాణపూర్వకముగాఁ జెప్పఁజాలుదుఁగాని యిప్పటిస్థితిలో నది యాతనిది గాకుండిన బాగుగ నుండు నని యెంచువాఁడ.

చంద్ర—వ్రాఁత వానిదే.

దోషా—వ్రాఁత యతనిచేతిదే కాని యిందలియంశ మతని హృదయ మందలిదై యుండదని నాయపేక్ష.

చంద్ర—వాఁ డిడివఱలో నెన్నఁడేని యీయంశమువిషయ మయి నీయుద్దేశములజాడ కనుఁగొనియెనా?

దోషా—ఎన్నఁడును లేదు కాని, పుత్రులు వయసునకు వచ్చి, తండ్రులు పేరునకుమాత్రము పెత్తనము నెఱపుచుండుటయు, పుత్రులే వ్యవహారములఁ జక్కఁబెట్టుకొనుచుండుటయు, నుచితమని యాతఁడు పల్మాఱు భాషింపఁగా విని యున్నవాఁడ.

చంద్ర—ఓరీదురాత్మా! పాతకీ! హా! వానిహృదయములోనియూహలే యీయుత్తరములోనివని. ఓరీకృతఘ్నా! క్రూరకర్మ! మనుష్యాపశద! ఎందుండురా వాఁడు? ఎందుఁ జూచినను బట్టి తెమ్ము పొమ్ము.

దోషా—ఎందుండువాఁడో యెఱుఁగఁగాని, మీయాగ్రహము డించి, యతని యుద్దేశముల నతనినుండియే గ్రహించుకొనువఱకు నించుక యుపశమించెదరేని స్థిరనిశ్చయముతోఁ గార్యంబు నడుపవచ్చు. అట్లుగాక వేగిరించి యాచరించిన మీయశోగౌరవంబుల కననురూపం బగుటయేకాక యతనికి మీయెడఁ గలవినయవిధేయతలు మొదలంట నశించుటకుం గారణంబునగు. దేవరయెడ నాకుం గల ప్రేమానుబంధంబుఁ బరీక్షింప నాతఁడు దీని వ్రాసెఁ గావలెనే కాని వేరొకదుశ్చింతతోఁ గాదు. ఇందులకు సంశయంబు వలదని నాప్రాణంబు పణంబుగాఁ బల్కెద.

చంద్ర—ఇదియా నీయూహ?

దోషా—దేవరయభిమతంబేని యీవిషయమై మే ముభయులము ముచ్చటించుచుండునెడ నిందలి యథార్థమును మీవీనుల విని మీరు మనస్సమాధానము నొందు నేర్పాటు, నేఁడు ప్రొద్దు గ్రుంకకమున్నొనర్చువాఁడ.

చంద్ర—వాఁ డింత కృతఘ్నుఁడుగ నుండియుండఁడు.

దోషా—ఉండఁ డనుటే నిశ్చయము.

చంద్ర—అందులోను దన్నంత హృదయపూర్వకముగాఁ బ్రేమించుతండ్రిపట్ల. దోషాకరా! నీబుద్ధికుశలత యంతయు వినియోగపఱచి, వానిని వెదకి తెచ్చి వానియూహలు నామనోగోచర మగునుపాయ మాలోచింపుము. కార్యనిశ్చయమునకుఁ గా నిందలి నిజస్థితి దెలియుటకైనా యైశ్వర్యము సర్వమునైన నీఁగడంగుదు.

దోషా—చిత్తము. ఇప్పుడే వెడలి నాయోపినకొలఁదిం గార్యానుసంధాన మొనర్చెద.

చంద్ర—ఈయేటివఱుసఁ గన్పట్టిన సూర్యచంద్రగ్రహణములు మొదలగున వెవ్వియు శుభోదర్కములు గావు. ప్రకృతిశాస్త్రజ్ఞులేమేమియుక్తులఁ గల్పించి, వీనిం జులకనగాఁ జూచినను, వీనివలని యనర్థములు ప్రపంచమును బీడించుచునే యున్నవి.

ఎక్కడఁ జూచినను కుటుంబములఁ గలతలు, రాజమందిరంబుల ద్రోహంబులు, పట్టణంబులఁ గల్లోలములు పల్లెలఁ గలహంబులు, అన్నదమ్ములకును దండ్రిబిడ్డలకును గలయను బంధము లొక్కనిముసమునం దుత్తునియ లగుటయునుం గానఁబడుచున్నయవి. ఇందుకు నిదర్శనముగా నిద్దురాత్ముఁడు దండ్రినగు నాకెగ్గు దలంచువాఁడు మనరాజునుం దన ప్రకృతిం దిగనాడి కన్నబిడ్డను బోనాడె. మామేలుకాలము గతించినది. అవసాన దశకుఁ గపటము, ద్రోహమును కుట్ర,కృతఘ్నత మొదలగునవి సంప్రాప్తమైనవి. దోషాకరా! ఆదుష్కర్ముని వెదకి పట్టి తెమ్ము. సుమిత్రుఁడు నిజమాడిన యపరాధమునకు దేశము విడిచిపోవలెసె. ఆహా! కాలమహిమ (చంద్రసేనుఁడు నిష్క్రమించుచున్నాఁడు.)

దోషా—మ. అకటా! లోకము వెట్టిఁ జూడఁగ మనం బాశ్చర్యమగ్నం బగుఁ గ
స్వకృతాకార్యఫలంబు లాపదలుగా సంప్రాప్తమై యెంనఁ ది
గ్మకరేందు గ్రహతారకాళి యొనరింపం బోలునం చెంచి కా
నకశాంతు ల్చటియింత్రు పుండొకయెడ న్మం దొండుచో నస్తతిన్.

ఆ. కామమోహలోభకలుషితహృదయుఁడై
బుద్ధిపూర్వకముగఁ బూని చేసి
కొనినదానిఫలము వెనువెంటఁ దగిలిరా
దానికారణంబు దానెకాక
గ్రహము లేమిచేసె కర్మంబు దైవంబు
నేమి చేసె నింత యెఱుఁగపలదె.

తే. అవనిపై నిజశక్తి యత్నానురూప
మైనగతిఁ జెందునరుఁ డెందు నరసిచూడ
నాగమశకంబులేక లగ్నంబునందు
జనన మొందిన దోమ గజంబు సరియె.

అదె వినఁబోయినతీఁగె బదములఁ దగిలినట్లు స్వేతకీర్తి యరుదెంచుచున్నాఁడు. నేనున్నత్రప్రలాములతో నాచేయు క్షూరకర్మమున కెత్తుగడ సేయవలయు. హా! యీ మధ్యఁ గల్గిన గ్రహణములే యీకలతల కెల్లం గారణములు. స-రీ-గ-మా.

స్వేత—దోషాకరా! నీ వేమి దీర్ఘాలోచనలో మునిఁగి యుంటివి?

దోషా—ఈగ్రహణములయొక్క భావిఫలములనుగూర్చి వ్రాయఁబడిన కొన్ని యంశములు నిన్నఁ జదివినవి తలఁపునకు వచ్చి యందువిషయ మయి యోచించుచున్నాఁడ.

శ్వేత—అదియా యాలోచింపుచుంటివి ?

దోషా—ఇదేమిపాపమోకాని యాగ్రహాయఃబడిన యనర్థము లన్నియు నెటివేటు చునే యున్నవి. అకాలమరణములు, అనావృష్టి, దుర్భిక్షము, రాజద్రోహము, తండ్రి బిడ్డలకుఁ గలతలు, చిరంతనస్నేహవిచ్ఛేదములు, మిత్రులదేశత్యాజనము, దంపతులకు వైషమ్యములు, లోనుగాఁ గలయవి.

శ్వేత—నీ వెంతకాలమునుండి జ్యోతిషమునందుఁ బరిశ్రమ చేయుచుంటివి.

దోషా—ఎంతకాల మయిన నేమికాని, నీవు మనతండ్రి నెప్పుడు చూచి యుంటివి.

శ్వేత—ఏమీ? గడచినరేయియ.

దోషా—మీయిరువురకు నేమైన సంభాషణ జరిగినదా ?

శ్వేత—ఒకజాముపఱకు మాటలాడుచుంటిమి.

దోషా—సంభాషణ యనుకూలముగానే తుదముట్టినదా ? నీవు జనకుని వీడు నెడ నాయన ముఖవిలాసమునం దేమేనిమార్పు పొడగంటివా ?

శ్వేత—అణుమాత్రమును గాన.

దోషా—ఆయన కాగ్రహజనక మగుపని యేమేని చేసియుందువేమో స్మరణకుఁ దెచ్చికొనుము. ఏది యెట్లున్నను నావిన్నపము మన్నించి యాయనకు నీయెడం గల కోపోద్రేకము కొంత యుపశమించుపఱకు నాయనకనులం బడకుము. ఆయన యాగ్ర హము ప్రస్తుతస్థితిలో నీరక్తముఁ గనుల జూచినన్ను చల్లారదు.

శ్వేత—హా! ఎవరో దుర్మార్గు లాయనమనసు విఱిచిరి కాఁబోలు.

దోషా—అదే యనుమానము నాకునుం దోఁచుచున్నయది. నామనవి విని ధైర్య మవలంబించి యాయనకోప మణఁగుపఱకుఁ దాలిమి నిలుపవలయు. నీవు నావెంట నాయింటికి వచ్చెదవా, జనకుఁడు నిన్నుగూర్చి భాషించునది నీకు శ్రుతిగోచర మగు తావున నిను నిలిపెద. దయచేసి రమ్ము దీనింబట్టి కొదువసంగతు లూహింపుము. మఱియు నొకమాట నీ విలువెడలునపు డెల్ల నాయుధపాణివయి పొమ్ము.

శ్వేత—ఏమీ ! ఆయుధపాణినై పోవలయునా?

దోషా—ప్రియసోదరా! అదే నాముఖ్య మయినహితము. మనతండ్రిహృదయ మున నీయెడ నణుమాత్రమును సదుద్దేశము లేదని ప్రమాణపూర్వకముగఁ జెప్పఁగలను. ఇదంతయు నేఁ బ్రత్యక్షముగఁ గన్నది విన్నదియుంగాని యెంతమాత్రము ననుమానము నను నూహించినది కాదు. నమ్ముము. నామాట విని తొలఁగి చనుము.

శ్వేత—అప్పటప్పటవిశేషములు శ్రుతపరచుచుండువుగా.

దోషా—అవశ్యముగా నీచెప్పినచొప్పునఁ జేయువాఁడ.

(శ్వేతకీర్తి నిష్క్రమించుచున్నాఁడు.)

గీ. తెల్లనివి యన్నిపాలును నల్లనియవి
జలములుగఁ గొంచు నెవరేమి వల్కిన నది
విశ్వసించెడు జనకుఁడు, విమలచిత్త
వృత్త్యుదారత నన్యుల కెగ్గు దలఁప
కున్కిఁ దన కొకకీ డుర్వి నొరు లొనర్తు
ర నెడు సందియమును బొంద డగ్రజుండు,
కాన నిఁక మీఁదికార్యంపుగతియుఁ దెలిసె
నాదుమాయలు వీరలమీఁద నడరి
సాగునట్లేనుపైఁ బండి యేఁగునోజ
నుర్వి నెయ్యది యున్నతి నొసఁగు నాకు
నరయనది యెల్లయుక్త మయ్యది యొనర్చి
జన్నవలనను గాకున్న చతురమతి స
సహాయమున రాజ్యసంపద లందుకొందు.

(నిష్క్రమించుచున్నాఁడు.)

తృతీయరంగము—శ్వేతధ్వజుని మందిరము.

[చండికయు నామె గృహకృత్యనిర్వాహకుఁ డగుకుక్షింభరుఁడును
ప్రవేశించుచున్నారు.]

చం—తనపరిహాసకుని మందలించినందుకుఁగాను మాతండ్రి నాయుద్యోగస్థునిఁ గొట్టినాఁడా?

కు—ఔను కొట్టినది నిజమే.

చం—క. తానును దనపరివారము
నానాక్షోభం బొనర్చి నగ రొకకడకుం
దే నిచ్చిన నన్నాతఁడు
నోనాడునకారణంబ నోటిమదమునన్.

గీ. వేఁటనుండి యతఁడు నేఁటిప్రా ద్దింటికి
వచ్చుసమయమునను జ్వరముచేత

నోడలు బడలినట్టు లొక్కడ నుండెద
నతనితోడ మాటలాడకుండ.

నీవు నీవిధుల నెరవేర్చునెడ నొకింత తిరస్కారభావమును గనఁబరచిన నాకుం బరమసమ్మతము. అదువలని యపరాధమున కేన బాధ్యతఁ బూనెద. అదే మీతండ్రి యరుదెంచుచున్నాఁడు వింటివా లోపల శృంగనాదములు వినంబడుచున్నవి.

చం — నీకుంబోలినభంగిఁ గొండొకవిసువుదలను నిర్లక్ష్యమును నటింపుము. అందుల కతఁ డాక్షేపించువాఁడేని యాతఁడు నా చెలియలిపజ్జకుంబోవలసినవాఁడే. ఈవిషయమై మాయిరువురయూహలు నొక్కరూప. ఒకనియధికారమునకు లోఁబడనొల్లము. ఎంత వెఱ్ఱివాఁడోకాని యాతఁడు, తాను చేతులార నిచ్చివేసినయధికారముల మరలఁ గైకొన నపేక్షించెడిని. వార్ధకము రెండవశైశవ మను టెంతయు ధ్రువము. వృద్ధులునుం బిల్లలవలె నయంబునం బోవకున్న భయంబునం దీర్పఁదగినవారు. నేఁ జెప్పినది మఱువకుమీ.

కు — చిత్త మాలాగున నే.

చం — ఆతనిపరివారము నీకుఁ దిరస్కారదృష్టిఁ జూడుము. దాన నేమి యనర్థంబు వాటిల్లినను సరే. నీయనుచరు లందఱకు నిదియ యుపదేశింపుము. ఇఁక మీఁద నెల్ల నే గయ్యంబునకుం గాలుద్రవ్వెదను. నాపద్ధతియ యవలంబించునట్లు నా చెల్లెలికి జాబు వ్రాసెద. భోజనమునకు సర్వమును సిద్ధపఱుపుము.

(నిష్క్రమించుచున్నారు.)

చతుర్థరంగము.

శ్వేతధ్వజుని మందిరమున నొకసభామంటపము.

[సుమిత్రుఁడు మాఱువేషముతోఁ బ్రవేశించుచున్నాఁడు]

సు — నా వేషమును మార్చుకొనఁ గల్గినట్లు కంఠస్వరమును గూడ మార్పఁగల్గుదునేని, నాసదుద్దేశమును జివరంటఁ గొనసాగించుకొనచ్చును. ఓసుమిత్రుఁడా! మెలకువ గలిగి సేవింప నేర్తువేని నీవనుమతి నొందిన యీతావున నే బహుమతియు నంపగలవు.

[శృంగనాదములతో రాజు సపరివారముగాఁ బ్రవేశించుచున్నాఁడు.]

రా — భోజనమున కాలస్యము గానీకుము. నీవుపోయి సిద్ధము చేయుము. (పరిచారకుఁడు నిష్క్రమించుచున్నాఁడు.)

ఏమి! నీ వెవడవు?

సు—అయ్యా! మనుష్యుఁడను.

రా—నీవృత్తియేమి?

సు—నావృత్తిని నావేషమే విశదము చేయఁగలదు. నమ్మి పని గొనువారిఁ గొలువను, యోగ్యులను ప్రేమింపను, బుద్ధిమంతులు మితభాషులు నగువారితో సంభాషింపను కుతూహలముగలవాఁడ. గత్యంతరము లేనిచోఁ గలహింతు; క్షేమంబును నాకాంక్ష గలవాఁడ.

రా—నీజీవన మెట్టిది?

సు—నాజీవనంబ దీనవృత్తి గడుపుకొనువాఁడ. పేదఱికమున మారాజుతో సాన యగుదు.

రాజు—ప్రభువులలో నతఁ డెట్టిపేదయో ప్రజలలో నీ వట్టిపేదవేని నీవంటిపేద పృథ్విపై నుండఁడు. ఏమికోరి వచ్చితివి?

సు—కొలువుఁ గోరి

రాజు—ఎవరిని గొల్చెదవు?

సు—నిన్ను.

రాజు—న న్నెఱుంగుదువా?

సు—ఎఱుంగనుగాని నీమొగముగన్న నిన్నుంగొలువ బుద్ధి జనించుచున్నది. పనిగొనుము.

రాజు—ఏమిపనులు నేర్తువు?

సు—మంత్రరహస్యమును రక్షింపను, సవ్వారిచేయను, దారినడుమను కథలు నుడువ్వను నేర్తును. రాయబార మొనర్చునెడ మోమోటమి దక్కి పల్క నేర్తు. సామాన్యజనులు చేయఁగల్గినవెల్ల నేఁ జేయఁజాలుదు. ఆర్జవము నాసొమ్ము.

రాజు—నీ వయ సేమి?

సు—ఎత్తును దించను రానిప్రాయములో నున్నాఁడను. విషయేచ్ఛ లుడిగియు నుడుగకున్నయవి. నలువదియెనిమిదేండ్లు నెత్తిమీఁదికి వచ్చినవి.

రాజు—అయితే లెమ్ము. కొలువరమ్ము. నాభోజనానంతరముదనుక నీపరిచర్య తుష్టికరముగ నుండు నేని నీవు నాయొద్దన నిల్చెదవుగాక. ఎవ రచట? భోజనము సిద్ధమయినదా? విదూషకుఁ డేడ?

(భటుఁడు నిష్క్రమించుచున్నాఁడు.)

[కంచుకి భటుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

ఓరీ తింపిపోతా! నాకొమార్తె యెచట నున్నదిరా?

కం—చిత్తము. (నిష్క్రమించుచున్నాఁడు.)

రాజు—ఆయపాత్రుఁ డేమి గొణుగుచు పోవుచున్నాఁడు. వానిం బట్టి తెండు. (భటుఁడు నిష్క్రమించుచున్నాఁడు.) విదూషకుఁ డేడ? నిద్రపోవుచున్నారా? ఏమి పలుకరు?

[భటుఁడు తిరిగి ప్రవేశించుచున్నాఁడు.]

ఏడీ యాతుచ్ఛుడు?

భటు—స్వామీ! మీకొమార్త శరీరస్వాస్థ్యము దక్కియున్న దని చెప్పిపోయి నాఁడు.

రాజు—నేఁ బిలిచినపు డేల రాఁడాయె నాతులువ?

భ—రా నని స్పష్టముగాఁ జెప్పిపోయినాఁడు మహాప్రభూ!

సు—స్వామీ! నాకుం గారణ మేమో తెలియదుగాని యిటీవల మీదుహితృజామాతలందును వారిపరిజనులందునుగూడ మీవిషయమయిన పూర్వప్రవృత్తివిశేషము సన్నగిల్లుచున్నట్లు నాకు స్ఫురించుచున్నది.

రాజు—అట్లంటివేమి?

సు—మీయెడ ననాదరణ పొడగాంచినపుడు తెలియఁబలుకుట నాధర్మ మని తెలిపితిని. తప్పేని క్షమింప వేఁడెద.

రాజు—నాయనుమానము నే నీవును స్థిరపఱచుచున్నావు. ఈమధ్య వారిప్రవర్తనయందుఁ గొండొక యవజ్ఞాభావము నాకునుం దోఁచినది. కాని దానికి నాయనుమానప్రకృతి కారణ మనుకొంటినిగాని వారియనాదరణ కారణ మని తెలియనేరకుంటిని. ఇటుపైని బాగుగ నరసి చూచెద. విదూషకుఁ డేడ? రెండుదినములనుండియు నాకన్నులఁ బడకున్నాడు.

సు—స్వామీ—మీచిన్నకొమార్త వెడలిపోయినప్పటి నుండియు నాతఁడు కృశించుచున్నాఁడు.

రాజు—ఆమాటె త్తకుము. నేనుం గనిపెట్టితిని. ఒకరు నాకూఁతువొద్దకుఁబోయి నేనామెం జూడవత్తునని చెప్పవలయును. మఱియొకఁడు నావిదూషకుని వెదకి తోడ్కొని రావలయును.

(ఇద్దఱుభటులు నిష్క్రమించుచున్నారు.)

[కుక్షింభరుఁడు తిరిగి ప్రవేశించుచున్నాడు.]

రాజు—అయ్యా! ఇటు దయసేయుము. దేవరవారు నన్ను గుర్తెఱుఁగుదురా?

కు—నీవు నాయజమానురాలి తండ్రివి.

రాజు—ఛీ! నీయజమానురాలితండ్రినటరా బానిసకొడుకా! తులవా! పశువా!

కు—ఇంవోకఁడును నేగాను. క్షమింపుఁడు.

రాజు—ఛీ! నావైపు కోరచూపు చూడసాగితివా? (కొట్టుచున్నాఁడు.)

కు—నే దెబ్బలు తినను.

సు—తన్నులు తినుదువుగాఁబోలు (పడఁదన్నుచున్నాఁడు.)

రాజు—భళీ! తగినప్రాయశ్చిత్త మొనర్చితివి. మెచ్చితి నీపారితోషిక మంది కొనుము.

సు—ఓరీ! లేలెమ్ము. నీకు వారపారలు నేర్పెదను. ఓరిదుర్వినీత! లెమ్ము. దులుపుకొని పొమ్ము. ఇఁకమీఁదట వారపార లెఱింగి నడుచుకొమ్ము; మరియొకసారి ప్రాణాచారము పడఁదలఁతువేని నిలువును మంచిది. బుద్ధిగల్గి పోవ సాగితివా? పో పొమ్ము (అని గెంటుచున్నాఁడు.)

రాజు—నాకుం బ్రియం బొనర్చితివి దీనిం గైకొమ్ము. (ధనకోశ మిచ్చుచున్నాఁడు.)

[విదూషకుఁడు ప్రవేశించుచున్నాఁడు]

విదూ—వీనికి నేఁగూడఁ బారితోషిక మిచ్చెదను. ఇదిగో యీకుళాయి గైకొమ్ము. (కుళాయి నిచ్చుచున్నాఁడు.)

రాజు—ఓరి వెంబరివిత్తా! క్షేమమా నీకు?

విదూ—(సుమిత్రునితో) ఓరీ యీకుళాయిం బుచ్చుకొమ్ము.

సు—ఏలరా వెంగళీ!

విదూ—కలిమివాసినవాని చెలిమిఁ గోరినందున కయి గాలివాట మెఱిఁగి మొగము ద్రిప్పుకొననివాఁ డవశ్యము శిరోభారముపాలు గాకపోఁడు. ఇదిగో కుళాయి తడవుసేయక గైకొమ్ము. ఈమహానుభావుఁడు ఇద్దఱుకొమార్తలను వెఱ్ఱిప్రేమచే కడకొత్తి మూడవదానిం దైనయాగ్రహముచే నదృష్టముపా లొనర్చెను. ఇట్టివాని ననుసరించితేని, నీ వీకుళాయి కర్హుండవే? (రాజుం జూచి) ఓయి వెఱ్ఱిరాజా! నాకుంగూడ నిద్దఱుకొమార్త లుండినచో జోడుకుళాయిలు గావలయుఁజుమీ!

రాజు—ఎందుకురా సోమరీ?

విదూ—నాసర్వస్వమును వారిద్దఱకుం బంచియిచ్చినమీఁదట నెత్తికి జోడు టోపీ లయినా నిలుచునుగదా!

రాజు—ఓరీ! జాగ్రత; కాయశుద్ధి కాఁగలదు.

విదూ—భౌనౌను. నిజమాడిన నేరికి నిష్ఠురమే? ప్రియమాడినవానికిఁ బెద్దపీట యుం, నిజమాడినవానికి నేలమన్నను.

రాజు—ఇది ములికివలె నాయెద నాటుచున్నదా?

విదూ—రాజా! నీ కొకహితము చెప్పెద వినుము.

రాజు—అట్లే కానిమ్ము.

విదూ—చెప్పెద సావధానుండవై వినుము.

గీ. ప్రజలకనులఁ బడెడు భాగ్యంబు గాకుండ
మూలధనము కొంత మూయవలయు
హృదయముననె మెలఁగు నెఱుకలో నొకకొంత
నిలిపి మాటలాడ నేరవలయు
నుండుదాని మించకుండ నీయఁగవలె
నాయ మెఱిఁగి వ్యయము సేయవలయు.

ఇట్లు లాచరించుచుండునట్టివానికి భువి బేడ వచ్చునేని మాడ నిల్చు.

సు—ఇం దేమి విశేష మున్నదిరా యవివేకి?

విదూ—ఏమియు లేదా? మనప్రభువువారికి సొత్తు ఏమియు లేదని నీ వాయనకుఁ దెలియఁజెప్పు. నామాట యన నాయన కెన్నఁడును దల కెక్కదు.

రాజు—హా! నీప్రలాపము లెంత కటువుగాఁ దోఁచుచున్నవిరా!

విదూ—ఓయిరాజా! అప్రియం బగుపథ్యమునకును, అపథ్య మగుప్రియంబునకును భేదము లెఱుంగుదువా?

రాజు—తెలియదు విశదపరుపుము.

విదూ—లేశమేనియు దాఁచికొనక సర్వమును నిచ్చివేయుమని, రుచించునట్లుగా నీకుం దోపచేసిన నీబుద్ధి రెండవది. లేశమేనియు దాపక యున్నది యున్నట్టుగానే చెప్పునది మొదటిది.

రాజు—ఓరిపశువా! నన్ను అవివేకిగాఁ గట్టితివిరా?

విదూ—అవివేకమే నీకు సిలిచినసర్వస్వమును. తక్కిన దెల్ల నన్యులపాలే చేసితివి. ఇదిమాత్రము నీకు సహజసిద్ధము. కావున నిన్ను విడువదయ్యె.

రాజు—ఓరీ పొగరుబోతా! జాగ్రత నోటికి బుద్ధి చెప్పకొనుము.

విదూ—నీయొక్కయు నీకొమార్తలయొక్కయు చర్య లత్యాశ్చర్యావహములు. నారాయణ యన్న బూతుమాటగ నున్నది. నిజమాడిన నీకు నిష్ఠురము, అబద్ధ మాడిన వారికి నిష్ఠురము. ఊరకుండిన యంతఃకలహ నిష్ఠుర మే. నే నీపరిహాసకుఁడ గుటకంటె మఱి యెవరయినను బాగుగనుండును గాని నీవుగా నుండనొల్లను సుమీ. నీవు నీయైశ్వర్యముతో నీవివేకమునుగూడ రెండుచెక్కలు చేసి యిర్వురకు నిచ్చివైచి మధ్య శూన్యతనుమాత్రము మిగిల్చికొంటివి. ఇదిగో ఒకచెక్క విచ్చేయుచున్నది.

[చండిక ప్రవేశించుచున్నది.]

రాజు—ఏమమ్మా నీముఖవికాసము దప్పుటకుఁ గారణ మేమి? ఏమోకాని యీమధ్య నీమొగము కాలుగ్రమ్మియే కనుపట్టెడిని.

విదూ—ఆమెయొక్క యాగ్రహానుగ్రహములతో నిమిత్తము లేకుండినంతవఱకు నీవు ధన్యుఁడవుగా నుంటివి. ఇప్పుడు నీస్థితి దాపల యంకెలేని శూన్యాంకముమహిమం బరఁగుచున్నది. (చండికతో) నన్ను నోరు మూయుమని నీమొగము చెప్పకయే చెప్పుచున్నయది. ఇఁక మాటాడనులే. నోటిముంగలిది బోర్లతోసికొనినవానికి జోలిపట్టి తిరిపమెత్తక తప్పునా? (రాజును జూచి) రాజా! అదిగో యేనుఁగు మ్రింగినవెలగపండు కనఁగొంటివా?

గీ. తనకు మాలినధర్మంబు ధాత్రిలోన
విత్తనంబుల మరలని రిత్తకృషియు
మొదలు చెడుబేరమును నివి మూఁడు నరయ
జనునిచేటున కగుటకు సందియంబె.

చం—సీ. నోటి కడ్డములేక మాటికిఁ బ్రేలు నీపరిహాసకుఁడె కాక పరిజనంబు
రేయుంబవ ళ్లొక్కరీతి నల్లరి చేసి యిల్లొక్కడకుఁ దెత్తు రేమి చెప్ప
నీకు విన్నవింప నెమ్మి నియ్యది వాయు ననెడునాసయుఁ దీరె నయ్య నేఁడు
నీదుపల్కులు విన్న నీదుచెయ్వులు గన్న నీవ వీరల కెల్లఁ ద్రోవఁ జూపు
పగిది తోఁచెడు నింక నిబ్బంగి యైన
నింటిలోపలిపోరితం బీఁగ నోపు
పని యొనర్చెద మది కది భార మైన
నలుక మై యొండు నీవు నన్ననఁగవలదు.

వి—రాజా! ఒకకథ చెప్పెద వినుము.

ఆ. గూటనుండి పొదిగి గ్రుడ్డు కూనఁగఁ జేసి
ప్రేమతోడఁ బెంపఁ బెఱిఁగి నదియుఁ
గోయిల యల కాకిగొంతుకుఁ గొఱికెగాఁ
గాకి వెఱ్ఱి చేసి గంతు మిగిలి.

కథ కంచెకుఁ బోయినది మన మింటికి వచ్చితిమి.

రా—ఏమీ! నీవు నాకూఁతుర వేనా ?

చం—నీమనస్సు కలకఁ దీర్చికొని నీస్వభావసిద్ధ మగు సద్బుద్ధి నూహింపుము.

వి—బండిగుఱ్ఱమును లాగుచున్న వైఖరి దెలియుటకు బుద్ధి కావలయునా ? గాడిదె కైనం దేటపడకున్నె?

రాజు—హా! నే నెవరినో యెఱుంగువా రిచట నెవరేని యుందురా? ఈనేనా యామందపాలచక్రవర్తిని? ఇటులేనా చక్రవర్తి మాటాడునదియు వర్తించునదియు? ఏమి ఇదికలయా? నిక్కువమా ఇచట నెవరైనా నే నెవ్వరినో చెప్పఁగలరా?

వి—నీవా చక్రవర్తిఛాయాప్రాయుఁడవు?

రాజు—బాగుగఁ దెలివికిం దెచ్చితివి. తెలివిఁగలిగి విచారించఁగా నే నెక్కడి చక్రవర్తిని? ఇది యెక్కడిపత్రిక. ఇదియెల్ల కల్లఁగాఁ దోఁచెడిని. (చండికను) ఏమమ్మా మానినీమణి నీనామ మేమి?

చం—అయ్యా! ఈయతివినయము నీయిత్తరమతివిభ్రమములకుఁ జతగా నున్నది. నీవు నాయుద్యమముల యథార్థములుగాఁ గుర్తెఱుంగవలయునదిగా నాప్రార్థన. నీవు పెద్దవాఁడవు; యుక్తాయుక్తములవివేచన సేయుము. నీవు నాయింట ధూర్తులును దుర్వ్యసనాసక్తులును నగునూర్వురు పరిజనుల నిల్పితివి. వీరిమూలమున నారమ్యహర్మ్యంబు రథ్యామధ్యగతమద్యశాలాలీలం గన్పట్టుచుంజాలలజ్జావహముగ నున్నయది. కావున మదీయప్రార్థనం బంగీకరించినీవయఃపరిణామంబునకనురూపులయి వారపారలెఱుంగఁజాలువారిం గొందఱ నేఱపఱచికొని నీపరివారంబుం బరిమితమాత్రంబు సేయంజాలవేని స్వయంబుగా నే నాపనికిఁ బూనుకొనవలసి యున్నది.

రాజు—ఛీ! పిశాచమ! ఎవడురా! గుఱ్ఱములను సిద్ధపరుపు మని చెప్పుము. ఓదుర్జాతీ! నీ కిఁక శ్రమ యియ్యను ఇంకను నొకకొమార్త గద్దుగదా.

చం—నీవు నాసేవకులఁ గొట్టసాగితివి, నీపరిజనులు మమ్ముందఱిని సేవకులకంటె హీనముగాఁ జూడసాగినారు.

[శ్వేతధ్వజుఁడు ప్రవేశించుచున్నాఁడు]

రా—(తనలో) హా! మించినవెనక పశ్చాత్తాపము పడుట యెంత వివేకహీనత. (శ్వేతధ్వజునకు) ఓహో! విచ్చేసితివా. ఇదియెల్ల నీకు సమ్మతమే గదా! ఏమి మీరు పలుకరు.

గీ. హా! కృతఘ్నతామహాపిశాచమ యశ్మ
హృదయ! నీవు బిడ్డయెడదఁ బొడమ
అకట! మిత్తికంటె నాభీల రౌరవ
నారకాగ్నికంటె ఘోర మగుదు.

శ్వేత—అయ్యా సైరింపుము.

రాజు—(చండికతో)

శా. ఛీ! నీ నాలుక ఛిన్నభిన్నములుగాఁ జీలంగరాదే ధరి
త్రీనాథోత్తమవంశజాతులయశశ్శ్రీవైభవోపేతులన్
మానశ్లాఘ్యుల నింగితజ్ఞులను సన్మానప్రూల న్వీరి నీ
పీనిం దల్ప చరించినందునకునై యుబ్బంగివా మాధవా?

గీ. అకట! యెంత చేలనై సుశీలయెడల
గొంచె ముండుదాని గొప్ప చేసి
ప్రేమ విస మొనర్చి బిడ్డను దయమాలి
ద్రోచివుచ్చినాఁడ దూర మనక.

శ్వేత—స్వామీ! నే నిరపరాధిని, నీయాగ్రహకారణ మేమియు నెఱుఁగను.

రాజు—అట్లయియే యుండవచ్చు. (చండికదెస)

సీ. హా విధీ యీపాపి ననపత్య చేయుమీ సంతానయోగం బొకింత యున్న
ప్రాలు పోఁ దుడిచి యీరాకాశిగర్భాన వంధ్యత్వ మొక్కట బాదుకొలుపు
మిది మఱచెదవేని యీకూళకడుపున జనియించుబిడ్డల ననవరతము
రోగపీడితులను ద్రోహచిత్తులఁ గడు సులభకోపులఁ గృతఘ్నులుగఁ జేయు
మవని విశ్వాసహీనులు నవినయపరు
లైనవారలఁ గనువారి యార్తి నిదియు
ననుభవంబున నఖిలంబు నపుడు దెలియు
మఱువకుము విధి నా దగుమనవి దీని.

(నిష్క్రమించుచున్నాఁడు.)

శ్వేత—హా దైవమా! యాగ్రహంబునకుం గతం బేమి?

చం—నీ కేల యాచింత? ఆయన వార్ధకచాపల్యమును సాగినంతవఱకు సాగనిమ్ము.

[రాజు తిరిగి ప్రవేశించుచున్నాఁడు.]

రాజు—ఏమీ! క్షణములోనే యేఁబదుగురుపరిజనమునకు వీడుకోలా? ఒక పక్షమయినను సాగలేదే?

శ్వేత—అయ్యా! ఏమిసమాచారము.

రాజు—చెప్పెదనులే (చండికతో)

శా. గుట్టెల్లం జెడి గ్రుడ్డ నీ రిడి మనశ్శోభంబునన్ ధైర్య మ
ట్టిట్టై దూలఁగఁ జిక్కఁబట్టి వెర వెంతేఁ దక్కి యుండంగ నన్
జెట్టా చేయఁగఁ జాలి తీ వని మదిం జింతింప సిగ్గయ్యెడిన్
గట్టా! దాయలకైన యిట్టితులువల్ గల్గంగరా దెన్నఁడున్.

ఛీ! పాపి నరకాగ్నిం ద్రెళ్లెదవు గాత! పితృశోకాగ్నిం బొడమెడు శాపానలజ్వాలల నీయింద్రియపోషం బొనర్చుగాత! ఏమి కన్నులారా! బేలవడి జాలఁ గొనియెదరు. ఇంక నట్లు కావింతురేని యశ్రుజలంబుతోఁ బెరికి మంటిం బదునుసేయ మిమ్ము విసర్జించెద. కటకటా! ఎట్టిగతి వచ్చినది? అయిననేమి నా కింకొక తనయ గలదుగదా! ఆపె సదయాంతఃకరణ యగుటను సందియం బుండదు. నీదుశ్చరితము విన్నంతనే తనఖరనఖశిఖరంబుల నీముఖచర్మం బొలువకున్నె? ఆపె ప్రాపున నే నింకను పదభ్రంశంబు నొందక కాలంబు పుచ్చవచ్చు.

(రాజు, సుమిత్ర, పరివారకుఁడు నిష్క్రమించుచున్నారు.)

చం—ప్రాణేశ్వరా! అంతయుఁ గనిపెట్టితివిగదా?

శ్వేత—హృదయేశ్వరీ! నీదెస నా కెంతకూరిమి గల్గినను పక్షపాతబుద్ధి నా చిత్తంబున కెక్కదు.

చం—అయితే కానిమ్ము. కుక్షింభరా! (విదూషకునితో) నీవు పరమశుంఠుఁడవు గాని పరిహాసకుఁడవు గావు. నీయజమానిని త్రోవఁబట్టుము.

విదూ—రాజా! విదూషకుని వెంటఁ గొనిపొమ్ము.

గీ. నెత్తిటోపి నిత్తుఁ గ్రొత్తగా దిచ్చిన
టోపి వోయెనేని లోప మేమి

కోర్కె దీర నాపె కుత్తుక కురివోసి
దూలమునకుఁ గట్టి ప్రేలఁగందు.

చం—ఏల నతనికి నూర్వురు పరివారము. చీటికిమాటికిని రేఁగి పుసలకుం బ్రాణ సంశయంబు గల్గింపనా?

స్వేత—నీ పతిసంశయమునకుఁ జోటిచ్చుచున్నావు.

చం—అది యతివిశ్వాసమునకంటె మేలుగదా? యప్పవిప్యతకంటె నవాగ విదాత్మత్వము శ్రేయము. జరిగినచర్య సర్వమును నాతోఁబుట్టువునకు వ్రాసితిని. అటు పైనఁగూడ నాపె నూర్వరపరిజనుల నంగీకరించునేని.

[కుక్షింభరుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

చం—ఏమీ కుక్షింభరా! నాసోదరికి జాబు వ్రాసితివా?

కు—వ్రాసితిని.

చం—తగినబాసటఁగొని వేగమపోయి నీవాపెకు నాయుల్లంబు దెల్లంబు చేయు నెడ నీవుం దోఁచినభంగి రసపోషణచేసి భాషింపుము. త్వరలో మరలిరమ్ము.

(కుక్షింభరుఁడు నిష్క్రమించుచున్నాఁడు.)

ప్రాణేశ్వరా! నీశుద్ధసాత్త్వికమునకు నే లోప మెంచఁబోనుగాని యది ప్రపంచమున కించుకేనియుఁ బనికిరాదు.

స్వేత—గీ. నాకుఁ దెలియుదేమి నీకుఁ దోఁచినభంగి
యేమి మది దలంచి యుద్దేమొనర్తు
బాగుసేయుఁ బూని బాగైనదానినిఁ
బాడు సేయునరుఁడు ప్రాయికముగ.

చం—ఆలాగా?

పంచమరంగము.

స్వేతధ్వజుని మందిరముముంగల సభామంటపము.

[మందపాలుఁడు, సుమిత్రుఁడు, విమాపకుఁడు ప్రవేశించుచున్నారు.]

మంద—ఓయి సుమిత్రా! ఈజాబు నందికొమ్మని నాకొవ్వార్తయింటికి ముంగల నిలుగుము. ఈలేఖయందలివిషయములగూర్చి నిన్నడిగెడు ప్రశ్నంబులకు సదుత్తరంబు లిచ్చుటకంటె నధికము నీవిచ్చటివృత్తాంతంబు నాపెతో ముచ్చటింపకుము. తడవు సేసెద వేని మేమే ముందగుదుము.

సుమి——నీలేఖ నందఁజేయువఱకును నే నిదురింపను.

(నిష్క్రమించుచున్నాఁడు.)

విదూ——రాజా! ముక్కునకు రెండుప్రక్కలఁ గన్నులుండుటకు గతం బేమో నీకుఁ దెలియునా?

రాజు——తెలియదురా!

విదూ——పసిపట్టి నలవికానిదానిం గనియుచున గ్రహించుకొనుటకు.

రాజు——అకటా! ఆపె కెంత యన్యాయ మొనరించితిని.

విదూ——నత్త, గుల్ల నేల నిర్మించుకొనునో తెలియునా?

రాజు——తెలియదు.

విదూ——కొమార్తల కిచ్చివేయుటకుఁ గాదు. తనతల దాఁచుకొనుటకు.

రాజు——ఇచ్చినదానిం దిరిగి బలవంతముగాఁ దీసికొందునా? హా! కృతఘ్నురాలా!

విదూ——వేగిరించి చేసి విష మించినవెనుక పశ్చాత్తాపము పడుబుద్ధిమంతుఁడవు. నీ వేల వివేకము గుదురక వార్ధకమునకు వచ్చితివా?

రాజు——హా! మతి పోవుచున్నదా? !ఏమి దైవమా తోఁద్పడుము. చిత్తము చిక్కఁబట్టెదను.

[రాజభటుఁడు ప్రవేశించుచున్నాఁడు]

రాజు——ఏమి గుఱ్ఱములు సిద్ధమైనవా?

భటు——అయినవి మహాప్రభూ!

రాజు——అయితే ప్రయాణసన్నాహము చేయుఁడు.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

శ్రీ

మందపాల చరిత్రము.

ద్వితీయాంకము.

రంగము—చంద్రసేనునినగరు.

[దోషాకరుఁడు ప్రవేశించుచుండఁగా దుష్టముఖుఁడు చేరుచున్నాఁడు.]

దుష్ట—వందనమయ్యా.

దోషా—ఈశ్వరప్రసాదంబు నీకగు.

దు—నేను మీతండ్రిని 'జూచి మందరయు వర్ధమానుఁడును నేఁటిరాత్రికి వచ్చెద' రని విన్నవించితి.

దో—అదేల ?

దు—అదేమో నాకేమియుం దెలియదుగాని యీమధ్య సమాచారములు దెలియుచున్నవా ? ఇంకను జెవులు గొలుసుకొనుటలోనే యున్నవిగాని వెల్లడియగుట లేదు.

దోషా—తెలియుటలేదు. తెలియఁబలుకుము.

దు—వర్ధమానసితధ్వజులకుఁ గలతలు పొసఁగినసంగతి తెలియనే లేదా ?

దో—సుంతయుం దెలియదు.

దు—విదియనాఁడు పొడసూపనిచంద్రుఁడు తదియనాఁడు తానే గన్పట్టెడు. కాలక్రమమున నంతయు విశదము కాఁగలదు. (నిష్క్రమించుచున్నాఁడు.)

దో—ఏమి నాయదృష్టము! ఈరేయి వర్ధమానుఁ డిక్కడకు వచ్చునఁట. మత్సమీహితకార్యంబున కన్నియు ననుకూలించుచున్నవి. నాసహజన్ముని బట్టుటకయి తండ్రి చారుల నియోగించినాఁడు. నే నొకసంకటకృత్య మొనర్పవలసి యున్నది. అవిలంబితముగను నిశ్శంకముగను ఘటించి సాహసమున లక్ష్మి వడసెదను. అన్నా! దిగి రమ్ము.

[స్వేతకీర్తి ప్రవేశించుచున్నాఁడు.]

జనకుని నిదేశమువలన నినుం గైకొన చారులు దిరుగుచున్నారు. నీవు సొచ్చినమర్గుఁగు వెల్లడి యయినదిగాని చీఁకటి నీకు సహాకారిగ నున్నది. వర్ధమానునికిం బ్రతికూలముగ నీ వేమేని యాడియుంటివా? ఆతనినయు భార్యయు నీనడురేయి నిట కరుదెంచుచున్నారు. ఒకవేళ నీతనిపక్షము వహించి సితధ్వజునకు విరుద్ధముగా నేమయిన నుడివితివేమో స్మరణకుఁ దెచ్చికొనుము.

స్వేత—నే నాజోలియే యెఱుఁగను.

దో—జనకునిరాక చెవులఁ బడుచున్నది. క్షమింపుము. కృపాణపాణియయి కొంత నాటక మాడవలసి యున్నది. నీవునుం గత్తిదూసి హాహారావహారిం బోరుచున్నట్లు నటింపుము. నిలునిలు మోరి ద్రోహీ! జనకునియెదుటకు రమ్ము. కరదీపము లిటు దెండు. అన్నా తొలఁగిపొమ్ము. నీకు శుభం బగుగాత! (స్వేతకీర్తి నిష్క్రమించుచున్నాఁడు.) నాయొడలిపై కొంచెమురక్తము చెమర్చిన నాపూన్కి ప్రకాశ మగును. (గాయము నాటికొనుచు) త్రాగుఁబోతు తగవులాటలలో నింతకంటె నధిక మొనర్చికొనఁగాఁ జూచియుంటిని.

[చంద్రసేనుఁడు కరదీపహస్తులగు ననుచరులతోఁ బ్రవేశించుచున్నాఁడు.]

చంద్ర—దోషాకరా! ఏడిరా యాదుర్మార్గుఁడు?

దోషా—తనకరవాలము ఝళిపించి కొన్నిమారణమంత్రము లుచ్చరించుచు శక్తి నావాహనము చేయుచు నిప్పు డిచ్చటనే నిలిచినాఁడు.

చంద్ర—ఎక్కడ?

దోషా—అయ్యో రక్తము వచ్చుచున్న దిదిగో చూడుఁడు.

చంద్ర—ఏడీ యాదుష్టుఁడు?

దోషా—ఇదె ఈమార్గమున దాటిపోయినాఁడు. తనయావచ్ఛక్తియుక్తులను వినియోగించి—

చంద్ర—పొఱుఁడు. పట్టుఁడు. శక్తియుక్తుల వినియోగించి యేమిచేసె నా ద్రోహి?

దోషా—నన్ను మీకథకుం బురికొల్ప జొచ్చెను గాని—

చంద్ర—ఔరా పాతకీ!

దోషా—నే నందు కియ్యకొనక

మ. కనియుం బెంచియు విద్యబుద్ధియొసఁగంగా నష్టకష్టంబులో
ర్చినమాతాపితలం గృతఘ్నుఁడయి వంచింపం బ్రయత్నించు నా
జనకద్రోహి శిరంబు వ్రయ్యలుగఁ బర్జన్యుండ వంపు న్మహా
శనికోటు ల్పనుపుము రౌరవమున న్వాసించు నప్పాతకిన్.

అని నిష్ఠురంబుగాఁ బల్కుటయు నాకుత్సితుండు పెచ్చు పెఱిగిన మత్సరంబునం దనచేతి నిశితాసిధారనాయరక్షితగాత్రంబు గాడ సేసిన నేను మూర్ఛగొంటి. నాపరవశంబున కొండె మీకోలాహలంబున కొండె వెఱచి యాపిఱికిపంద తత్క్షణంబ పలాయితుండయ్యె.

చంద్ర—శా. పోనిమ్మా ఖలుఁ డెంతద వ్వరిగిన న్భూగర్భముం జొచ్చినం
గాన ల్పట్టిన నీట డాఁగిన నగాగ్రంబు ల్వెసం బ్రాకినన్
వానింబట్టి వధింతు నానృపశు నెవ్వండేనియుం డాఁచినన్
వానిం దోడనె రూపుమాపఁగఁ బ్రతిజ్ఞం బూనితి న్దీక్షమై.

చావలారా! నాప్రతిజ్ఞఁ బ్రకటించి, వానింబట్టి తెచ్చువాని కమూల్యం బగుపారితోషికం బొసంగంబడునని యెల్లచోఁ జాటఁబంపుఁడు.

దోషా—నే నెంత చెప్పినను దనదుశ్చింత విడువక కృతనిశ్చయుండయి యున్న యాతని యునికిం జూచి నే నంతయు బయలుపుచ్చెద నని భయపెట్టిన నాతఁ డిట్లనియె. 'ఛీ దాసీపుత్ర! నేఁ గాదనుచుండ నీవాడుమాట లెవరు విశ్వసింతురు? నీ వెంత రచన పోషణ సేసి చెప్పినను నాచేవ్రాలుతోడి యుత్తరము సాక్ష్యముగాఁ గొని పలికినను, అదియెల్ల నీకృత్రిమమకా నందఱు విశ్వసించునట్లు చేయుట నా కెంతయు సులభసాధ్యము. ఎట్లంటివేని ప్రపంచము నెట్టిమందుఁ డయినను నానాశమువలన నీకుం జేకూరులాభమును గ్రహింపలేకుండునా? అట్లుగావున నాప్రాణాపాయమునకయిన నీ వెట్టియుపాయములు పన్నుచుంటివని నేఁ జెప్పినను గట్టిగ నచ్చనివా రుందురు.

చంద్ర—ఔరా క్రూరకర్మా! ఎంతసాహసమునకయినం జాలుదువురా! ఏమీ వానివ్రాల్తే తనది కాదనఁ బూనెనా యాద్రోహి? ఆకులపాంసనుఁడు నావంశము చెడఁబుట్టినాఁడు. అల్లదె వర్ధమానుని ప్రవేశతూర్యంబులు కర్ణగోచరము లగుచున్నవి. కాని యాయనరాకకుఁ గతం బేమియో గోచరింపకున్నది. ఆదుర్మార్గుఁడు వెలువడకుండ నిర్గమద్వారంబులకడం గావలివారి నిల్పెద. సార్వభౌముఁడు నిందుల కవశ్యము ననుమతించువాఁడు. ఇంతియే కాక వానిరూపురేఖ లెల్లరును గుర్తెఱుంగఁజాలునట్లు పటంబున లిఖించి రాష్ట్రంబున నల్లడలఁ బ్రకటింపఁబడునట్లుగా నుత్తరువు సేసెద. పితృభక్తిసంపన్నుండ వగు నీవ నాసర్వస్వంబునకు స్వామి వయ్యెదవు గాక.

[మంథరావర్ధమానులు సపరివారముగాఁ బ్రవేశించుచున్నారు.]

వర్ధ—ప్రియమిత్రమా! నే నిక్కడఁ జేరియున్న యీస్వల్పకాలములో నే వింతలు వింటిని.

మంథ—అవి తథ్యం బగు నేని యాదుర్మార్గున కేమి దండన విధించినను దగిన నిష్కృతి గానేరదు. నేస్తమా భద్రమా నీకు?

చంద్ర—తల్లీ! నాహృదయ మవియుచున్నది.

మంథ—ఏమీ నాతండ్రి శిక్షను జెరిగిన స్వేతకీర్తియే జనకద్రోహము దలంచెనా?

చంద్ర—ఏమి చెప్పుదు తల్లీ! తలంపునకు వచ్చినఁ దలకంపు వాటిల్లుచున్నది.

మంథ—కాకేమి? దురద్ధతు లగునాతండ్రి పరిజనులసహవాసము సంఘటించు వాఁడు దేనికి సాహసింపఁడు.

చంద్ర—నా కావిషయ మంతగాఁ దెలియదుగాని తెలిసినది వాఁడొన వాయి రాకున్నయది.

దోషా—తల్లీ! అతఁ డాసమాజకములోనివాఁడే.

మంథ—సహవాసమున దోషము లబ్బు టొకయబ్బురమా? ఆయుక్కివులు వానిం దమవానిం జేసికొని వానితండ్రిసొత్తు విచ్చలవిడిగా వెచ్చపెట్టు నుద్దేశముతోఁ తండ్రి వధకు వానిం బ్రేరేపించియుండఁబోలు. వానిచర్యలను గూర్చి యీప్రొద్దు నా తోఁబుట్టువు నాకు జాబు వ్రాసినది. వాఁడు నాయొద్దకు వత్తురేని నేను మొగము దప్పింప నిశ్చయించుకొంటిని.

వర్ధ—నానిశ్చయము నంతియ. దోషాకరా! నీవు నీతండ్రియెడలఁ బరమభక్తి యుక్తుఁడవయి ప్రవర్తించినట్లు విని సంతసించితిని.

దోషా—అయ్యా! అయ్యది నావిధియేకద.

చంద్ర—ఖడ్గనైపుణ్యము మెఱయించి వానింబట్టి గమనించి ప్రేటుపడియె. కంటివా యీగంటు.

వర్ధ—వానివెనుకొన భటులం బుత్తెంచితివా?

చంద్ర—అటు లొనర్చితిని.

వర్ధ—వాఁడు చేఁ జిక్కినా వానిపలసిభయ మిఁక లేకుండు నుపాయము నీవుం దోఁచినభంగి నొనర్పుము దానికెల్ల నేఁ బ్రాపయ్యెద.

ద—దోషాకరా! నీవు ధర్మవర్తనంబు మెఱయం బితృభక్తి నెఱపి మాయనున

గ్రహంబు వడసితివి. మాకీ యదనున విశ్వాసపాత్రం బగుత్వాదృశభృత్యవర్గంబు వశ్య సంపాదనీయంబు. నిన్నుం దొలుత స్వీకరించెదను.

దోపా—తక్కుంగలసామర్థ్యంబు లెట్లున్నను, మదాయత్తంబు లగుభక్తివిశ్వాసంబులం గొఱంత లేకుండ సేవాధర్మము నిర్వహించెద.

చంద్ర—వానిని దయం జూడుండు.

వర్ధ—చంద్రసేనా! అస్మదాగమనంబునకుం గతం బెఱుంగుదువా?

మంథర—

మ. కడుదుర్గ్రాహ్యము లైనకార్యగతులం గన్గొంచు ల్దక్కి చే
సెడికార్యంబు గ్రహింపంజాల కిట నీచేం దీఱ చిక్కుండు నీ
నడురేయిం గనుగాలుసాగి కదలంగారాని పెంజీకంటిం
బడి యే మిచ్చటి కేగుదేరవలసె న్నాకార్య మూహింపుమా.

గీ. నాదుజనకుండు నాజ్యేష్ఠసోదరియును
వైమనస్యంబు లాత్మలం బాదుకొనిన
జాబు లంపిరి వేర్వేర జాగుసేయ
కుచితగతి నీయవలె వారి కుత్తరముల.

వ—కాన నీవు సద్బుద్ధి నూహించి కర్తవ్యంబు నిశ్చయించి మాకుం బరమహితం బుపదేశింపుము.

చంద్ర—ఆవశ్యమును నా నేర్చినకొలంది నట్లొనర్చెదను.

రంగము—చంద్రసేనునినగరు ముంగిలి.

[సుమిత్రుండును గుక్షింభరుండును వేర్వేరం బ్రవేశించుచున్నారు.]

కు—మిత్రమా! భద్రమా నీకు? నీ విచ్చటివాండవే?

సుమి—ఔనౌను.

కు—గుజ్జనుల నెచ్చట విడియింతము.

సుమి—ఆగోతిలో.

కు—దయచేసి మాట సరసముగా రానిమ్ము.

సుమి—నీకును నాకును జుక్కెదురు. దయ యెక్కడిది?

కు—అట్లేని మాయింటికి మీయి ల్లెంతదూరమో మీయింటికి మాయిల్లు నంతియు దూరము. నా కేల నీయెడల లక్ష్యము?

సుమి—బాహ్యారామవాటికయందు నాచేఁ జిక్కఁబడవేని నీ కెంత లక్ష్యమయి గఱపిపుచ్చుదురా తుచ్ఛా!

కు—నీమొగమైన నెఱుంగని నన్నేల నీ విట్టి యవజ్ఞపాలు సేసెదవు.

సుమి—నన్నెఱుఁగవేమోకాని నిన్ను నే నెఱుంగుదును.

కు—ఎవనిగా నన్నెఱుంగుదువు.

సుమి—నీవా? తుంటరివి, తులువవు, దొంగవు, పందవు, సోమరివి, జూదరివి, పరమశుంఠవు, పశుప్రాయుఁడవు, ఇం దొకయక్షరమయినను గాదనియెదవేని పడఁ దన్నెదను.

కు—నీమొగము నే నెఱుంగను. నామొగము నీ వెఱుంగవు. నీ కేల యిట్టి వాగ్ఘ్యము?

సుమి—ఛీ! సిగ్గులేక ప్రేలెదవు. నీవు నాచూ పెఱుఁగకున్నను తో పెఱుఁగవా? మొన్నటిసంగతి యింతలోనే పరగడుపునకు వచ్చినదా? (కత్తిదూసి) ఛీ! దుశ్చరితా! వాలు కేలఁగొని రక్షించుకొనుము.

కు—నీతో నాం కేమి? (సాగిపోవుచున్నాఁడు.)

సుమి—నిలునిలు మోరిదురాత్మా! నాబాఱింబడి యెందుఁ బోఁగలవు. తండ్రి బిడ్డల కనుబంధవిచ్ఛేద మొనర్చు లేఖాహరణదుష్కర్మమునకుం బాపెద.

కు—రక్షింపుఁడు రక్షింపుఁడు.

సుమి—నిలునిలు మోరిపాతకీ! (కొట్టుచున్నాఁడు)

కు—కటకటా! ఈమూర్ఖునిచే మడియవలసివచ్చె. ప్రాణదానం బొసంగి రక్షింపుఁడు రక్షింపుఁడు.

[కృపాణపాణులై దోసాకరుఁడును, వర్ధమానుఁడు, మందర, చంద్రసేనుఁడు, పరిచారకులును ప్రవేశించుచున్నారు.]

దో—ఏమేమి సమాచారమేమి?

సుమి—గోమునం బెట్టఁగితివి. నీక్రొవ్వడఁగింతు రారమ్ము.

చంద్ర—ఆయుధపాణులై సత్వరముగ రండు. ఏమిసమాచారము.

వ—విరమింపుఁడు కానిచో మీకలహంబు మీప్రాణంబులతోనఁ దీరెడు. ఈ సారి చేయెత్తినవానికి మరణమే దండనము.

మంద—వీండ్రు మాతండ్రి తోఁబుట్టువులతావునుండి వచ్చినదూతలు.

వ—మీకలహమునకుం గారణమేమి?

క—మహాప్రభూ! నాకు శ్వాస సాఁడకున్నది.

సుమి—పాపము బలవిక్రమములు చూపి చాల డస్సితివి. ఛీ పాపబోతా నిన్ను మగవానిగా విధాత తప్పఁజేసెను.

వ—మీయిరువురకును వైర మేల పొసఁగినది?

క—ఈముసలికుమదుకని పలితశిరంబుఁ జూచి యాతని ప్రాణాపాయంబునకుం దెగనోడితి.

సుమి—ఓరిపక్షీ! నావార్ధకము చూచి జాలిదలఁచినావఁటరా? అయ్యో! నెలవయిన నీతనిబీరంబు లుడిపెద.

వ—చాలుచాలు. ఏల మర్యాద యెఱుంగక మాటలాడెదవు.

సుమి—అయ్యా! ఆగ్రహ మెల్లరకును మర్యాదోల్లంఘనోపాధ్యాయుఁడుగద.

వ—నీయాగ్రహమునకుం గారణం బేమి?

సుమి—ఈపిటికిపంద కేల గన్నట్టునావా లే చాలినంత కారణము వే రొండేల?

మ. మది హాలాహలము న్ముఖంబున సుధామాధుర్యముం గల్గి సు
పద వెన్వెంటను వంటయింటివెనుక న్వ్యావక్రియం జొచ్చి యొ
య్యదియుం దోఁచక తిన్నయిండ్ల కలహప్రారంభము ల్నాటుచుం
డెడు రీతుచ్చులు వీంద్ర యిచ్చకములం జేటొందుసంసారముల్.

ఛీ! దురాత్మా నీ వీయూరివెలుపలఁ దారసించితివేని నీరూపు మాపకుందునే?

వ—ఓరి స్థవిరాధమా! నీకు మతిపోయినదా?

చంద్ర—మీకలహకారణము దెలుపుమన ఈయకాండతాండవ మేల?

సుమి—మాయిరువురప్రకృతులకును తూర్పుపడమరలకుఁ గలయంతరము గలదు. ఈమహాత్మునకును నాకును గలపొత్తు వేసీళ్ళకును వేసవికాలమునకు నెంతయో యంతియ.

వ—అపరాధకారణము నిరూపింపకయ యేల వాని నింతదూఱెదవు.

సుమి—వానిమొగము చూచిన నాయరకాలిమంట నెత్తి కెక్కుచున్నది.

వ—అయితే మామొగములఁ జూచినను నీకట్లే యుండఁబోలు.

సుమి—కన్నిపమాట గట్టిగాఁ జెప్పుట నానైజము. మాకాలమున మేము చూచిన తలలకు సాటి యీతనట్టు మెడలపై నొకటియుఁ గానరాదు.

వ—లోక మిట్టిపలుగాకులను యథార్థవాదులని పొగడుటయే యిట్టిప్రల్లదనము నమఁ బట్టుగొమ్మ. తానుమోమోడక కలరూపువచించువాఁడఁట. నేనిట్టితులువలఁబలువురఁ

జూచితి. జిహ్వాయం దెప్పుడును యథార్థవాదప్రశంసకుం గొదువలేదు. హృదయములు మాత్రము కౌటిల్యమునకుఁ బుట్టినిండ్లు. ఇట్టిడాకనియందు వినయవిధేయతలతోఁ బనులు సేయు సూహ్వారయుం దుండు వానికంటె వేయిమడుంగు లెక్కుడు కౌటిల్య ముండును.

సుమి—అట్లయినచో మహాప్రసాదము. భానుకోటిప్రభాభాసమానతేజోవిరాజమానా! అవధరింపుము.

వ—ఈప్రలాపమున కర్థ మేమి?

సుమి—దేవా! దేవరచిత్తానుసారము నావచోధోరణి సవరించికొనుచున్నాను. కాని ముఖప్రీతులకును నాముఖమునకును సగ మెరుక. నాయెత్తుధనమువోసినను నిన్న వలలోనికి దించిన పచ్చికవాండ్ర యిచ్చకములును మచ్చులాడితనములును నా కలవడవు.

వ—(కుక్షింభరునితో) నీవు వాని కేమి యపరాధ మొనర్చితివి.

కు—నే నేమియు నొనర్చుటలేదు. వీఁడు దుర్మంత్రమువలన వీనియజమానుఁడు నన్నుం గొట్టినాఁడు. అటుపైన వీఁ డిచ్చకాలకు మరలిపోవుచున్న నన్నుం దన్ని తన్నుపడి పడియున్న నాపై నెంతయుఁ బ్రతాపము సూపి తనయజమానుని మెప్పువడసె. ఇప్పు డాయుబ్బున నీయెడ నాయెడల విక్రమమున కుపక్రమించెడిని.

సుమి—ఆహా! ఏమిరా ప్రజ్ఞలు. ఉత్తరముకునికడ కొత్తినాఁడవు.

వ—బొండకొయ్యఁ దెండు. వీనికండకావరమునకుం దగుచికిత్స సేయవలసి యున్నది. పవరుబోతా నీయుదుటు మాన్పి యడఁకువ నేర్పెదను.

సుమి—అరువదేండ్లు పైబడినవి. చదువు నేర్వనిదియే యదను. కాని యుచిత మారయుము. మీమామగారు పుత్తెంచినమాత కిట్టినత్కార మొనర్చి తిరిగి యాయనమో మెట్లు చూచెదవు.

వ—బొండకొయ్య సత్వరముగాఁ గొనిరండు. రెండుజాములపరకును వీనిపదముల గదియించి యుంచుఁడు.

మం—రెండుజాము లేల పగలు నాల్గుజాములు కలయునెడ రాత్రియంతయు నుంచుఁడు.

సుమి—అమ్మా నేను నీతండ్రివాఁకిటికుక్కనైనను న న్నిట్లు చేయఁదగదు.

మంవ—కాని యామనుజసింహునిపాలి నక్కవగుట నిన్నిట్లు చేయవలసినదే.

వ—వీఁడు చండికచే వర్ణింపఁబడినతుంటరిమూఁకలో నొకఁడయియుండవచ్చు. బొండకొయ్యఁ దెండు. (బొండకొయ్యఁ దెచ్చుచున్నాఁడు.)

చంద్ర—మీ రితని కీర్తిహీనదండన మిచ్చి యనుచితమునకుం జొరకుఁడు. ఈతని యపరాధ మెంతదుర్భర మయినను రాజధానికిం దగుపరిహార మొనర్ప నొప్పుఁడు. మన మాయన యనుచరు నవమానించినచో నది రాజున కెంతయు నాగ్రహకారణ మగును.

వ—దానికెల్ల నే నుత్తరవాది నయ్యెద.

మంత—అంతియే కాదు. తనపరిచారకునకు గల్గినపరాభవము మాతోఁ బుట్టువు నకుమాత్ర మాగ్రహకారణము గాకుండునా? వీని నవశ్యము బంధింపుఁడు. శంకింప నేటికి! (సుమిత్రుని బంధించుచున్నారు) ప్రాణనాయకా! పోదము రమ్ము. (సుమిత్రుఁడును జంద్రసేనుఁడును దక్క తక్కినవా రందఱు నిష్క్రమించుచున్నారు.)

చంద్ర—మిత్రమా! నీయవమానమునకు నామనం బెరియుచున్నది. కాని యుల్లంఘ్య శాసనుం డగువర్ధమానుని యుత్తరువు మరల్ప నెవరివశము. అట్లయ్యు నాయోపినంత యత్నం బొనర్చెద.

సు—నేస్తమా! నీకేల యట్టిప్రయాస. ప్రయాణముచే నలసిన నాకీనిర్బంధరూప మగుశ్రమాపనోదనసాధన మమరినది. నేనుం గొండొకసేపు సుఖనిద్రగూరి యధ్వఖేదం బపనయించుకొనియెదఁ గాక. నీ విందులకు వగవక పోయి రమ్ము.

చంద్ర—అయ్యో! వర్ధమానుఁ డెట్టి యనుచిత మొనర్చినాఁడు. రాజెంత కోపించునో గదా. (నిష్క్రమించుచున్నాఁడు.)

సు—ఓవెఱ్ఱిరాజా! సుఖముననున్న ప్రాణమును దుఃఖమునఁ బెట్టికొంటివి. వియన్మంటప లంబమానరత్నదీపమా! ఇందుబింబమా! ఉదయించుచుంటివా? త్వత్ప్రకాశసాహాయ్యమున నే నీలేఖం జదువుకొనియెద. ఆహా! విపద్దశగదా విస్మయావహము లగునవశములకు జన్మసీమ. మాదురవస్థఁ దెలిసికొని సుశీల తీరిక చేసికొని తత్పరిహార దత్తచిత్తయయి యీలేఖ నాతావున కంపినది. కన్నులారా! బడలియున్నారు. నిద్రాలాభముచే నాదైన్యము నుపలక్షింపకుందురుగాక. భగవతి! లక్ష్మీ! అనుజ్ఞ యొసంగుము. భవదీయకటాక్షవీక్షాలాభంబు మరల మాకగుంగాత. (నిష్క్రమించుచున్నాఁడు.)

రంగము—ఒకయడవి.

[శ్వేతకీర్తి ప్రవేశించుచున్నాఁడు.]

శ్వేత—సీ. ప్రభుశాసనముఁ బూని పల్లెలు పట్టణంబులు మాడెములు కోట్టములు నగళ్లు
కానలుకోనలు ఘనలతాగుల్మముల్ గర్తంబులును గిరికందరములు

రేయుంబవళ్లు వేరోయుచు నాతలఁ దరిగి సమర్పింపఁ దిరుగ రాజ
పురుషుల గుజగుజ ల్వరఁగ నే నొకజీర్ణతరువివరంబున దాగి వింటిఁ
గాన వారికి నామూర్తిగౌరవంబు
మరుగుపడ రొంపిమోమునఁ జరచి దిస్స
మొలకు మసిపాతఁ జుట్టి యాదలను జడలు
ముడిపడంగ నమర్చెద బూచివోలె.

తే. గీ. వేష మీరీతి ధరియించి వెఱ్ఱివాని
పగిది వికవిక నవ్వుచు వాడవాడ
సెంగిలాకులఁ బొడగన్న నేరి మెతుకు
లోలి మెసవుచుఁ గ్రుమ్మరుచుందు నిందు.

ఇఁక నే స్వేతకీర్తిని గాను పాతలభైరవుఁడను.

(నిష్క్రమించుచున్నాఁడు.)

రంగము—చంద్రసేనునినగరుసుంగల.

[సుమిత్రుఁడు బొండకొయ్యతో నుండఁగా మందపాలుఁడు, విదూషకుఁడు,
మరియొకపెద్దమనుష్యుఁడును బ్రవేశించుచున్నారు]

మంద—నాదూతమ బ్రత్యుత్తర మిచ్చి పంపకయ వారలిలువెడలిపోవు టెంతయు నాశ్చర్యావహముగ నున్నది.

పెద్ద—నేవిన్నసమాచారమునుబట్టి యోచింపఁగానిన్నటిరేయిపఱకును వారలకుం దావు వదలునుద్దేశము లేనట్లు స్పష్టమగును.

సుమి—స్వామీ! వందనము.

మంద—అకటా! నీ కీయవమాన మొకవినోదముగా నున్నదా?

సుమి—మహాప్రభూ! అట్లేలయగు.

విదూ—గుఱ్ఱములకుఁ దలకట్లు, కుక్కలకు మెడకట్లు, కోఁతులకు మొలకట్లు

మంద—ప్రమత్తుఁడయి నిన్నిట్లు పరిభవించినవాఁ డెవఁడు?

సుమి—అవియును వాఁడును గూడియే యింత సేసిరి. నీయల్లుఁడును గూఁతురును గూడియే.

మంద—అట్లయియుండ దని నాయనుమానము.

సుమి—అట్లయ్యెనని నాప్రమాణము.

మంద—అట్లేల యగు?

సుమి—అట్లే యయినది.

మంద—దేవునియాన! వారొక్కనాఁటి కట్లు చేసియుండరు.

సుమి—దయ్యముతోడు! నిస్సంశయముగా వారే యిట్లు చేసినారు.

మంద—చేయ వారికి చేతు లెట్లొచ్చె. మానవంతున కీర్తి యవమానముకంటె ప్రాణహాని మేలు. మాదూతవగు నీ కీర్తిపరాభవంబునకుం గారణంబు నీదౌర్జన్యమో వా సౌజన్యమో శీఘ్రముగా నిరూపింపుము.

సుమి-శా. నీసందేశము మాళిఁ దాల్చి యిటకున్ వచ్చి నేఁ దెల్పుచో
నాసానాళముల న్నిరంతరగతి న్గంపించు శ్వాస ల్నిజా
యాసంబుం బ్రకటింప శీఘ్రగతి నత్యంతంబు స్విన్నాంగుఁడై
డాసెం జండికమ్రోలనుండి వెనువెంట న్దూత సోత్కంఠుఁడై.

గీ. నన్ను కడకొత్తి చండిక విన్నపముగ
జాబు లొకకొన్ని యందివ్వఁ జదివి వార
లాక్షణంబున నిల్వాసి యరుగునెడలఁ
దోడ రమ్మని సెల విచ్చి రీడకునను.

నేను వారివెంటఁబడి వచ్చి యిట నిద్దురాత్ముం గని యంతకుమును నీయెడ నవినయంబు సూపిన యా చెనఁటింగా నెఱింగి, నాహృదయంబునం బొంగి పొరలురోషంబు నామనంబున దూరవిచారబుం బొదివి ముంపఁ గత్తి దూయుటయు నిప్పిఱికిపంద భయగద్గద స్వరంబున విపర్యాసంబుగా నార్చె. అంత నందఱును మూగి ననుం జుట్టుముట్టిరి. నీ యల్లుండును గూఁతురును నాయందు నేరమువెట్టి యిట్టిపరిభవంబు విధించిరి.

విదూ—తే.గీ. ధనము వాసెడుతండ్రు లాత్మజుల భువిని
గడుఁ గృతఘ్నులఁ గావింత్రు కల్ల గాదు
ధనము దాఁచెడు తండ్రు లాత్మజుల ధరణిఁ
గడుఁగృతజ్ఞులఁ జేతు రీనుడువు నిజము.

రాజా! నీకొమార్తెయే నీకుం జింతారత్నములునుమీ.

మంద—విచారసాగరమా వెల్లిగొనకుము. నాకుమారీరత్న మెక్కడ?

సుమి—ఆమె భర్తతో నంతిపురమున నున్నది.

మంద—నీ విట నుండుము. (నిష్క్రమించుచున్నాఁడు.)

పెద్ద—ఇదియేనా నీవు చేసిన నేరము ?

సుమి—మ తేమియును లేదు. రాజేలయింత హ్రస్వపరివారముతో వచ్చినాఁడు?

విమ—చాలుచాలు. ఈప్రశ్నకయినను నీ వీపరిభవమున కర్హుండవు.

సుమి—ఏలరా యవివేకీ.

విమ—శీతకాలమున పాటులేదని తెలియఁజాలని నిన్ను చీమయొద్ద శిక్ష కంపవలెను. ముక్కునను సూటిగాఁ బోయినం గన్నుగలవానికిం గనుఁబడనిదేమి? శుక్లపక్షముం గృష్ణపక్షముం దెలియని శుద్ధమూర్ఖు లుందురా? కొండక్రిందిగి ద్రొల్లుచక్రముం జేపట్టిన మెడవిఱుగఁబడుటయే ఫలము. కొండపైకిఁ బ్రాకుదాని పట్టుదొరికిన నగ్రము జేరవచ్చును. ఇంతకంటె శ్రేష్ఠ మయినయుపదేశ మొకఁడు చేసినపుడు నాది ఫా కప్పగింతువు గాని లే.

[మందపాలుఁడు చంద్రసేనసమేతుఁడై తిరిగి ప్రవేశించుచున్నాఁడు.]

మంద—నాతో మాటాడుటకే యోపిక లేదా? ఏమీ రాత్రియంతయు ప్రయాణము చేసి డస్సినారా? చాలుచాలు నీవృథోక్తులు. నీవు పోయి సదుత్తరముఁ గైకొని రమ్ము.

చంద్ర—వర్ధమానుని యహంకారము మీ రెఱింగినదే కదా! ఆతనిపట్టునకు విడుపు లేదు.

మం—క. పరమద్రోహులు దుష్టులు
దురితాత్ములు మోసరతులు దుర్మార్గులు దు
ర్మణం బయ్యెడు వీరికి
నిరయంబు నికృష్టజన్మనిష్ఠయుఁ దోడ్తోన్.

ఏమీ అహంకారమా? చంద్రసేనా! నీవు పోయి మందపాలుఁడు మందరావర్ధమానులతో మాటాడ నుత్సహించుచున్నాఁ డని చెప్పుము.

చంద్ర—ఆసంగతియే మనవి చేసినాను.

మంద—ఏమీ! మనవియా? ఎవరితో భాషించుచుంటివో గుర్తెఱుంగుదువా?

చంద్ర—చిత్తము. ఎఱుంగుదును.

మంద—రాజు వర్ధమానునితోడను తండ్రి తనయుతోడను మాటాడవలసియున్నాఁ డని తెలియఁజేసి వారిరువుర నిట రమ్మని నాయాజ్ఞగా వచింపుము. ఇది యొకమనవి

గాఁ జెప్పితివా? వర్ధమానుఁ డహంకార మెవరిపైఁ జూప నున్నాఁడు. ఆ ప్రల్ల దీని యుల్లంబు చ్చిపో నిట్లాడుడు. తాళుము—తొందర వలదు. నిరామయుని బోధించు విధులు సామయునియందుఁ గుంఠితము లగుట న్యాయంబుకదా. శరీరము వ్యాధిపీడిత ముయి యుండునప్పుడు బుద్ధివికాసము వీడియుండును. కావున నాయుద్రేకమునకు శాంతి చెప్పకొనియెద. (సుమిత్రునివంకఁ జూచి) నాయధికార మేలఁ గాల్పనా? వీఁడేల యీలీల నవమానముపాలు గావలెను? బాగుగా విచారింపఁగా నిల్లు వదలివచ్చుట మొద లగు వీరిచర్య లన్నియు దురుద్దేశపూర్వకములగాఁ దోఁచుచున్నయవి. ఈక్షణంబ నా కింకరునకు విడుగర యొసంగి వా రిరువుర నాత్రోల నిల్పుము.

చంద్ర—నాశక్తియుక్తుల వినియోగించి సాధ్యమయినంతవఱకు ఘీమఁ బొం దొనగూర్ప యత్నించెదను. (నిష్క్రమించుచున్నాఁడు.)

మంద—హృదయమా! శమింపుము.

విదూ—క్రింద యెసరుపెట్టి పైన నీళ్లు చల్లుము.

[వర్ధమానుఁడు మందర చంద్రసేనుఁడును బరిచారకులును బ్రవేశించుచున్నారు.]

మంద—మీయుభయులకు నాయుస్సగు.

వ—వందనము. (సుమిత్రుఁడు విడువఁబడుచున్నాఁడు.)

మంద—భవద్దర్శనచంద్రోదయము నాలోచనచకోరంబుల కెంతయు సంతో షావహముగ నున్నది.

మంద—అస్మజ్జాత వగు నీకట్లుగా కెటు లుండు. (సుమిత్రునితో) స్వేచ్ఛఁ బడసితివిగదా? నీసంగతి కావల విచ్చెదను. అమ్మా మందరా! నీతోఁబుట్టువు కేవలము వ్యర్థురాలు. దానికృతిఘ్నత పాముకోరలవలె (హృదయముఁ జూపుచు) నిట నాటినది సుమీ. ఆమె దుర్నయము వర్ణింప నాకు నోరురాదు. నీవీనులును విననొల్లవు.

మందర—అయ్యా! ఓపిక సేయుఁడు. మీ రామె యవజ్ఞమాట యటుండనిండు. తత్స్వభావానభిజ్ఞతచే మీ రింత చేసియుందురని నాయూహ.

మం—ఏమీ నీయభిప్రాయము?

మందర—నా యగ్రజాతకృతఘ్నురాలయి యుండదు. తనగృహసంక్షోభోప శాంతికయి యీతుటరిమూఁకను బ్రాస్సపతిచిన నామెయం దదేటి దోషమగు?

మం—ఆరంకాసిమారిబారిం బడుఁగాక!

మందర—అయ్యా! అయ్యా నీవు కాలముతీరి కాటికిఁ గాళ్లు చాచుకొని యున్నావు. నవనాళ్లుకు దిగియుంటివి. నిన్నొరులు నీక్షేమమును గోరువారు నడుప

వలసియున్నది. కావున నామాట విని నాయక్క సన్నిధికిం బోయి జరగినదానికిం బరిహారము సేయుము.

మం—ఆమెయొద్ద నిలిచి "అమ్మా! నేను మూడుకాళ్ళ ముదుసలిని స్వార్థుఁడను. ఏలాగువనో కూడుగుడ్డ లిచ్చినా ముప్పు గడుపుము" అని వేఁడుమంటివా? అది మన కుటుంబగౌరవమున కెంత యనురూపమో, ఆమె కెంత శ్రేయోదాయకమో నీవే విచారింపుము.

మంథర—అయ్యో! చాలు నిఁక మాటలు కట్టిపెట్టి యామెయొద్దకు జాగుసేయక వెడలుము.

మం—ఉ. ముక్కున యూపిరుండ నలమూర్ఖశిరోమణిపాలి కేగి యే
దిక్కును లేనివానివలె దీనతఁ గాలముఁ బుచ్చు టెట్టు లా
యుక్కివురాలు నాభటుల నూరక నేరము వెట్టి సాముగా
నక్కట! చేసె దాని కిల నాయువు శ్రీయును జెల్లకుండునే.

మ—అయ్యో మీ కిటులాడ నోరెట్లు వచ్చినది.

మం—మ. అశనివ్రాతము దానిమస్తకము వ్రయ్యం దాకెడు న్నాదుదు
ర్దశ లెల్లం గుమిగూడి యట్టులయి తన్నస్తంబున వ్రాలె నా
దిశల న్మేచకదేహకాంతు లాలయక్ దృష్టాత్మ నాశ్వాపదిన్
గశల న్మోదుచుఁ గాలుదూతలు యమాగారాతిథిం జేసెడున్.

మంథర—హరిహరీ! నివ్వరిముల్లంత తప్పినచ్చో నాగతియు నిట్టిదేకద.

మం—అమ్మా! నీవిపుడుమయి యట్లేల సంభవించు. ఈనీముఖవర్ఛస్సా మెదాని వలెఁ దీక్ష్ణముగాక దయారసముఁ జిల్కుచున్నది. ఆమెవలె

మ. పరివారంబు సగం బొనర్చి పటువాక్పారుష్యముం జూపి మ
త్పరమప్రీతికరంబు లౌ పనులకు న్భంగంబు గావించి యా
దర మొక్కింతయు లేక యి ట్వెలుపడ న్ద్వారంబు బంధింప నీ
తర మా యెట్లు దయాశమాదిగుణభద్రాపుత్త్రికారత్నమా!

మంథర—చిత్తము. ప్రకృత మనుసరించి పల్కుఁడు.

మం—నాభృత్యు లెవరు బంధించిరి? (లోన తూర్యధ్వని)

మ—ఆతూర్యము లెవరివి?

మంథర—నాకు గుర్తే. మాయక్కగారివి. వ్రాసినట్లే యామె విచ్చేసినది.

[కుక్షింభరుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మీ ప్రభ్వి యెక్కడ ?

మం—ఈ బానసీని కతిచను విచ్చి యింత మితిమీర నిచ్చినారు. ఛీ తుచ్ఛుఁడా పొమ్ము. నాకనులం బడకుము.

వ—దేవరవారి కంతయాగ్రహ మేల ?

మం—ఎవరు నాసేవకుని బాధించిరి. మందరా నీవు గావని నానమ్మకము. (చండిక ప్రవేశించుచున్నది.) దైవమా! ఎవరీ ప్రవేశించువారు. నావార్ధకమందు నీకు దాక్షిణ్యముండిన నిప్పాపాత్మ న్విడనాడి ననుం జేపట్టుము. (చండికతో) నానెరిసినగడ్డముఁ జూచిన నీకు సిగ్గుపుట్టదేల ? ఏమీ మందరా నీ వాపెచెట్ట పట్టుచుంటివా ?

చం—ఏల పట్టరాదు ? నావల్ల నేర మేమి ? జరాచాపల్యముచే మతిదక్కి నీవు నిరూపించినదెల్ల నేరమగునా ?

మం—హృదయమా! వ్రయ్యవేల ? నా యనుచరు నెవరు బంధించిరి ?

మందర—అయ్యో ! నేను. అతని నేరమునుబట్టి చూడఁగా నేను జాల దాక్షిణ్యమునే గనుపఱచినట్లు తేలఁగలదు.

మం—నీవా బంధించితివి ?

మందర—అయ్యో! దయచేసి యీకుంగోపము చాలించి మరలిచని నిలిచిన యీసగము పరివారముతోఁ నాతోఁబుట్టువునొద్ద నీమాసావశేషంబుం బుచ్చిరమ్ము. నాకిప్పు డీపరస్థలమున నీకర్హసత్కార మొనర్ప నవకాశము లేదు.

మం—సగము పరివారము నుడించి యీ మెకాళ్ళఁ బడుచుంటివా ?

మ. గృహవాసంబుఁ ద్యజించి కాన మునిభంగి న్శీతవాతాతప
ప్రహతిన్నైన్నెతు మహోగ్రసింహశరభవ్యాఘ్రాదిదుస్సత్వదు
స్సహదంష్ట్రాహతిఁ జత్తు సిగ్గటి యజస్రం బానుశీలాపటిక్
బహుళాయాసము సేసి కొల్తు వసియించం జాల నాకూళితోన్.

చం—అట్లయిన నీచిత్తము.

మం—నాకుఁ జిత్తవిక్షేప మొనర్పకుము. నీ నాయెడలఁగల యనుబంధములు నేఁటితో సరిపెట్టుకొందము. మనకుం జూపు లింతటితోఁ జెల్లుఁగాక. సరియేకాని నీవు నారక్తమాంసములవలన నేర్పడిన తనూజాత యగుట నా కత్యంతంబును షమత్వ పాత్రం బవు ? దానికేమి దుర్మాంసమును వ్రణము నీదృశములేక దా. నిన్ను నిందింప

నేల. లోపమునందుపట్టునం గాలాంతరమునఁ బశ్చాత్తాపము తనకుందాన యుదయించును అట్లు గాకుండిన నేకష్టము నిప్పుడిన నాకష్టమయే యంటుకొనుగాక. ఒరులకుం గీడు గోర నాకేల? ఈనూర్వురు పరిజనులతోడను నేను మందరపాల నుండెదను.

మందర—మీ రెంతమాత్రము నట్లనఁ గొనంజనదు. నే నిప్పటికి మీ రాకకు నిరీక్షించుకొని యేమియు సిద్ధపరచుకొనలేదు. కావున నామనవి విని మీరు నాయక్కయొద్దకు మరలి చనుఁడు. ఇప్పటి మీభంగిఁ జూచిన నిది యంతయును మీజరాచాపల్యమే కారణముగాఁ గన్పట్టెడును. ఆమెవిధు లామె యెఱుంగదా?

మం—ఉచితానుచితము లరసి పల్కుము.

మందర—మనఃపూర్తిగా నట్లరసియే పల్కుచుంటిని. ఏఁబదుగురు పరిజనులు నీకేలఁ జాలదు? ఏకాగారంబున బహునాయకానువర్తు లగుపలువురు పరిజనులకుం బొందుపొసఁగు టెట్లు?

చం—నాపరిజను లుండఁ బెరజనులతో నేమిపని? పనియుండిన నిం దెవరివలనఁ బనిఁగొనరాదు.

మందర—ఔనౌ నట్లేలఁ జేయరాదు. వారలయందలి ప్రమాదాలస్యాదులకే మద్దండన మొనర్చువారము. కావున మీరు నాయొద్దకు వచ్చునప్పు డిరువదియైదుగురిని వెంటఁగొని రండు. అంతకధిక మయిన ననర్థము లనేకములు పొడకట్టుచున్నవి.

మం—నాసర్వస్వమును మీయధీనము సేసితిని.

మందర—ఉత్సాహము జనించిన నట్లు సేసితివి.

మం—నాకును నాసర్వస్వమునకును మిమ్ము సంరక్షకులఁగా నంగీకరించునెడ నీ స్వల్పపరివారమునుమాత్రము నిల్పుకొంటిని. అట్టి నే నిప్పుడు వీరిలో ముప్పాతికపాలు గోలుపోయి నీపాలికి రావలయునా? ఇట్టిమాట నీకుం బోలునా?

మందర—పోలకేల?

మం—లోకములో బట్టెను మ్రింగువానికంటె గొట్టెను మ్రింగువాఁడు మేలు. (చండికతో) ఆమె యిరువదియైదుగురికి నీయేఁబదుగురు ద్విగుణము గాని నీపాలికే వచ్చెదను.

చం—అయ్యా! నావిన్నపము వినుము. ఏఁబదిమాట యటుండనిండు. మీ కిరువదియైదుగురుగాని, పదుగురుగాని, యేవురైననుం గాని యేలవలయు? మీయాజ్ఞ కెదురుచూచు నాపరిజనులు వేవురుండ నొరు లేల?

మందర—ఒకఁడుగూడ ననావశ్యకము.

మం—ఆవశ్యకతకు వ్యవస్థ యేడ? అది విచారించినచో క్షుద్రుఁ డగునరునికిఁ జనుని వేషమున నతిక్షుద్ర మగుసదానియందుఁగూడ ననావశ్యకత సమర్థింపవచ్చును. జనుల యీప్సితము లావశ్యకత మించకుండు నేని లోకమున జనులకు జంతుకోటికివలెనే ఘటయాత్ర బహుసులభసాధ్య మగును. ఆచ్ఛాదనముననే పరిధానప్రయోజనము పర్యాప్తం బగునేని, ఆయాచ్ఛాదనమును సమగ్రముగా నొసంగని మీయమూల్యాంగవేష్టనముల యావశ్యకతను మీ రెట్లు సాధింపగలరు? నాకేల మీతోడ నింతయుక్తివిచారము. దైవమా! జరాజీర్ణశరీరుండనై, దుఃఖోద్విగ్నమానసుండనై, యాధివ్యాధిపీడితుండ నగు నాకు క్షమం బ్రసాదింపుము. కానిచో నాహృదయంబు నబలాజనోచితదైన్యంబునకుఁ బాల్పరుపక పురుషజనోచితరౌద్రావేశవశం బొనర్చి యాకృతఘ్నుల యర్హదండనవిధాన సంరంభంబునకుం బురికొల్పుము. అట్లయిన నీపాపకర్ములరాండ్ర రూపుమాపు ఘోరకర్మంబుల నాకసిదీర నొనర్చి లోకమునకు బుద్ధి సెప్పెద. కాక నాకేల నిట్లు చేలపడ విదూషకా నాచిత్తము చంచలించుచున్నయది. (రాజు, చంద్రసేనుఁడు, విదూషకుఁడు, సుమిత్రుఁడును నిష్క్రమించుచున్నారు. గాలియు వానయుఁ బ్రారంభించుచున్నది.)

వ—గాలివాన పట్టుచున్నది లోనికి రండు.

మందర—ఇల్లు చిన్నదిగా నున్నది. రాజు పరివారంబునకుం జోటు చాలకుండి యుండును.

చం—ఎవరు చేసికొన్నది వా రనుభవింపక తీరదు.

మందర—అతఁ డొక్కఁడైన గ్రహింతునుగాని యింకొకనిం గొనను.

చం—నాయభిప్రాయము నంతియ. చంద్రసేనుఁ డేడ?

మం—తనప్రభువువెంట జని యదె మరలి వచ్చుచున్నాఁడు. (చంద్రసేనుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

చం—రాజు రౌద్రావేశవశుండయి యున్నాఁడు.

వ—ఎట కేగనున్నాఁడు.

చం—ఎట కేగనోగాని గుఱ్ఱముల సిద్ధము సేయించుచున్నాఁడు.

వ—ఆయనచిత్తవృత్తిని నిర్నిరోధముగ సాగనీయవలెను.

చండిక—చంద్రసేనా! ఆయన నెన్నటికిని బ్రతిమాలకుము.

చం—రాత్రి యయినది. గాలివానసాగినది. మాపు మేరలో చెట్టును బుట్టయు లేక బట్టబయలుగా నున్నది.

మం — బుద్ధిపూర్వకముగఁ జేసికొనువారికిం దమచెయ్వులఫలములే హితోపదేశకములుగాఁ గలయవి ద్వారము బంధింపుఁడు. ఆతండు దుష్టపరివేష్టితుండు. చిత్తము చపలస్వభావము. లోఁ జొచ్చిన నేమి వచ్చునో.

వ — మంపరపలుకు లెంతయు నుచితంబులు. ద్వారము బంధించి ఝుంఝూనిలంబునసం బొలంగుదము.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

శ్రీ

మందపాల చరిత్రము.

తృతీయాంకము.

రంగము — ఒకబయలు.

[గాలివానలో సుమిత్రుఁడు ప్రవేశించుచుండఁగా నొక పెద్దమనుష్యుఁడు వచ్చి చేరుచున్నాఁడు.]

సు — ఈగాలివానయం దెవ్వ రిక్కడ మసలుచున్నారు.

పె — ఈబహిఃప్రకృతిలోవలె నే నంతఃప్రకృతిలో సంక్షోభము నొందుచుండు నొకఁడను.

సు — నేను గుర్తించితిని. ప్రభు వెక్కడ?

పె — ఈమహాభూకంపసంక్షోభముతోఁ బెనంగుచు భూమి నెత్తి సముద్రమునఁ గలిపి యొండెను గానిచో సముద్రము నెత్తి భూమిని ముంచియుండె నీదుర్నయప్రపంచప్రలయ మొదవ్వుమని ప్రభంజనుం బ్రార్థించుచు నీభూకంపములకంటె రౌద్రతరమగుమూర్తివిశేషము దాల్చి శిరోవేష్టనము నంగరక్షయు లేక తెగువను జొచ్చి ఘాతుకమృగములు సయితము పొడసూప వెఱచు నీనడిరేయిం బెన్బయిట విహరించియున్నాఁడు.

సు — ఆయనతోడ నెవ రున్నారు?

పె — ఆయన హృదయాంశ్లేష మొనర్చు నుద్వేగము హాస్యా! నీకుం దనస్మృతి నివ్యంపముచే శాంతి యొసంగం జూచు విదూషకుఁడు దక్క నొరు లెవ్వరును లేరు.

సు — నిన్నెఱుంగుదు. భవత్పరిచితజనితవిస్రంభంబున నిన్నొక్క దౌత్యంబున నియోగింపం గుతూహలపడియెదను. వర్ధమానసితధ్వజులకుం గలతలు బలపడియున్నను గోప్యముచే వెల్లడిగాకున్నయవి. కాని వారల పరిజనులదౌర్జన్యమువలన వారికలహాగతు లు సహయమ్మాపయుఁ డగు ప్రభువును వా రోడంబడిచిన పరిభవము నింకనుం గల రాజ్యకార్యరహస్యములను యెప్పటికప్పుడు విపరముగా మాకు వేగునిచ్చువారలం బనుపుచు నే

యున్నవి. అట్లగుటం జేసి నీతివిశారదుం డగు నిమ్మాళవుండు రహస్యప్రయాణంబుల సేనల యమునాకచ్ఛంబున నిగూఢగతి న్విడియించి తోడ్తోన బయలు వెడలయ నవకాశము చేసియున్నాఁడు. నన్ను విశ్వసించి నీ వాసేనా నివేశముం జేరి రాజునకు చిత్తాపస్మారకారణం బైన యీన్యూనత సవిస్తరంబుగా విన్నవింతువేని యిహపరంబుల రెంటను ధన్యతం గాంతువు.

పై—మీ రింత విశ్వసించిన నే నేల విశ్వసింప కుందును?

సు—అట్లయిన నిఁక మాటలేల? ఈక్షణమే బయలు దేరుము. నీకనులంబడు నీ నికృష్టదేహికి భిన్నుండఁగా నిన్నుం గ్రహించుటకై యీధనకోశంబుం బ్రమాణంబుగాఁ బరిగ్రహింపుము. నీకు సుశీల కనులంబడినప్పుడు నీవీముద్దుటుంగర మామెకుం జూపిన నీ కపటుఁడుగాని యీయకించినవేషధారియొక్క కులగోత్రంబుల కలరూపామె నీకుం జెప్పును. బిట్టుగురియు నిష్పాపిష్టివృష్టింబడి ప్రాణములు గడవట్టుచున్నవి. నేఁ బోయి ప్రభువు నేమ మారయవలెను.

పై—మహాప్రసాదము. నాకనుజ్ఞయొసంగుఁడు. ఇంకను విన్నవింపఁగల వేమేని యున్నచో సెలవిండు.

సు—చెప్పమాటలు పెక్కు లేవుగాని చేయఁ గార్య మెంతైనఁ గలదు.

(వేర్వేర నిష్క్రమించుచున్నారు.)

రంగము—బయట మఱియొక చోటు. గాలివాన సాగుచున్నది.

[మందపాలుఁడును విదూషకుఁడును ప్రవేశించుచున్నారు.]

మం—చ. తరువులుగూలవీచుతను దారుణభంగి సమీరణుండు చం
దురు గబళించికార్మొగులుతోయములం భువి ముంచుగాత వి
స్ఫురిత తటిల్లతాతతులు చూడ్కులకుం మిఱుమిట్లు గొల్పుతం
ధర నురుమాడుగాత ప్రతతం బగుపిల్లల పిడ్గుతండముల్.

వి—ఓయిరాజా! అభిమానమునకుంబడి యీబయిట నీజడిమడియుటకంటె వారలపాలఁబడి తలదాఁచికొన సెలవు వడయుము. ఈపాడుగాలివాన నీయట్టిబుద్ధిమంతులను గాని నాయట్టిబుద్ధివిహీనులనుగాని సరకుగొనకున్నయది.

మం—చ. కురిసెడుగాక పిడ్గుగమిగోత్రసువృష్టి యఖండధారగా
దొరిగెడుగాక మీయెడల దోషము వెట్ట ఘనంబులార నా

కరితురగాదిసంపదలుగాని వసుంధరగాని మీకు నే
నరణ మొసంగలే దిల దయామతి నన్గని రక్ష సేయుమీ.

చ. శిరమున భారమెన్నగను జీమతలంతయు లేదుగాని ము
ష్కరులగు నాదుపుద్ధతులకక్షిసె జేరి జరాభరంబునం
గరము కృశించి చిక్కువడి కాటికిఁ గాల్గవ సాచు నాపయిం
బరవస మిట్లొనర్చుట నవప్యభవద్ఘనతానురూపమే.

విదూ—తలదాఁచికొనుట కిల్లుగలవానికి శిరస్త్రాణముతోఁ బనియేమి?

మం—నాబుద్ధికి బుద్ధిచెప్పుకొని యోరిమిదాల్చి యూరకుండెద.

[సుమిత్రుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

సుమి—ఎవ రక్కడ?

విదూ—వివేకియు నవివేకియు.

సుమి—మ. అకటా ప్రానతవైరిభీరమకుటానర్ఘస్ఫురద్రత్నగాం
తికలాపామలదీపికాచయసమున్నీరాజితాంఘ్రిద్వయీ
ప్రకటశ్రీయుతినోలగంబుల వసింపంగన్న నీ కియ్యెడన్
వృకభల్లూకములుం జూర స్వైరచు పెన్వృష్టిన్ నిశిం బైట నూ
రక నిల్చన్ వలసెం బురాకృతము దుర్లంఘ్యం బడే వారికిన్.

శా. ఈనీరంధ్రనిరంతరాంబుపతనం బీవిద్యుదున్మేషణం
బీనిర్ఘాతపరంపరావిలసనం బీ మేఘగర్జారవం
బే నెన్నండును బుద్ధతింగి కనలే నెందున్ మహావిస్మయా
ధీనం బయ్యెడు మన్మనంబు పెనుభీతి న్మేను గంపించెడున్.

సీ. ఈభూతసంక్షోభ మిట్లు గల్పించిన దేవతలార మీద్వేషు లిపుడు
మీప్రభావం బాత్మ మెచ్చి పశ్చాత్తాపతప్తులౌదు రెగాక తల్లడించి
ఘోరదుష్కృతముల గుటిలులై మది నిల్పి ప్రభుదండనము దాటి పాపులెల్ల
నెదలఁ గాలుష్యముల్ సదుటి భస్మత్రిపుండ్రకరేఖలను గప్పు సకలఖలులు
చౌర్యముల్ గూటవృత్తులు జారతయును
హత్యలాదిగ గనుగప్పి యాచరించి
సుఖముగను భ్రాంతి మనియెడు నఖిలజనులు
వంచనలు నీడి వేఁడు డీశ్వరుని నేఁడు.

సుమి—అరక్షితం బగునీశిరంబేల యీ సంతతధారాపాతంబున కొడ్డెదవు? ఈ చేరువ జీర్ణగేహంబున్ జేరి విశ్రమింతువుగాక. ఆగృహస్థులహృదయము లాగృహకుడ్యగతశిలాసంఘాతంబుకంటెను కర్కశతరంబులు. ఏనిన్నన్వేషించుచు వచ్చునప్పుడు మొనలం జేరి ఎంత పిల్చినను దల్పుం దీయరయిరి. నేనప్పటికి మున్నుగాం బోయి వారినిర్దయహృదయంబుల కొంత సౌహార్దంబునకుం బదునుపరచెద.

మం—నాచిత్తము చలించుచున్నయది. విదూషకా! రమ్ము. గతిలేనివానికి గంజిపానక మయినట్లు నీవు నాకిపుడు పరమాప్తుండవును, కేవలబంధుండవు నయితివి. నాహృదయము దానికిం గల్గినసంక్షోభములో నీదురవస్థనుమాత్రము కొంత స్మరించును గాని కడమయంశముల నన్నిటిని పూర్ణవిస్మృతిపాలు చేసినది. ఏదీ యాజీర్ణగేహము?

విదూ—కాలము తప్పివచ్చినప్పుడు కాలోచితవర్తనమున కొడికట్టవలెను.

మం—సత్యమురా సోమరీ! ఏడ నాగేహమేడ?

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

రంగము—చంద్రసేనుని నగరు.

[చంద్రసేనుఁడును దోషాకరుఁడును బ్రవేశించుచున్నారు.]

చంద్ర—దోషాకరా! ఈదుర్నయము తలంచిన నాతల కంటకించుచున్నది. పాహ మాపలితశిరస్కునిపై యనుకంప దోప నేం బల్కినంతమాత్రాన నాయింటికి నాయాజమాన్య ముడిపి శాళ్వులం దమస్వాధీనము చేసికొనిరి. ఇంక మీఁద నే నట్టిప్రశంసకుం జొత్తునేని నేను తమయమోఘాగ్రహంబునకుం బాత్రుండ నగుదు నని పల్కి నన్నాప్రసక్తినుండి సత్రాసంబు విరమింప శాసించిరి.

దోషా—ఆహా! ఎంతవిపరీతము. పశుప్రాయులుగాం దోఁచెడిని.

చంద్ర—పెక్కు భాషింపకుము. వర్ధమానసితధ్వజులకు వైరములు ప్రాపఁగినవి. ఇంతకంటెను గొప్పమోసము మఱొకటి జరుగుచున్నది. నాకావిషయమయి వార్త వచ్చినది. ఇది పరమరహస్యము. జాబు నాపెట్టెలోఁ బాతియుంచినాను. రాజునకు జరగిన యవజ్ఞకుఁ బ్రతీకారమొనర్ప మాళవబలంబులు కొన్ని మనరాష్ట్రమున విడిసియున్నవి. సన్నాహము సర్వమును సిద్ధమయినప్పుడు మనము ప్రభుపక్షము నవలంబింపవలయును. నేను ప్రస్తుత మాయనను రహస్యప్రకారంబునం గని యథోచితముగా సత్కారంబు నెరపెద. వర్ధమానునియొద్దకుం బోయి రహస్యంబు బయలుపడకుండ

సందర్భోచితముగాఁ బ్రసంగించుచుందుము. నాస్థితిగతుల నరయువేని నే నిదురించుచుంటి వలె యుండెదే, దేహస్వాస్థ్యము దక్కియుంటినని యెందె జెప్పెదవుగాక. నే నీ సౌఖ్యము పైఁ బెట్టుకొనిన నాకు మరణదండన విధింతు మనిరి. ప్రాణహాని యైనను వార్ధకమునం బ్రభువు కష్టములకుం గాకుందునా? దోషాకరా! రానున్న సంక్షోభములలో జాగరూకుఁడవై మెలంగవలెను. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

దోషా—ప్రసిద్ధమగు నీప్రభుసత్కారమును పేటికాంతర్నిక్షిప్త మగు నాలేఖా వృత్తాంతమునుగూడ వర్ధమానునకు నివేదించి ఆయనప్రసాదముంబడసి యీమదుకని సర్వస్వమునకు నేన స్వామి నగుదునుగాక. ఒకని యస్తమయముగదా మఱియొకని యభ్యుదయమున కవకాశ మొసంగుచున్నది.

(నిష్క్రమించుచున్నాఁడు.)

రంగము—జీర్ణగేహము నెదుట.

[మందపాలుఁడు, సుమిత్రుఁడు, విదూషకుఁడును ప్రవేశించుచున్నారు.]

సుమి—ఇదియే గృహము. దయచేసి యిందుఁ బ్రవేశింపుఁడు. గాలివాన దెబ్బకుఁ దల వాయుచున్నది.

మంద—నాజోలికి రాకుండుఁడు.

సుమి—నామనవి విని యిందుఁ బ్రవేశింపుము.

మంద—హృదయమా! అవియుచుంటివా?

సుమి—నాహృదయ మవియుఁగాక! నీ విందుఁ బ్రవేశింపుము.

మంద—ఈదారుణవృష్టి శరీరమునకుఁ జేయుపీడ నీ వోకఘనముగా నెంచుచుంటివి. నీ కట్లే యయి యుండును. అధికార్తి గందు వాని కిట్టి యల్పపీడ నాఁటునెట్లు? భల్లూక మభిముఖ మయినప్పుడు నీవు మరలి పారఁజూతువుగాని నీవెనుక మిన్నందియొరయు సముద్ర మడ్డ ముండినచో భల్లూకమువాతఁ బడుటయే శ్రేయమని యెంతువు. మనస్సునకు ప్రసాద మొదవియున్నప్పుడు శరీరమునకు సౌకుమార్యముసాగును. హృదయవీధి ఘనసంక్షోభము సాగినప్పుడు వినువీధి ఘనసంక్షోభ మెవఁడు పాటిసేయును. హా! జనకద్రోహమా! నీనోటి కన్నము నందిచ్చు హస్తమును దెగగొరుకుటగదా నీకు పరమధర్మము. ఆలునయి కంట తడిపెట్టనేలి దీని కర్హదండనమును సంపాదించెను. కటకటా! ఇట్టిపట్టిపపురేయి నన్ను విడనాడితిరే! ఓచెండికా! ఓమందరా! ఆతలంపు స్మరణమందే రాదు. చిత్తము చంచలించెడును.

సేవి—అయ్యా! దయచేసి లోన కరుగుము.

మంద—శీఘ్ర ప్రవేశించి తల దాఁచికొనుము. నా కీవర్షమే యుపకారకారక మగా నున్నది. నాకు చిత్తచాంచల్య మొదవింపఁజాలు విచారాంతకముల కవకాశ మీయకున్నది. కాని నీకునయి నేలోని కరిగెద. ముందు విదూషకుఁ బంపుము.

[విదూషకుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

ఉ. అకటకటా మనం బెరియ నాకటి కిన్ మెతుకైన లేక పే
లికలు మొలం ధరించి ధృతి లేశము వాసి పగళ్లు రేలు నూ
రక పురవీధులం బడి నిరంతర మాతపవాతవర్ష బా
ధకుఁ దల దాఁచగా నెలవు దక్క చరించెడు వారి నెంచినన్.

ఉ. కలిమిని గన్నగానక జగంబున దీనులయార్తి నంతయున్
దెలియక దీర్ఘకాల మిటు దృప్తుఁడనై వృథపుచ్చితిన్ దుదన్
గలిమి తొలంగి కష్టములు నాటిన నచ్చెడు తథ్య మెల్ల నీ
యిల మనుజాళి కాపదలహీనహితప్రతిపాదకంబులౌ.

[శ్వేతకీర్తిలోనుండి జయభైరవా (విదూషకుఁడు పైకిఁ బరుగెత్తుకొని వచ్చుచున్నాఁడు.)]

విదూ—రాజా! యిటు రాకుము. లోన భూత మున్నది.

సుమి—నీప్రాణములకు నాప్రాణముల నడ్డపెట్టెదను. ఎవరు లోపల?

విదూ—భూతము పేరు పాతలభైరవుఁడఁట.

సుమి—ఈగడ్డిలో నేమి నెమకుచున్నావు? వెలుపలికి రమ్ము.

[ఉన్మత్తవేషముతో శ్వేతకీర్తి ప్రవేశించుచున్నాఁడు.]

శ్వేత—పిశాచమా! తెగటార్తును. ఎవరుమీరు? ప్రాణముల కాశింతురేని తొలఁగి చనుండు.

మం—ఏమి? నీసొత్తెల్ల పుత్రికల కిచ్చి యీదుస్థితి జెందితివా?

శ్వేత—ఈభైరవున కేమయిన దానము చేయువా రున్నారా? వీని నొక బ్రహ్మరాక్షసి జలంబుల ముంచి మంట నార్చి అడుసున నదిమి యంతబోక పడకక్రింద నల్లములను బ్రక్కలను బాకులు నాటియు గంజిలో విషము గల్పియు నిద్రించునెడ గొంపోయి కొండకోనలను బెట్టి కొమ్మలను నిల్పియుఁ బలుబాధలు పెట్టుచున్నది.

మంద—ఏమి యీపాపము! కూతుండ్రీతని నీస్థితికిఁ దెచ్చిరి కాఁబోలు. ఓరీ! కానయినను నిల్చికొనక కడగి పెట్టితివా?

విదూ—అదిగో మేఁలకోకకంబళి నిలుపుకొని తనమానమును మనమానమును నిల్పి నాఁడు.

మంద—నీకోమా రైల మారి గొంపోవు గాత

వి—వానికిం గూతుండ్రు లేరు.

మం—లేనిచో వీని కిట్టిదుర్దశ యెక్కడిది? ఓరీ! నీపుట్టుఁబూర్వము లేమిరా?

శ్వేత—నేనును బూర్వము పెద్దలపరిచర్య చేయుచోడ మీసము వడిద్రిప్పి తలకుచ్చుకుళాయియు వంటికి మెర్గుటంగియు దాల్చి తిరిగినవాఁడనే. స్త్రీలౌల్యమునఁ బతానుల బరిహసించితి. పానాశక్తిపాశ్చాత్త్యులఁ దిరస్కరించితి.

మం—ఏమయినను నేమి నేటి కీగతి ప్రాప్త మయినదిగదా! వానిం జూడుఁడు. పుట్టినవాఁడు పుట్టినట్లున్నాఁడు. పసులబుఁణ మీతనికి కాసంతయును లేదు. వీనికయి యూర్ణనాభిపట్టును అజావులన్నియు శుక్తికముత్యములును పునుఁగుపిల్లి పునుఁగును కస్తూరిమృగము కస్తూరియు నొసంగుటలేదు. వసనాచ్ఛాదనాదివిరహితుఁడై పట్టుకాయపలె రెండుగాఁ జీలినకోళ్ళతో నెట్టు గన్పట్టుచున్నాఁడో చూడుఁడు. మఃకుమాత్ర మేల యీతోడుగులు సడలింపుఁడు (అని తనవలువ లొల్చుచున్నాఁడు.)

వి—రాజా! ఉపశమింపు ముపశమింపుము. చూడు. అల్లది కోటివిదయ్యము వచ్చుచున్నది. (కట్టెదీపముతోఁ జంద్రసేనుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

స్వే—ఈదయ్యము రెండవజామున లేచి కోడికూఁతవఱకును దిరుగుచూ పిల్లలను మెల్లకండ్లును ప్రేలుంబెవనులునక్కకు ప్రేలుంజెవులును, మేకలమెడలఁ దప్పచన్నులును, వరిచేలకు దూసరకంకులును, కొబ్బరిచెట్లకు దయ్యపుకాయలును, గల్గించుచుండును.

సు—ఎవరావచ్చువారు?

చంద్ర—మీరెవరు. మీపేళ్ళ సెప్పుఁడు.

స్వే—పాలభైరవుఁడు నా పేరు. చిరుకప్పలు, బోదురుకప్పలు, జల్లులు, నాకాహారము. నాకడుపులోని కాలరుద్రుఁడు మండుచున్నప్పుడు నాకు గోమయపిండముల పూపములు చచ్చినఎలుకలును, శక్కలును, పింఛపంటలు. పసరుగలసిన పాడుపల్వలములోని యుదకమ్ము పానకము.

చంద్ర—మహాప్రభూ! వీరా నీయనుచరులు.

స్వే—పాతలభైరవునికంటె పెద్దమనుష్యులుండురా!

చంద్ర—మహాప్రభూ! మనముగన్న సంతానము మనశరీరమునుండి నిష్పన్నమైన దుర్మాంసముతోఁ దుల్యమై మన కగ్గువలంచు చున్నది.

స్వే—నాగుండె ఝల్లుమనుచున్నది.

చంద్ర—దేవా! నాతో విచ్చేయుము. నిన్ను వెలిబుచ్చి ద్వారము బంధింప వలసినదిగా నీకూఁతుండ్రు నన్ను శాసించిరిగాన నావిధినే గుర్తెఱిఁగి నిన్ను వెద! కొనుచు వచ్చినాను. నాతో విచ్చేయుదువేని భోజనపానాదిసంపన్న మగు నొక తావునకున్ గొంపోయెద.

మంచ—మొదల నన్నీతత్త్వజ్ఞునితో సంభాషింప నిందు విడుగులకేమి కారణము.

సుమి—నామనవి విని వారిప్రార్థన నంగీకరించి యాయనతోఁ జనుము.

మంచ—ఈజ్ఞానితోఁ గొంత మాటాడవలసియున్నది. మీరు ప్రస్తుతము చేయు విచార మేమి?

స్వే—పిశాచములఁ దొలంగించువిషయమును, మూషికాదుల సంహరించు విషయమును.

సుమి—రష్మరి బలవంత పెట్టుము. అతనిమతి చలించుచున్నయది.

చంద్ర—అది యాతనిదోసమా! తుఱవ లగునాతనికూఁతుండ్రాతని యసువులకు బాప సమకట్టుచున్నారు. హా! సుమిత్రుఁడా! నీ విప్పు డెచ్చటనుంటివోగదా కినాటి నీవచనములు వేదవచనము లయి నేఁడు గన్పట్టెడు. ఈరాజు మతిచెడునని చెప్పియుంటివి. ఇతనికే కాదు. నాకును మతిపోయినది. నాకూర్మితనయుఁ డొకఁడు నా యసువుకొన సమకట్టి తనయుద్యమము వెల్లడియయినం బలాయితుం డయ్యె. వానిని మదనంతరకర్తృత్వంబునకును రాజరాజ్యమునకును బాపి తద్గ్రహణార్థము రాజభటుల నియోగించితిని.

స్వే—నాయొడలు వలిదాకుచున్నవి.

చంద్ర—లోనికిం జని చలికిం దొలంగుము.

మంచ—అంబరము బ్రవేశింతము.

సుమి—అయ్యో! యిటురమ్ము.

మం—ఏడీ నాతత్త్వజ్ఞుఁడు.

సుమి—వానింగూడ దోడ్కొనిపొమ్ము. కాకుండిన ఆయనకు మనస్సమాధాన ముండదు.

చం—అవశ్య మట్లొనర్చెదను. (అని యందఱును నిష్క్రమించుచున్నారు.)

రంగము—చంద్రసేనునినగరు.

[వర్ధమానుఁడు దోషాకరుఁడును ప్రవేశించుచున్నారు.]

వ—నే నీనగరు విడిచిపోవకపూర్వమే చంద్రసేనున కర్హ్మదండనము విధింపవలె.

దో—కేవల ప్రభుభక్తిపరాయణుఁడనై పితృభక్తి యుజ్జగించినందుల కెంతయు లోకాపవాదపాలౌదు నను తలంపు మనసునకు వచ్చినపుడెల్ల నా కొడలు జల్లు మను చున్నది.

వ—నీ యన్నను నీతండ్రివధకుఁ బ్రేరేపించినది కేవలము వానిదౌష్ట్యమే కాదు. నీ వాయవసరమునఁ బ్రకటించిన పితృభక్తి తనయుద్యమమును గాలహరణము గాకుండ నెరవేర్చుట యుచితమని నీయన్నకుఁ దోఁచునట్లు చేసెఁ గావలయు.

దో—నాయదృష్టమేమోకాని నేను న్యాయపథ మవలంబించినందుకుఁ బశ్చాత్తాపపడవలసివచ్చుచున్నది. ఆయన ప్రశంసించినలేఖ యిదిగో. దీనిం బట్టినమాళవుఁడు మనరాష్ట్రమున వసియించగల్గుట ఆయనతోడ్పాటువలననే జరిగినట్లు తెలియఁజుచున్నది. దైవమా! ఇట్టిరాజద్రోహ మింత జరుగకుండినను, జరిగినచో నామంత్రభేదము నీకుఁ గారణమునే గాకయుండినను నామనస్సున కిట్టిసంక్షోభము గల్గకుండును గదా.

వ—నాతోడ రమ్ము మంవరసి నీయోగ్యతను దెల్పెదను.

దో—ఈలేఖయందలి వృత్తాంతము నిజమే. మీకుఁ జేతినిండ పని సమకూడినది.

వ—నిజమైనను గల్లయైనను చంద్రసేనుని సర్వమునకు నీవ కర్తవైతివి. అతని జాడ గనిపెట్టుము. వెంటనే భటులఁ బుచ్చి పట్టి తెప్పించెద.

దో—(స్వాగతము) రాజు నాదరించుచుండఁగ నే పట్టి యిచ్చెదనేని వర్ధమానునకు నామాట లన్నియు గట్టిగా నచ్చగలవు. వర్ధమానునియెడఁ బ్రభుభక్తినాటకము కొంతవరకు సాగింపవలసి యున్నది. కాని యిందలి కృతఘ్నత నాహృదయమున కెంతయు వెక్కసముగానున్నది.

వ—నీ వింతటినుండి నావిశ్వాసమున కెంతయుఁ బాత్రుఁడవైతివి. నీతండ్రివాత్సల్యమునకుం బాసితివని చింతింపకుము. దానికంటె నధికమగు నాప్రేమకుం బాత్రంబవైతివి. (అంతట నిష్క్రమించుచున్నారు.)

రంగము—చంద్రసేనుని నగరుసమీపమున నొకపశువులసాల.

[చంద్రసేనుఁడు, మందపాలుఁడు, సుమిత్రుఁడు, విదూషకుఁడు, స్వేతకీర్తియును బ్రవేశించుచున్నారు.]

చం—ఆబట్టబయలుకంటె నీశాల కొంత మెరుఁగుగదా. ఇందుఁ బ్రవేశింపుఁడు. నేనుబోయి నాకు లభ్యమైన కొన్ని యుపకరణములు గొనితడవుసేయక మిముఁ జేరెదను.

సుమి—అతనిమతి చాలభాగము చెడినది. ఈయుపకారముల కీశ్వరుఁడు నిను దయఁ జూచుఁగాత. (చంద్రసేనుఁడు నిష్క్రమించుచున్నాఁడు.)

స్వే—నన్ను భేతాళుఁడు పిల్చుచున్నాఁడు.

వి—రాజా! పిచ్చివాఁడు పెద్దమనుష్యుఁడా లేక పిన్నమనుష్యుఁడా?

మం—రాజు! రాజు.

వి—నీకుఁ దెలియదు. పిచ్చివాఁ డెవరనఁగా పిన్నలకుఁ బెత్తన మిచ్చిన యాబేలమనుజుఁడు. కోమటివిశ్వాసమును, గోమలినిజమును, జారజుని పితృభక్తియుఁ గల్లకుఁ గల్ల.

స్వే—నన్నుఁ బిశాచ మావేశించుచున్నది.

మం—న్యాయనిర్ణయము చేయవలసియున్నది. (స్వేతకీర్తితో) ఓధర్మనిర్ణయకాగ్రణీ! నీవీయుగ్రాసనము నధిష్ఠింపుము. (విదూషకునకు) ఓవివేకనిధానమా! నీవీపీఠమున నిల్వుము. ఏకీ యాజిత్తులమారినక్కలను బిలువనంపుఁడీ. (సుమిత్రునితో) ఓప్రాడ్వివాకోత్తమా! నీ పీఠాసనము నలంకరింపుము. ముందా చండిక నేరము విమర్శింపుఁడు. ఈ న్యాయసభ యెదుట నే ప్రమాణపూర్వకముగాఁ జెప్పుచున్నాను. ఈమె తండ్రి యగు రాజును బడఁదన్నినది.

విదూ—ఓమానినీ! యిటురమ్ము. నీపేరు చండికయేనా?

మం—ఎట్లు కాదనఁగలదు?

విదూ—అయితే సరే. చండాలి యనుకొన్నాను.

మం—ఇదిగో యీయామెను విచారింపుఁడు. ఈమె కుటిలవీక్షణము లీమె హృదయగత మగు గాలుష్యమును బైలుఁ బెట్టుచున్నవి.

సు—ఏమో యోరిమిగల్గి యుండెదనంటివా యోరిమియేడ?

స్వేత—(స్వగతము) నాకన్నులఁ గ్రమ్మునీరు నానటనమును బైటవెట్టునట్లున్నది.

మం—ఈకుక్కలన్ని నాపై మొరగుచున్నవి. అల్లదె పులియుఁడు బూచిగాఁడు వేపిగాఁడు.

శ్వేత—ఇదిగో పాఱఁదోలుచుంటిని.

తే. గీ. భైరవుండు కంటఁబడినంతమాత్ర నే
పాఱకుండ నిల్చి బ్రదుకు టెట్లు
కుచ్చుకుక్క లాడిని గొంపోవుకుక్కలు
జాతికుక్కలు బలుజాగిలములు.

మం—మందరహృదయమును శోధింపుఁడు. ప్రకృతిలో నట్టిహృదయమునకు పాదానకారణములుగాఁ గలపదార్థ ములుండునా ?

సుమి—అయ్యా! విశ్రమింపుఁడు.

మం—సద్దు చేయకుఁడు. నిద్రించి రాత్రి లేచి చల్దిఁ గుడిచెదను.

వి—నేను పగలు పాన్పుఁ జేరి పవ్వళించెదను.

[చంద్రసేనుఁడు తిరిగి ప్రవేశించుచున్నాఁడు.]

చం—మిత్రమా! ప్రభు వెక్కడ ?

సు—ఇక్కడ నున్నాఁడుగాని యతనిమతిపోయినది. అతనిఁ గదలించకుము.

చం—నెచ్చెలీ! అతనియుసురుగొన నొకకుట్ర నడచుచున్నది. యాదృచ్ఛికముగా నాచెవులం బడినది. ఇఁక నిచ్చట మసలినయెడల నతనికిని నతని కుపకారమొనర్చు మనకును బ్రాణహాని యవశ్యము. కావున నాతని నెత్తుకొని నావెంట వత్తువేని నీకుఁ గొంతబాసట యొసంగుదు. అటుపయిన నాతని మోచికొని కురుక్షేత్రము వైపునకుం బోవుదురేని యచట మీకు స్వాగతమును సురక్షితయును జేకూరఁగలదు.

సు—క్లేశపడి నీప్రాణములు విశ్రాంతికిం జొచ్చినవి. ఈవిశ్రాంతి నీప్రకృతి క్షోభంబునకుం గొంత యుపశాంతి యొసంగవచ్చు. కాని యదియుం సాగ నవకాశము లేని యీపట్టున స్వాస్థ్యము దుష్కరము. (విదూషకునితో) నీ వొంటరిగా నిచట నిలువం దగవు. నీయజమానుని మోసికొనిపోవ సహాయముగమ్ము.

చం—రండు పోదము. (శ్వేతకీర్తి దక్క తక్కినవారు నిష్క్రమించుచున్నారు.)

శ్వే—(స్వాగతము)

మ. మనకు న్నేరినవారి కాపదలు సంప్రాప్తంబు గాఁ జూచుచో
మనకష్టంబులు మాసిపోవు నొకనిం బాధించునార్తుల్ భువిం
బెనుగొండల్బలెఁ గానుపించు మఱి యాపీడల్ దగన్ లోకమం
దునఁ జెక్కుంద్రకు నొక్కమా టొదవినం దూలక్రియం దోఁచెడిన్.

“పరుల యాపదలు యంటే మశకానాంతుకాగతిః” అన్నట్లు రాజంతవాఁడు పుత్రికల స్వాతంత్ర్యమువలన మన్నగఁబడినపుడు నావంటివాని కక్రమముగా నయినను దండ్రి విధిం చిన దండనమున కింతవగలం బొగలవలయునా? భైరవా నీవు దేశమంతయుం బ్రచ్ఛన్న వేషమునం గ్రుమ్మరుచు నీపై నకారణముగా వచ్చిన యపవాద మాసి నీగురుయజమాను లకుఁ బునర్విశ్వాసపాత్రుండవు గాఁ దగుతఱి వేచి నిజరూపంబున బయలు వెడలెదవుగాత.

రంగము—చంద్రసేనుని నగరు.

[వర్ధమానుఁడు, మంథర, చండిక, దోషాకరుఁడును బ్రవేశించుచున్నారు]

వ—ఈయుత్తరము గైకొని శ్వేతధ్వజునిచెంతకు సత్వరంబునం జని సర్వము నతనికి నివేదింపుము. మాళవబలములు మనరాష్ట్రమునకుం దిగినవి. అనుచరులారా! చంద్రసేనునింబట్టి తెండు. (కొందర నుచరు లందుకయి నిష్క్రమించుచున్నారు.)

మం—తక్షణము వాని శిరచ్ఛేదము సేయింపుము.

చం—గ్రుడ్లు తోడించుము.

వ—అతని నా యాగ్రహమునకు విడువుఁడు. దోషాకరా! నీతండ్రికి మేము విధింపవలసినదండనము నీకనులంబడఁ దగినది కాదు. నీవు చండికతోడం జని శ్వేతధ్వజునితో యుద్ధసన్నద్ధుఁడవు గమ్మని విన్నవింపుము. నేను జాగు సేయక యట్లరుదెంచెద. చారులు జాగరూకులయి యనుక్షణంబును మాయుభయులకు నుత్తరప్రత్యుత్తరములఁ గొనిపోవుచుందురుగాక. చండికా! పోయివత్తువుగాక. సర్వంబును భద్రంబు నయ్యెడు. దోషాకరా! పోయిరమ్ము.

[కుక్షింభరుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

రాజువార్త యేమైనం దెలిసివచ్చితివా?

కు—చంద్రసేనుఁ డాతనిభటసాహాయ్యమున నాతనిగుహాక్షేత్రపుమార్గంబునం బుచ్చెను. అచ్చట వారినిమిత్త మొకరక్షకసైన్యము నిరీక్షించి యుండునఁట. రాజు తోడం గొంత సామంతవర్గంబు కూడిచనియె.

వ—మీ రాణిగారికి గుఱ్ఱములనాయితంబు సేయఁబంపుము.

శం—పోయివచ్చెదను.

వ—శుభంబయ్యెడు పోయిరండు. (చండిక, దోషాకరుఁడు, కుక్షింభరు నిష్క్రమించుచున్నారు.)

భటులారా! మీరుపోయి ప్రభుద్రోహి యగు చంద్రసేనునిబట్టి క కట్టెదుటం బెట్టుఁడు (శేషించినపరిచరులు నిష్క్రమించుచున్నారు.) యతనికి మరణదండన విధింప నధికారసామగ్రి మనయందు లేకున్నను; మన కెవఁడు ప్రతిఘటింపఁగలఁడు. ఎవ రీవచ్చువాఁడా ద్రోహి? (మువ్వురుభ వెంటఁ జంద్రసేనుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

మం—అదుగో వాఁడే కృతఘ్నుఁడు.

వ—పెడకేలు గట్టుఁడీ యీదుర్మార్గుని.

చం—ఏమి మీయూహ మీరు నాయతిథు లన్నమాట పాటింపక యిట్టియను చితమునకుం గడంగవలదు.

వ—కట్టుఁడన్న నూరక దిక్కులేలఁ జూచెదరు? (భటులు కట్టుచున్నారు.)

మం—ద్రోహిని గట్టిగాఁ గట్టుఁడు.

చం—ద్రోహమును గృతఘ్నతయు నీయం దున్నవిగాని నాయం దెంతమాత్ర మును లేవు.

వ—ఈశీరమున వాని నంటఁగట్టుఁడు. దుర్జాతీ నీద్రోహము తెలిసినదిలే.

[మంథర చంద్రసేనుని గడ్డము పీకుచున్నది.]

చం—అయ్యో దైవమా! ఏమీ యీపరిభవము గడ్డమునుబట్టి లాగుచున్నారు.

మం—గడ్డము నెఱిసినదిగాని ద్రోహము చావలేదు.

చం—పాపకర్మురాలా నీవు పెఱుకువెండ్రుకలే నిన్ను శపించుచున్నవి. గుడినుండి గుడిరాళ్లు దీయుకరణి అతిథులయి నాయిల్లు చేరి యిట్టియల్లరికి దొరకొంటిరే. ఏమి సేయఁదలఁచుచున్నారు.

వ—ఔగాని మాళవునియొద్దనుండి నీకు వచ్చినయుత్తరములతాత్పర్య మేమి?

మం—అవి మా కిదివఱకే తెలిసినదిగాన నీవు కడవెట్టక కలదో యెఱింగింపుము.

వ—రహస్యప్రకారమున మనరాష్ట్రమునఁ బ్రవేశించియున్న మాళవసైన్యము లతో నీకుఁ గలసంబంధమును దాఁచక చెప్పుము.

మం—మతిచెడిన మీరాజును నీ వెవరిసంరక్షణకయి యంపితి? పలుక వేల? చెప్పుము.

చం—నాకుఁ గొంతసూచనగా నొక యుత్తరము వచ్చినది గాని యది తటస్థపక్షమునుండి వచ్చినది గాని ద్వేషులనుండి రాలేదు.

—శుద్ధ మోసము.

—కేవలకల్పన.

—నీవు రాజు నెక్కడి కంపితివి.

చం—కురుక్షేత్రమునకు.

మం—ఎందులకయి కురుక్షేత్రమున కంపితివి. అజోక్యముపైఁ బెట్టికొనిన నీ ప్రాణములు దక్కవని చెప్పలేదా?

వ—ఎందులకై కురుక్షేత్రమునకు? ముం దీప్రశ్న కుత్తర మిమ్ము.

చం—రోటిలోఁ దలయొగ్గి రోకటిపోటునకు వెరవనేల?

మం—ఎందులకై కురుక్షేత్రమునకు?

చం—నీక్రూరనఖములతని గ్రుడ్లు జీర కుండుటకును నీయక్కతనవాడికోరల నా మూర్ధాభిషిక్తునిమాంసమున నాటకుండుటకునునై యట్లొనర్చితిని. నిన్న నాపలిత శిరస్కునితలఁ బడినధారాపాతము సముద్రమును నింగికిం బొంగి చుక్కల ద్రింగునట్లు సేయఁజాలినను నతఁ డోరిమితో సైరించెను. అట్టిమహాప్రళయమునఁ దోడేలే వచ్చి నీ మోసలరోదనము సేసినను నీహృదయము కఱఁగి తలుపు దీయింతువే. మీకృతఘ్నత కర్హప్రాయశ్చిత్తము మీకు సంభవింపక పోదు. కన్నులారఁ జూచెదంగాక.

వ—అగే పాతకీ! కన్నులారఁ జూతువటరా? పీఠమును గట్టిగాఁ బట్టుకొనుఁడు. వీనికన్నుల నాకాల గ్రుమ్మెదను (ఒకకంటిం గాలఁ గ్రుమ్ముచున్నాఁడు.)

చం—తలనెరయుదాక జీవింపఁ దలంచువాఁ డెవ్వండేని నాకుందోడయ్యెడుఁ గాత. దేవతలారా కావుఁడు ఏల నాపై నిర్దయ చేసి యుపేక్షించెదరు.

మం—రెండవకన్ను వెక్కిరించుచున్నది. దానింగూడ పెరికివైచుము.

వ—మమ్ము శపింప సమకట్టితివా దురాత్మా!

మొదటిభట్టుఁడు—ప్రభువా! తాళుము. నేఁ జిన్ననాఁటనుండియు నీకొలువునం బెరిఁగినవాఁడ. నేఁడు నిన్నాగుమని నిరోధించుటకంటె నీకు హితతర మైనసేవ యెన్నఁడును జేసియుండ లేదు.

మం—ఛీ! పశువా!

మొదటిభటుఁడు—మగవాఁడవైతివేని దాడిబట్టి ఝాడింతును.

వ—ఛీ దుర్మార్గుఁడా! (ఇద్దఱును గత్తులు దూసి పోరుటకుఁ జొచ్చుచున్నారు.)

మొదటిభటుఁడు—నాకోపాగ్నికి శలభంబ వగుము.

మం—ఛీ దున్నకొనువాఁ డిట్లు తిరుగబాటు సేయునా! నీఖడ్గమిటు లిమ్ము (కత్తి నంది వెనుకనుండి వ్రేయుచున్నది.)

మొదటిభటుఁడు—నాప్రాణములు పోవుచున్నవి గాని మహాప్రభూ! ఆమిగిలిన కంటితో నీతుచ్ఛుని యొంటిపై యీగంటుఁ జూచి సంతసింపుము (అని నేలఁ బడుచున్నాఁడు.)

వ—ఇంకను జూతువా? (రెండవకన్ను గ్రుమ్ముచున్నాఁడు.) నీకళ యిప్పు డెటఁ బోయె?

చం—అకటకటా! నాకుం బ్రపంచ మస్తమించినది. దోషాకరా! నీకరమునఁ బ్రాణముండ నా కీచేటు వాటిల్లినది. నీపౌరుషముఁ జూపి దీనికిఁ దగిన నిష్కృతి యొనర్తువుగాక.

మం—ఛీ ద్రోహీ! దుష్టవర్తనా! నీపాడఁగాన నసహ్యపడువానికై యేల యిట్లు వాచెఱచెదవు. నీద్రోహమునకు వెక్కసపడి యాతఁడ దాని మాకు వెల్లడి చేసినవాఁడు.

చం—ఆహా! ఎంత యవివేకినై స్వేతకీర్తికి ద్రోహము చేసితిని. దైవములారా! నన్ను క్షమించి వానిని రక్షింపుఁడు.

మం—వీనిం గొంపోయి వీధిలోఁ బారవైచుఁడు. కురుక్షేత్రమునకు మార్గమును దడవుకొనుచుం బోయెడుఁగాక (ఒకభటుఁడు నిష్క్రమించును) హా ప్రాణనాయకా! నీ పళ్లు గ్రుడ్లు తేలవైచెద వేల?

వ—నాకు గాయము తగిలినది. ఆగ్రుడ్డిని వెడలనడచి, యీతుచ్ఛునిఁ బెంటపాలు సేయించి నీవు నాతో రమ్ము. ప్రాణేశ్వరీ! గంటునుండిరక్త మెట్లు దొరిగెడినో కంటివే? అకాలమున నీగాయము తగిలినది. సాకు పుట్టెడు. కేలూత యొసంగుము. (మందర కేలూతఁగొని వర్ధమానుఁడు నిష్క్రమించుచున్నాఁడు.)

రెండవభటుఁడు—నా కేగతి ప్రాప్తమైనను సరేకాని యాదుర్మార్గునికీమాత్ర మాయువు నిండవలెను.

మూడవభటుఁడు—ఆ మెవార్థకమువరకు బ్రదికి సవ్యమరణము నందు నేని ప్రపంచమున నాడువాం డ్రందఱును బ్రహ్మరాక్షసు లగుదురు.

రెండవభటుఁడు—మనమావృద్ధప్రభువును జేరి యతఁడు తనయిచ్చవచ్చిన తావు చేయుటకునై యేబిచ్చగానినైనఁ దోడు చూపుదము. పాప మాయంధుఁడింక స్థితిమసలు నేని యీదుర్మార్గున కేమేమి తోఁచునో?

మూఁడవభటుఁడు—నేను స్రవించుకనులకుఁ గట్టుటకుఁగాను, కొంచెము దూదియుఁ గోడిగ్రుడ్డుసొనయుఁ దెచ్చెదను. దైవము రక్షించుఁగాత.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

శ్రీ

మందపాల చరిత్రము.

చతుర్థాంకము.

రంగము—బయలు.

[శ్వేతకీర్తి ప్రవేశించుచున్నాఁడు.]

శ్వే—చ. ధరణిఁ ద్రిశుద్ధిగానిటుల త్యాజ్యుఁడనై చరియించుటాత్మలోఁ
గరమును హేయతంబడి ముఖస్తుతులందుట కంటెమేలగుఁ
బరగ ఋణంబు సేసి కనువైభవమయ్యది వైభవంబె చూ
పరభ్రమియింపఁ జేయునగు వాపును బల్పగు నేతలంపఁగన్.

చ. పరమదరిద్రుఁడభ్యుదయ పాత్రతఁ గాంచెడుఁ గానిహీన తం
బొరయఁడు గానవానికిఁ బ్రమోదమెగ్గైదు లేదు ఖేద మీ
ధరపయిఁగోఁకిన్నిగుల దైన్యమునీతకు మించులోతు నెం
దరసినఁగల్గునే తెలియకజ్ఞులు గానసుకాకయెయ్యడం
సిరిగలవానికింగలుగు జింతయు భీతియు జోగి కుండునే?

కావున నాకుధర్యమేకాని భయంబులేదు. ఎవరావచ్చెడివారు.

[ఒకముసలివాని చెయిపట్టికొని చంద్రసేనుఁడు ప్రవేశించుచున్నాడు.]

కటకటా! ఈదైన్యమున నేతీరవాఁడుమా తండ్రి ప్రపంచమా! చక్రనేమిక్రమము ప్రాణులకిట్లు చాపదస్థితులు గల్గకుండినచోఁ బ్రాణములు కాలముతీరినను బొందిఁబాయనొల్లకుండునుగదా? ముసలివాఁడు. మహాప్రభూ! నేనెనుబదివత్సరములనుండి నీతండ్రికి నీకునుం బాలికాఁడనై యుంటిని.

చం—సుహృదుఁడా! ననుఁబాసిచనుము. నీయుపచారములు నాకుశాంతినొసంగ నేరవు. నీకుహానిగావింపనోపు.

ముసలివాఁడు. అయ్యో! కానఁగన్నులు లేవు. నిన్నెట్లు విడుతు.

చం—కన్నులున్నపుడు మూసికొని తప్పుదారిబట్టియుంటిని. అట్టినాకుఁగన్నులుం డెన్నేల? అకటా! కలిమినుఁ గన్నుగానక కడకు వేల్కొనిన నేమి ప్రయోజనము?

చ. ఎవనుదయావివేకములు హీనతనొందినవానిఁబొందు సం
పదలు ప్రభూతమోహ మదవర్ధనహేతువులై కలంచు నా
పదలిలనంతశోకంబులయి బల్మిఁ దదీయమదేభతుల్య దు
ర్మదయుతమానసంబును దెమల్చి తిరంబుగ నిగ్రహించెదన్.

ఓ ప్రియతనయా! స్వేతకీర్తి నిన్నెగ్గాడి త్రోచిపుచ్చితి. హా! పుత్రా! కంఠమున ప్రాణముండ నీగాత్రపరిష్వంగ సుఖంబు గనఁగల్గుదునేని నాకుం గన్నులు గల్గినట్లానందించువాఁడ.

ముసలి—ఎవరచ్చట?

స్వే—(స్వగతముగ) హా! దైవమా! మనుజుఁడెన్నటికిని సంసారసాగరము ననగాధముగడచి బ్రతికితిననుకొనఁగూడదు. ఇదివరలోని కష్టములకంటె కష్టతరావస్థ సంప్రాప్తమైనది.

ముసలి—ఇతఁడు పిచ్చిపాతల భైరవుఁడు.

స్వే—(స్వగతము) నేనింతకంటె నధోగతి పాలుగావచ్చును. భవిష్యత్తునునంతపఱకు "నాదురవస్థకిది చరమావధియని" నరుఁడెప్పుడును భ్రమయఁజనదు.

చం—ఇతఁడు కేవలము పిచ్చివాఁడైయుండఁడు. అట్లేని, వీఁడు పిచ్చమునకేలఁ దిరుగును? నిన్నటిరేయి నేనిట్టివానినొకనిఁ గంటి. వాఁడు మనుష్యుఁడన్నం దృణప్రాయుఁడని తోఁచునట్లు చేసినాఁడు. నాపుత్త్రుఁడప్పుడు జ్ఞప్తికి వచ్చినాఁడు గాని వానియం దప్పటికి యనురాగము కుదిరియుండలేదు. లోఁగడ సమాచారమువలన సర్వమును దేటపడినది.

దేవతలకు మనమెంతవారము. పిల్లలీగలను జేసినట్లు వారు క్రీడార్థము మనలను బాములు పెట్టుదురు.

స్వే—(స్వగత) కట! కటా! ఇట్టి దురవస్థలోనున్నవానికిఁ గపటవినోదములు గల్పింపసమకట్టుట కటిక వానిపని. (ప్రకాశముగా) జయజయ మహాప్రభూ!

చం—వీఁడే నా దిగంబరుఁడు.

ము—ఔను మహాప్రభూ!

చం—అయితే నీవు ప్రస్తుతము పోయి, నీహృదయమున పూర్వవిశ్వాసము మసలు

చుండెనేని మేము కురుక్షేత్రమార్గమున రెండుమూడుమైళ్లు సాగునప్పటి కీదీనుని యాచ్ఛాదనార్థమొక యంగీ గైకొనివచ్చి యొసంగుము. వీనిం బ్రతిమాలి దారి దీయించుచుందును.

ముసలి—అయ్యో! వీఁడుపిచ్చివాఁడే.

చం—పిచ్చివాఁడు గ్రుడ్డివాండ్రకుఁ ద్రోవచూపు కాలమువచ్చినది. నీవేమిచే యఁగలవు? నీకిష్టముండినచోఁ నాకోరిక నెరవేర్పుము. ఏదెట్లైనను నీవు నన్నుమాత్ర మవశ్యము వీడిచనుము.

ముసలి—నాకేమి కీడుమూఁడినను సరే నాయొద్దనుండు ప్రశస్తమైన యంగీ దెచ్చి యిచ్చెదను.

(నిష్క్రమించుచున్నాఁడు)

చం—ఓరీ దిగంబరా!

స్వే—(స్వగతము) నాకుఁ గాలుచేతులాడకున్నవి. ఇఁక నటించుట దుష్కరము.

చం—ఇటు రమ్ము.

స్వే—(స్వగతము) తప్పక వచ్చినం జేయునదేమి? అయ్యో నీకండ్లట్లు రక్తము గాయుచున్నవే?

చం—కురుక్షేత్రమార్గము దెలియుదే.

స్వే—అది నాకుఁ గొట్టినపిండి, సందుగొందులు దిడ్డిదార్లు, కాలిత్రోవలు, రాచ మార్గములు వేరెఱుంగనివి లేవు. ఈ భైరవునైదు పెనుభూతములు బాధించుచు మతిచెఱిచినవి. నిన్నీశ్వరుఁడు రక్షించుఁగాత.

చం—ఈధనకోశము నందికొమ్ము. దైన్యమున నీకుఁ దోడుగనున్నాఁడను. నన్నుఁ జూచిన నీఖేదము కొంతయుడుగుఁగాత. సంపన్నాంధులకు దారిద్ర్యమంజనము. కష్టములు వచ్చినప్పుడుగదా వారితరులకష్టములు భావమునఁ దెలియనేర్చి, నిరర్థకములగు తమయర్థముల దీనార్తిపరిహారార్థమై పంచియివ్వఁగలుగుదురు. అప్పుడుగదా ప్రపంచమున నర్థములు సార్థకములగును. కురుక్షేత్రమునకు దారి యెఱుంగుదువా?

స్వే—అయ్యో! ఎఱుంగుదును.

చం—అట్లయిన ననుం దోడ్కొని యరుగుము.

చ. అరుణముగంగ కూలమున నంబరచుంబిశిరోగ్రభాగ వి
స్ఫురిత బలాహకచ్ఛది సముజ్జ్వలి గండశిలావినీలమౌ
గిరివర మొందుగాంచెదవు క్రేవనగాధజలస్రవంతి పై
కొరిగి భయావహంబగుచు నొప్పెడుదానిసమున్నతాయతిన్.

నన్నా నగాగ్రమంబునకుం గొంపోయి నిల్పుదువేని హైమర్గము నేఁజూచికొని యెదను. నీవును నగు పారితోషమునంది యథేచ్ఛం జనియెదుగాక.

స్వే—సరే నీ కేలిటులిమ్ము మార్గము దీసెద.

(నిష్క్రమించుచున్నాఁడు.)

రంగము—శ్వేతధ్వజుని నగరువాకిట.

[చంద్రికయు, దోషాకరుఁడును బ్రవేశించుచున్నారు.]

చం—దోషాకరా! ఇదె మా భవనముం జేరితివి. స్వాగతము. అదృష్టవశమున దురహంకారియగు నా భర్త మార్గమధ్యమున మనకుఁ దారసింపఁడాయె.

[కుక్షింభరుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మీ ప్రభువేడ?

కు—లోపలనున్నాఁడుగాని యతని ముఖమెంతయు వికాసముఁ వీడియున్నది.

ఉ. శత్రులు వచ్చి చేరిరన సన్నిహితుండై గమపట్టనీవు నీ
రాత్రికి వత్తువన్నను గరంబును మోదమ్ము మొగంబు దుష్ట చా
రిత్రుఁడు చంద్రసేనుఁ డెదిరింగడు వంచనసేసి చేరఁ ద
త్పుత్రు మద్రోహము స్వేడలఁ బుచ్చెనటన్నను గేలిసేసెడున్.

అతనికేమియొకాని యప్రియంబు ప్రియంబుగను ప్రియంబప్రియంబుగను గానవించెడును.

చం—(దోషాకరునితో) నీవిచ్చటనుండి మేరలము. అతని నైజమున నీవెత్తుదనము వలననే యతఁడేయునార సాహసములకును జొరనేరఁడు. క్షత్రధర్మమును విడనాడి తన్నారులు పరిభవించినను విక్రమమునకుం గడంగడు. నీవు వర్ధమానుని పాలికింబోయి, సేనలకూర్చి, సేనాముఖంబున రమ్ము. నే లోనికిఁబోయి యీ రాజులు నా భర్త చేతులనిడి రణకంకణముగట్టెదను. విశ్వాసపాత్రుండగు నీ కుక్షింభరుం డప్పటప్పట మనస్సురాయ భారము నెరపుచుండెడిని. నీవు సాహసమునకుం దిగనోపుదువేని మనము మార్గమున నిశ్చయించుకొనిన తలంపులీడేరియ చిరకాలములో నా హృదయము నీవశమొనరించుకొందువుగాక.

(ఉంగరమతని వ్రేలి నిడుచున్నది.)

దో—నా శక్తియుక్తులనెల్ల వినియోగించి యత్నించెదను.

చం—శుభంబగుఁగాత. (దోషాకరుఁడు నిష్క్రమించుచున్నాఁడు.)

క. పురుషులు పురుషులనంగనె
ధరఁగలవారెల్ల తథ్యతంబురుషులె యీ
తరుణీరమణుఁడు దోషా
కరుఁడొకఁడొ గాకదర్పకప్రతిముఁడిలన్.

కు—అమ్మా! ప్రభువుగారు విచ్చేయుచున్నారు. (నిష్క్రమించుచున్నాడు.)

[శ్వేతధ్వజుఁడు ప్రవేశించుచున్నాడు.]

చం—కోటిమాటకైనం దగనిదాననైతినా? ఇంతపాడితప్పనేల?

శ్వే—నీవునీమొగమున రాలురజో కేణువుపాటిసేయవు. నీవిపరీతస్వభావము దలంచిన నామేను గరుపారెడు.

కం. జనకునివిడనాడిన యా
ఘనపాతకి బ్రాణముంజిఖండించిన కో
ష్మను బోలి మ్లానమై చెడు
జనకద్రోహులనుముట్టి శ్వానము వెఱచున్.

చం—ఈనీతులునాకుం జవికావు చాలింపుము.

శ్వే—ఆ॥ వె॥ జ్ఞానమజ్ఞునెదకు గంటకమై తోఁచు
రోగిపథ్యమన్న రోతపడును
పందిబురదమెచ్చుఁ బన్నీరు మెచ్చదు
ప్రకృతిఁబాయ్యలేరె పాపమతులు.

మీకునయమెట్లు ప్రియంబగు? మీరు ఘాతుకమృగములు గాని మనష్యప్రాయు లరా? జనకుఁడు శతవృద్ధు అతని పలితోత్తమాంగముం జూచినబుద్ధియైన జాలిదలఁచు. అట్టివానిమీరు కృతఘ్నులై ద్రోహముచేసి మతివాయఁజేసితి రిట్టికృత్యంబులు గలవే. మీరు చేసినను జేసితిరి గాక. ఉత్తమక్షత్రియ వంశజుడు తదనుగ్రహదత్తరాజ్యప్రవర్ధమానవిభవుండగు వర్ధమానుండెట్లు మీపనికియ్యకొనియె. అకటా! ఈ యుత్కట కృత్యంబుల దైవంబు వేక్షించుచునేని మనుజులు మనుజులకైనవి యిట్టిదిని యాదోరాశికిం బ్రతియైన ర్చకుందురే.

చం—సీ. తడబడిరాచబిడ్డనిగ ధాతనిను న్నుపూజియింపఁబోలు నీ
జడుపును దైన్యమున్ భీమయు క్షత్రకులంబునఁగల్గనేర్చునే
పుడమిచలింపమాళవచ మూహతివీనల సోకుచుండినం
బడయవుపౌరుషంబు జడుఁభఁగినిజేసె దుర్వ్యర్థచింతనల్

స్వే—కం. చండకృశానుని పోలిక
మండెడు కన్నులను హృదయమర్మోద్భేదో
ద్దండముతో పల్కుల నో
చండ! రక్కసులు నీకు సరిరారవనిన్.

చం—ఛీ! చేతఁగానివాఁడా!

స్వే—ఛీ! పిశాచీ! ఏలఁదుమ్మలలో ప్రొద్దుగ్రుంకినట్లు మొగము గర్కానబొమలు ముడివడఁజేసెదవు. ఎంతపిశాచివైనను స్త్రీవైతివిగాన సైరింపవలసె. కానిచో నీకండలు పెరికి భూతములకు భక్ష్యములు పెట్టి నాకోపాగ్ని చల్లార్చుకొందుఁగదా!

చం—ఏమి పౌరుషములు పల్కుచుంటివి?

[చారుఁడు ప్రవేశించుచున్నాడు.]

స్వే—ఏమి సమాచారము?

చా—అయ్యా! వర్ధమానుఁడు సమసె. చంద్రసేనుని రెండవకన్ను గ్రుమ్మగవ కింమనాతనిపై రోషముపట్టఁజాలక యొకభటుఁడు వానిం జరిమార్చె.

స్వే—చ. పటుగతి నిట్టులీవధిక పాపులకర్హములైన దండనల్
దటుకునఁ బంపకున్న యెడ దైవమ! దుర్ణయమెట్లుమాయు న
త్కటమగు పుణ్యపాపములఁ గల్గుఫలంబిటనేలభింప సం
ఘటన మొనర్చునీమహిమ కాదె జగత్స్థితి హేతువారయన్.

చా—అమ్మా! వెంటనే ప్రత్యుత్తరమున్నఁగోరి నీచెలియలీయుత్తరమంపినది.

చం—ఒకవిధమున నాకీవార్త శుభశంసిగానె యున్నది. అధికారగౌరవము నాపై మ్రొగ్గెను. కాని నాచెలియలు పతివిరహిత యగుటయు నాప్రియుఁడగుదోషాకరుఁడచట నున్కియు నామానసం బలయించుచున్నది. నామనోరథములు స్వప్న సంపదలగునేమో యనుశంక నాకు హృదయశల్యముగా నున్నది. ఇంచుక విచారించి ప్రత్యుత్తర మొసంగెదఁగాక [నిష్క్రమించుచున్నది.]

స్వే—చంద్రసేనుని కన్నుల గ్రుమ్మినప్పుడు కొడు కెచట నుండెను?

చా—మీరాణితో నిచ్చటికే వచ్చినాఁడు.

స్వే—ఇచటఁ గన్పడలేదె.

చం—లేదు మహాప్రభూ! తిరిగి నా కెదురుపడినాడు.

స్వే—ఈదుర్ణయము వాఁడెఱుఁగునా?

చా—ఆమహాప్రభూ! వాఁడె వర్ధమానునికిఁ దండ్రిపై కొండెములు సెప్పిన వాఁడు. వర్ధమానుఁడు ధారాళముగాఁ బగ దీర్చుకొనుటకుగాను తానుమొగము దప్పించి..ఁడు.

స్వా—చంద్రసేనా! నే జీవించియుండ రాజునకు నీ వొసర్చినమేలు మరవను. మిత్రా! ఇటురమ్ము. ఇంకను గలవిశేషములు దెలుపుదువుగాక. (నిష్క్రమించుచున్నారు.)

రంగము—కురుక్షేత్రమున మాళవశిబిరము.

[సుమిత్రుఁడును నొకపెద్దమనుష్యుఁడును బ్రవేశించుచున్నారు.]

సు—మాళవేశుఁ డింత యాకస్మికముగ మరలించినదాని కారణమెట్టిదుండుగదువా?

పెద్ద—తాను బయలుదేరునప్పుడే తనరాజ్యకార్యములో నొకముఖ్యమైనదానివిషయముగొంత యుపేక్షచేసి వచ్చెను. అది యిప్పుడు దేశోపద్రవకారియై యవశ్యసంస్కరణీయముగాఁ దోఁచినందున నాయన యీక్షణమ పోవలసివచ్చినది.

సు—అట్లైనవారికి సేనల కిక్కడ నాథుఁ డెవ్వఁడు?

పె—ఆయనసేనాని యగువిక్రమసింహుని సేనాముఖంబున నిల్పి చనియె.

సు—నీయుత్తరములఁ జదువుకొనునెడ సుశీలమొగమున ఖేదచిహ్నము లగపడినవా?

అయ్యో నాయెదుటనె చదువుకొన్నది. అప్పటప్పట స్థూలముక్తాఫలోపమంబు లగుబాష్పబిందువు లామె చెక్కుటద్దములపై జారుచుండినవిగాని యాధీరస్వాంతతవంతయంతయు దిగఁద్రావి గాంభీర్యము విడువదాయెను.

సు—అట్లయిన నావృత్తాంత మామెమనసును గొంత గలఁచినది.

పె—కాని బేలతనముగాని దురహంకారముగాని పొడమకుండినవి.

చ. క్షమయును ఖేదము న్హృదయసారసమందు జెనంగుచుండ నా
రమణిముఖాంబుజంబునను రమ్యవినూతనశోభ దోఁచె నా
సమయ మదెండవాన లోకచక్కి గనంబడు నాదినంబు చం
ద్రమున మనోహరంబయి ముదంబొదవుంచెను జూచువారికిన్.

చ. అరవిరిదమ్మిరేకులహిమాంబుకణంబులు గప్పమాడ్కి నా
తరుణివిలోచనంబు లసితద్యుతిఁ బొల్చెను బాష్పబిందువుల్

దరహాసితంబు తద్వదన తామరసంబునఁ దోఁచె మేఘమం
దరతరణిద్యుతిం దెగడి దంతమరీచులు కొంతపర్వఁగన్.

గీ. మంజుతన్మూర్తి గౌరవమార్దవములఁ
క్రొంజవులు నించి యొప్పులు గుల్క చలరి
ఖేచరసమును హృదయప్రమోద మొసఁగె
మధురమూర్తులకఖిలంబు మండనంబు.

సు—ఆమె నిన్నేమియుఁ బ్రశ్న లడుగలేదా ?

పె—ఒకటిరెండుసార్లు ససౌహార్దంబుగా నిన్నునుం దనతండ్రిని పలుకరించినది. తన తోఁబుట్టువుల స్మరించి స్త్రీజాతి కెల్లఁ దలవంపు వాటిలఁ జేసితిరిగదా! రాత్రి బైట పెనుగాలివానలో నావృద్ధు నట్లు చేసితిరే. జగతిని విశ్వాసమును విశ్వసింపవచ్చునే? జాలి యెక్కడను నున్నదే? అనియాపె చెక్కులఁ గన్నీరు గొనగోర జిమ్ముచు దుఃఖోపశాంతి సేయంగోరి యేకాంతనికేతనంబునకుం జనియె.

సు—ఆహా! మనప్రకృతులు పూర్వకర్మాయత్తంబులు గాకున్న నేకదంపతీజాతులగువీరల కింత నిసర్గసిద్ధ మగుభేద ముండునే? తర్వాత నాపెతో మాట్లాడితివా

పె—లేదు.

సు—ఇదంతయు మాళవేశుని నిర్గమనమునకుఁ బూర్వమా?

పె—కాదు తన్నిర్గమనానంతరమె.

సు—పాపము వృద్ధరాజగు మందపాలుఁ డిచటనే యున్నాఁడు. మనవిటకు వచ్చిన ప్రయోజన మతనికి మతి తెలిపి గల్గినపుడు గోచరించునుగాని యాతఁడు తనకుమార్తె మొగము చూడ నొల్లకున్నాఁడు.

పె—ఏమికారణమున?

సు—నాఁ డామెను శాపపూర్వకముగ వారణలేక పరదేశముపాలు సేసి యామెభాగమునుగూడ నారాక్షసస్వభావుల కిచ్చినందున కొంతయు లజ్జావనతుఁ డయి యామెకనులం బడ శంకించుచున్నాఁడు.

పె—అయ్యో! పాపము!

సు—వర్ధమానశ్వేతధ్వజుల సేనలఁగూర్చి నీ కేమైనఁ దెలియునా?

పె—ఆసేనలు కదలినవని తెలియవచ్చినది.

సు—ఆయ్యో నిన్న మందపాలునివద్ద కాఁపు పెట్టి నేను కొండొకప్రయోజనం

బునకై కొంతకాలము ప్రచ్ఛన్నముగా నుండవలసియున్నది. అది తీరినవెనుక నీవు నన్ను దెలిసినపుడు నీ వీచేసినసాహాయ్యమునకుఁ జింతపడ నవసర ముండదు. నాతోడరమ్ము.

(నిష్క్రమించుచున్నారు.(

రంగము—అక్కడనె యొక్కగుడారమున.

[సుశీల,వైద్యుఁడు, భటులును దూర్యములతోఁ గేతనములతోఁ బ్రవేశించుచున్నారు.]

సు—మ. చలదుత్తుంగతరంగసంక్షుభితమా సంద్రంబువోలెం గడుఁ
జలచిత్తంబునఁ గంఠ మెత్తి ఘనగర్జాస్ఫూర్తి మ్రోయించుచున్
కలమక్షేత్రములందుఁం బెరుగు చెంగల్వల్లపుణ్యాంకూరముల్
గిలగిచ్చల్ దెలిదుమ్మిపూలును సిగన్ గీలించి యాత్రేవలం
జెలరేగం బలు జాలిదూలి యతని స్నే నియ్యోడం గాంచితిన్.

అకటా! ఇంతలో నేమాయె సూర్యురభటులు వోయి నలుదిక్కులనుండు చేఁ బోల్లు బీళ్లు నరసి యాతనిం గొనితెండు. (భటులతో నొకసేనాధిపతి నిష్క్రమించు చున్నాఁడు.)

ఈతనిమతి కుదుటఁబెట్టం గలుగుపుణ్యుఁ డెవఁడేని చేకూరునెడ వానికి నిలువెత్తుధనము వోసెదను.

వై—అమ్మా! ఆయనచిత్తచాంచల్యశాంతికి సుషుప్తియే పరమసాధనము శ్రాంతచిత్తమున కీవిశ్రాంతి యొసంగఁజాలు నోషధు లనేకములు గలవు.

సు—చ. ఇలగలనోషధీచయము లిందుకుఁ జాలనినాడునాదు చె
క్కులదిగజారి జాలుకొను కోష్ణజలంబుల నంకురించి యీ
స్థలమునఁ బుట్టుఁగాత నగదంకరణక్షమ నవ్యదివ్యసా
రలలితమూలికాతతి నిరామయుఁ డయ్యెడు మద్గురుండిలన్.

వెదకి తెండు. ఆలస్యము సేసిన మతిస్థిరత దక్కుటంజేసి ప్రాణాపాయంబయ్యెడు.

[చారుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

చా—అమ్మా! శత్రుసేన యీమార్గముపట్టి యాసన్న మగుచున్నది.

సు—అది యిదివరలోఁ దెలిసినవృత్తాంతమే. మనసేనలు యుద్ధసన్నద్ధమై రిపుసేనం బ్రతీక్షించుచున్నయవి. తండ్రీ! భవదర్థమై యిదె చనుదెంచుచున్న దానను. నీవా

చం—నీవాక్య వైఖరి మారినట్లు తోఁచెడును.

స్వే—చ. గిరిశిఖరంబుఁ జేరితిమి క్రిందఁగనుంగొనఁ గండ్లుగిఱ్ఱునం
దిరిగెడునంత రాళమున నెమ్మిఁ జరించెడు గృధ్రవాయసో
త్కరమతి సూక్ష్మరూపమునఁ గన్పడుఁ బిచ్చుకగుంపువోలె నా
దరిగిరిపార్శ్వమందునను ధాతుశిలాబిలికై యొకండు చూ
పరకు భయంబుగొల్పుచును పట్టొకయింతయు లేక నిల్చెడుం
బరిసరవాహినీతటిని బ్రాకెడు మూషకపంక్తివోలె జా
లరులు చరింతు రల్లదె జలంబులఁ దేలెడు నోడ చిన్నక
ప్పెరవలెఁ గానుపించెడును భీతిఁ జలించెడు మేను నిల్చినన్.

చం—నీ వున్న తావున నన్ను నిల్పుము.

స్వే—నీచేయి ఇటులిమ్ము. ఇప్పుడు కొనయంచున కడుగుదూరమున నుంటివి. నా యెత్తు ధనమువోసినను నేనిట్టి సాహసమున కియ్యకొనను.

చం—ఇఁక నా చేయివిడిచి యమూల్య రత్నగర్భితమైన యీ ధనకోశమును గైకొనిపొమ్ము. నిన్ని సహాయమునకై దైవము మెచ్చుఁగాత! నీపోక నాకు వినఁబడునట్లు పొమ్ము.

స్వే—దయయుంచుము. పోయివచ్చెద.

చం—నీయెడ నాకు హృదయపూర్వక మగు వాత్సల్యము గలదు.

స్వే—(స్వగతము) ఈ వంచనచే నీతని దుశ్చింత మాయుఁగాత.

చం—(కేలుమోడ్చి.)

ఉ. చింతల నెంతయుం జివికిఁ జేడ్పడి యైహికభోగమన్న న
త్యంతవిరక్తిఁ గల్గి నిరతంబు భవచ్చరణాబ్జయుక్తిపై
నెంతయు ధన్యతం బడయ నిచ్ఛజనించిన మేనువాయ నుం
కింతుఁ గృపన్ననుం బహుళ కిల్బిషమగ్నుని బ్రోవుమీశ్వరా!

గీ. తనువు క్రిందఁబడినదాఁక తాళుదు నేని
పూర్వకర్మ మెల్లఁ బొలియుఁగాని
పొందిదొరిగినిన్ను బొందఁగోరిక గల్గె
నిలువనోపఁ జింక నిముసమైన.

దైవమా! స్వేతకీర్తి సప్రాణుఁడై యున్నచో వాని నాయు రారోగ్యైశ్వర్యయుతుం జేయుము. ఓసీ. నీవిఁక తొలఁగి చనుము. (ముందుకుఁబడుచున్నాడు.)

స్వే—అయ్యో! పడితివా (స్వగతముగా) తాననుకొన్న తావునకే యుండినచో నీతఁ డీవరకు నా మాఁకశిష్టుఁడై యుండును. ఇప్పుడైనను నాకుఁదప్పు గనంబడదు. స్థిరమైన ప్రాణత్యాగనిశ్చయ మొకానొకప్పుడు ప్రాణహాని యొనర్పఁజాలదు. (ప్రకాశముగా.) అయ్యో యెంతపని జరిగినది. నాయనా పలుకుము. నామాట వినఁబడుచున్నదా? ఇంకెక్కడి వినఁబడుట? ఆహా! ఏమి యీ ఆశ్చర్యము. ఇంకను సప్రాణుఁడవై యుంటివే?

చం—నన్ను విడువుము. నాకీబ్రదుకన్న భారముగా నున్నది.

స్వే—ఊ. తూలమువోలె నీవిటులఁ దుంగనగాగ్రము నుండి నేలపైఁ
గూలియు నొవ్వకున్కఁగను గొన్నను విస్మయమయ్యెడుం గదా
కాలము చెల్లకుండినజగంబునఁ బ్రాణులు చిచ్చుజొచ్చినన్
నేల నడంగియుండినను నీటమునింగినఁ జావనేర్తురే.

చం—నేను పడితినా? లేదా?

స్వే—సామాన్యపుఁ బాటుపడితివా? ఆకొండకొనఁ జూడుము. మేఘమండలము నొరయుచున్నదే?

చం—అయ్యో నాకుఁ జూడం గనులెక్కడివి? అకటా! దుఃఖవిముక్తిఁ బొందుటకునై మరణమైనను నాస్వాధీనము గాదాయెగా. ఇంతవరకు దీనులుర్ధతుల యాగ్రహమునకుం దొలఁగుట కీపాటి స్వాధీనమగు సాధనమొకటి యున్నదను నమ్మకమునం గొంత యూరట గాంచితి. అదియును నేటితోఁ దీరె. ఇంక నాకెద్ది తెరవు. ఎందుఁ జొత్తు.

స్వే—నా కేలూతగొని లెమ్ము. లేవఁ గల్గితివా?

చం—అకటా! అనాయాసముగా లేచి నిల్చితిని.

స్వే—ఇంకొక యద్భుతము. ఆ పర్వతాగ్రమున నిన్న విడిచి పోయినదేమి?

చం—పాపమొక నిరపేక్ష బిచ్చగాఁడు.

స్వే—ఈక్రింద నిల్చిన నాకడ నొక వికృతాకారమగు భూతముగాఁ గన్పట్టినది. కనుఁగవ తీక్ష్ణమై దీప్తార్కద్వయము ననుకరించియుండె. సహస్ర జిహ్వాల ననేక నాలుకలు కుటిలములై కొనలు దేరుకొమ్ములును జూపరకెంతయు భయంబు గొల్పుచుండె. నాయనా! అఘటనఘటనసమర్థుఁడగు దైవము కరుణ కల్గి జీవించితివి. నీవింక నొండు తలంపులు దక్కి నాతోడరమ్ము.

చం—ఔనౌను! నాకిప్పుడు దెలియుచున్నది. నే మనుష్యుఁడని భ్రమిసితి గాని నన్ను జే పట్టిన యీ భూతము మాటిమాటికిఁ బిశాచముల సంగతే వాక్రుచుం డెను. ఇఁక నా దుశ్చింతలు దొలఁగి దైవానుగ్రహము నిరీక్షించెదఁ గాక.

స్వే—అవశ్య మటులొనర్పుము. ఈ వచ్చువారెవరు? (అడవి పువ్వుల వికారముగా శరీరమం దడనెడ ధరించి మందపాలుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

చూడ మతిలేనివాఁడుగాఁ గన్పట్టుచున్నాడు. ఉన్నచో నిట్టి వికారముం డునా?

మం—నే రాజును నాణెముల ముద్రించినందుకు నన్ననఁగల వారెవరు?

స్వే—అయ్యో! నిన్ను జూడ గుండె నీరగుచున్నది.

మం—ఆ యేబ్రాసి, పంట కాపువలె విల్లెక్కెక్కిడు చున్నాడో కంటివా? ఓరి యేబ్రాసీ. ఆ శ్రవణాంతము చేయుము. ఏమిరా యీచుంచు నిర్భయముగాఁ దిరుగుచున్నది. సొమ్ము గావలసియుంటే నీలెక్క తీసుకొనిరా యిచ్చి వేసెదను.

చం—ఆకంఠస్వరము నాకుఁ బరిచితమైనదే. ఆయన మందపాల మహా రాజు గాడా?

మం—నేను కాలిగోరు మొదలుకొని సిగ పువ్వువఱకును బ్రభువునే. నే కన్నెఱ్ఱజేసిన జగమెల్లు వడఁకునో చూడు.

ఓహో! చండికా నీగడ్డము నెరసినదేల? ఛీ తుచ్ఛులు. కుక్కలవలె నేమినైచ్యములు సేసిరి, ఏమి యిచ్చకములు పల్కిరి. నేచెప్పిన దానికెల్లఁ దలయూచిరే. వాన తలం దడిపినపుడు, గాలి మేను వడకించినప్పుడును పిడుగులు నామాటవినక పడినప్పుడును వాండ్ర గుట్టు నాకు స్పష్టమైనది.

చం—ఏవీ! నీపాదములు సోకనిమ్ము.

మం—మనుష్య వాసన గొట్టుచున్నది. తుడువనిమ్ము.

చం—మహాప్రభూ! నీ కెట్టిగతి పట్టినది? నన్ను గుర్తించఁ గలవా?

నీకండ్లు నాకు బాగుగా గుర్తు తెలియును. నన్ను వెక్కిరించుచుంటివా? ఈశపథమును జదువుము.

చం—ఇందలి ప్రతియక్కరము నరకసదృశంబైనను నాకన్నులకుం గోచరంబు కాదు.

మం—ఓహో! నీవా? కంటిలో గ్రుడ్డును, సంచిలో దుడ్డును లేనిదశ పట్టినదా? నీకుఁ బ్రపంచస్థితి యిప్పుడు గన్పడుచున్నదా?

చం—నా జ్ఞాననేత్రమునకుఁ బ్రపంచమిప్పుడు స్పష్టముగా గోచరించుచున్నది.

మం—ఆ. వె. చినుగువలువదాల్చు మనుజానితప్పులు
కొంచెమైనఁదోచు గొప్పలగుచు
సరిగపట్టువల్వ ధరియించువారల
సకలదుర్ణయములు సమసిపోవు.

ఆ. వె. ప్రభువు లెంతలేసి పాతకంబు లొనర్ప
ధర్మనిగ్రహమునఁ దగుల రెందు
పేరు లేనివాని నేరముల్ గనుఁగొన
నూరి ప్రముచ్చులెల్ల శూరు లరయ

ఇందెవరును దప్పు చేయులేదు. ఎవ్వరిని దూషింపను. ముక్కున సులోచనముల జోడు దగిలించుకొని నీటుజూపు నవనాగరికులవలె సర్వజ్ఞత్వమభినయించుచున్నావు. ఎవఁడురా. నాకాలి జోడూడ్చుము.

స్వో—ఆహా! ఏమీ తెలిసియు మఱపును. ఈయున్మాదవివేకసమ్మేళన మేమిచిత్రముగా నున్నది?

మం—నిన్ను మఱువలేదు. చంద్రసేనుఁడవుగాదా? నాదైన్యమునకు నీకు విచారము వొడము చున్నయెడ నాకన్నవ నీ కెరు విచ్చెదను. నీకుం గొంతయూరట గల్గఁజేసెదఁ గాక. మన మీప్రపంచమున జననమందునపు డేడ్చుటకుం గతంబేమో నీకుఁ దెలియునా? తెలియనిచోఁ జెప్పెద వినుము.

చం—అయ్యో! దైవమా! ఈసంసారకూపమునఁ బడవలసెఁగా యని. నాకాకూతుం ్రును, అల్లుండ్రును నిప్పుడు చేజిక్కినం గసిమసంగ కుందునా?

[ఒకరాజపురుషుఁడును, అనుచరులును బ్రవేశించుచున్నారు.]

రా— ఇదె ప్రభువు. పట్టుడు మహాప్రభూ మీప్రియపుత్రిక—

మం—ఏమి! బందిగ్రహము ప్రాప్తమయ్యెనా? విముక్తిలేదా? ఇంతయు దైవనిర్ణయము. నన్నుమాత్రము బాగుగ నాదరించిన మీకుం బారితోషిక మొసంగెద నాకు మతిభ్రంశ మగుచున్నది. మంచివైజ్జులను నెమకితెండు.

మహాప్రభూ! మీకేమిటం గొదువ యుండదు. విచ్చేయుఁడు.

మం—నేను పెండ్లికొడుకువలె యమపురికి బయలుదేరవలె. నేను మహారాజు నన్నమాట మఱచిపోయినారా?

రా—చిత్తము మహాప్రభూ! యేమియాజ్ఞ.

మం—ఏదీ వానిని పట్టఁగలరా ?

(ముందు రాజును వెంట ననుచరులును బరుగిడుచున్నారు.)

చం—ఎంతయల్పునియమం బైనను నీదైన్యముం గన్నఁ గన్నుల నీరు గ్రమ్మకుండునా. హా! మహారాజా యెట్టియవస్థ పట్టినది ? నీయిరువురు కుమార్తెలును దెచ్చిపెట్టిన యీదురవస్థ నీమూడవకుమార్తె పరిహరించుఁగాత!

స్వే—అయ్యా వందనము.

రా—శుభమస్తు ఏమి కావలెను?

స్వే—యుద్ధముసంగతి మీ రేమైన వింటిరా ?

రా—ఆసంగతి మెడపైన తలయున్నవాని కెల్ల విశదమే. నీకుఁ దెలియకున్నదా ?

స్వే—శత్రుసేన యెంతదవ్వులనున్నది ?

రా—సన్నిహితమైనది. అనుక్షణమును బ్రతీక్షించుచున్నారు. సుశీలా మహారాణిగారిచటఁ బరిమీఁద నున్నదే కాని యామె సేన శత్రుసేన కభిముఖమై నడచుచున్నది.

స్వే—నేఁ గోరినయంశ మిదియ. ఇఁక నే బనివినియెద. (రాజపురుషుఁడు నిష్క్రమించుచున్నాఁడు.

చం—దైవమా! నాకు శీఘ్రమున విముక్తి దయచేయుము. భవదాదిష్టాయుః పరిమాణము సరియగువఱకును నాకొందుదుశ్చింత గల్గకుండఁ బ్రసాదింపుము.

స్వే—నాయనా! ఈ మీప్రార్థన యెంతయు యోగ్యముగా నున్నది.

చం—అప్పా నీ వెవరవు.

స్వే—కష్టములు శల్యాశల్యమునను నాటి దైన్యమన్న జాలిగలుగు హృదయము గల్గినయొక పేదసంసారిని. నీచే యిటులిమ్ము. నిన్నొక యిరవు చేర్చి పోయెద.

చం—ఈశ్వరుఁడు నిన్ననుగ్రహించుఁగాత.

(కుక్షింభరుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

కు—ఓరీ దొరకితివి. నీ నేత్రశూన్యమైన యీశిరము సౌభాగ్యము నింపుటకు నిర్మింప బడినది. దేవులిం దలఁచుకొనుము కత్తి కంఠమునఁ బడుచున్నది.

చం—మిత్రమా! నన్ను రక్షించెదవు. ఒక్క వేటునం దునుముము.

(స్వే॥ అడ్డము సాచుచున్నాఁడు.)

మందపాల చరిత్రము.

కు—ఓరీ! దుష్టుఁడా నీవీసాహసమున కేలఁ జొచ్చితివి. ప్రభువు [illegible] నీతరమగునా? చేయి విడువవేని వానియవస్థలో నీవును భాగస్వామి వయ్యెదవు.

స్వే—బాబు! ఈ బీరాలు గట్టిపెట్టుము.

కు—విడువుము విడువకున్న నీప్రాణములు విడువవలసి వచ్చును.

స్వే—మాయమాటల కేల? ఈమాటలు గట్టిపెట్టి నీత్రోవ చూచుకొనుము. [illegible] చెప్పేవాళ్లకుఁ గుండెల్లు బెదరునా? అదుగో దరికి రావద్దంటె వచ్చుచున్నావు. అయితే యేదిగట్టిదో నాదుడ్డుకఱ్ఱయో నీతలయో చూతము.

కు—పోరా పక్షీ.

స్వే—నీ కోతలు గట్టిపెట్టు. పండ్లురాల్చెదను. (పోట్లాడి స్వేచ్ఛాపక్షి [illegible] బడగొట్టుచున్నాఁడు.)

కు—ఓరీ దురాత్మా చంపితివి. ఈసంచి గైకొని నా [illegible] మొనర్చి నా యంగీలోని యుత్తరముల నా కార్యములతో వచ్చి [illegible] డగు దోషాకరున కంపఁజేయుము. హా! అకాలమృత్యువా! (అని చచ్చుచున్నాఁడు.)

చం—అయ్యో! చచ్చినాఁడా!

స్వే—నాయనా నీవు కూర్చుండి విశ్రమింపుము. వాఁడు చెప్పిన యుత్తరములు నా కుపకార కారకములు గావచ్చును. వాఁడు మడిసినాఁడుగాని వానిచేత మఱియొకని చేతనైన తృప్తిగనుండెదను. లాతూ బంధములారా! సడలుడు మర్యాదోల్లంఘన [illegible] మమ్ముం బారమనుండుఁగాత. శత్రురహస్యగ్రహణమునకు వాంఛావ్యాపారములు [illegible] తృతీయుల కుత్తరములు విప్పు టెంతపని (విప్పి చదువుచున్నాఁడు.)

మనము పరస్పరము జేసికొనిన ప్రమాణములు మఱువవలదు. అతనిం జెఱఁజూడ నీ కవకాశములు మెండుకొని యుండును. నీకిష్టముండిన నుచితమగు స్థలమును గాలమును దొరకక పోవు. ఆతనుజయము గైకొని నిరపాయముగా నిల్లుచేరువాఁడేని మనము చేయున దేమియు లేదు. అతని శయనాగారమునఁ గారాగారవాసము నాకుండదు. కావునఁ గరుణించి నాకా చెఱదీర్చి నీ యధీనమొనర్చి కొనుము.

నీ ప్రియపత్ని యనింపగు,

భవదిష్టసఖి

"చంద్రిక"

ఆహా స్త్రీసాహసమునకు మేర లేదుగదా! పురుషవరేణ్యుఁ డగుతనభర్త ప్రాణములు దీసి నాతమ్ముని గైకొననెట్టి మోసము సాగుచున్నది ఈ విశ్వాసఘాతుకులకు రాయభారివగు నీకీయుసుకలోఁ బూడఁద్రొక్కి యెంతయును నర్హ సంస్కారము. నేనీయశనిజ్వాలోపమగు నీయుత్తరమును శ్వేతధ్వజుని కండ్లయెదుటఁ బెట్టెదను. నేనిన్ను జంపి నీదుర్మార్గత్వమును గనుఁగొనఁ గల్గెల్ల నాతని కాయుశ్శేష ముండుటవలనఁగదా!

చం—రాజుమతి చలించినది. నా దురదృష్టమేమొగాని నామతి రాయివలె నిశ్చలముగా నుండి యీ దురవస్థలన్నియు సమగ్రముగా గ్రహించుచున్నయది.

అ. వె. మనసు కారణంబు మరిబంధమునకు మో
క్షమునకిట్టి దుఃఖ సమయములను
మఱుపుఁ బొడివివిమల మతి సంచలించిన
సౌఖ్యమంతకంటె జనులకిగునె.

(దూరమున రణదుందుభిధ్వానము వినవచ్చుచున్నది)

శ్వే—అల్లదె యనతిదూరంబున రణదుందుభి మ్రోయుచున్నది. నిన్నొక విశ్వాసుని సంరక్షణలో నుంచి నేఁ బోవలసియున్నది.

(నిష్క్రమించుచున్నాఁడు.)

రంగము—మాళవశిబిరమునం దొకగుడారము.

మాళవపాలుఁడు తల్పగతుఁడై నిద్రించుచుండ హృద్యగీతములు మందమధురములై కర్ణరసాయనములుగ సాగుచున్నవి రాజపురుషుఁడును, అనుచరులును, బరివేష్టించి యున్నారు. సుశీలయు, సుమిత్రుఁడును వైద్యుఁడును బ్రవేశించుచున్నారు.]

సుశీ—సుమిత్రుఁడా! ఆపద్బాంధవుఁడవగు నీ ఋణము నేనెన్ని జన్మములకైనం దీర్చుకొనఁగల్గుదునా?

సుమి—అమ్మా నాపై నీకుఁగల యీ నెనరువలనను సహాయాంతఃకరణము వలన నేఁబదిరెట్లు తీర్చి వైచితివి. ఇంక కొదువేమి? నేఁజెప్పిన యంశములన్నియు యథార్థము వీసమెత్తు కల్పనలు లేవు.

సుశీల—పూర్వదురవస్థాజ్ఞాపకము లగు నీజీర్ణవసనము వీడి యర్హవస్త్రములు ధరింపుము.

సుమి—అమ్మా క్షమింపుము. నే నింక నజ్ఞాతస్థితి నుండినఁగాని మా [illegible] లకుఁ గలిపెను కార్యంబులకు భంగంబు పొసఁగుఁగావున నాకు సప్తర్షుల [illegible] చేసినను నాయవస్థితి నీకును గోచరముగానియట్లుంపనిమ్మని నిన్ను [illegible] ననుగ్రహింపుము.

సుశీ—అట్లయినసరే. అట్లు కానిమ్ము. (వైద్యునితో) ప్రభువు —ఇట్లున్నారా?

వై—ఇంకను నిద్రించుచున్నారు.

సుశీ—క. తనయుల దుర్ణయవర్తన

మానఁ దంత్రులు నడలుహీనపాలు పున మణిక్కో

యిన యీనృపపుంగవు స్వ

స్థునిఁ జేయుత దైవ మఖిల శుభకరుఁడు దయన్.

వై—అమ్మా పూర్ణసుషుప్తి గలిగినది. ఇఁక మేలుకొలుపుదమా?

సుశీ—శాస్త్రమును అనుభవమును అనుసరించి మీరుఁ దోఁచినట్లు [illegible] రింపుఁడు. ఆయనగాత్రమున వస్త్రమాల్యాదులఁ బొందుపరచినారా?

రా. పు—అమ్మా! ఆయన గాఢనిద్రాసక్తుఁడయి యుండ నాపని యొనర్చితిమి.

వై—మేలుకొల్పెదము. అమ్మా! నీ వీదాపున నిల్వుము. ఆయన [illegible] కలత చేయుటకు సందియము లేదు.

సుశీ—మంచిది. కానిండు.

వై—అమ్మా! నీ విటుప్రక్కకు రమ్ము. సంగీతము కొంచెము వాయించుమని సాగింపుఁడు.

సుశీ—క. ఆపలువలు చిలువలక్రియ

నీపగిదిం జేసినట్టిహృదయవ్రణముల్

రూపఱ సిద్ధౌషధములు

నాపాణిం బొడముగాత నాభాగ్యమునన్.

(అనుచు హస్తమునఁ దగ్గిడి మేని నిముడుచున్నది.)

సుమిత్రుఁడు—ఓ సదయహృదయా!

సుశీ—కర్కశహృదయులారా! ఎంతచేసితిరి! ఆరేయి జలప్రళయమున మీ వాకిట ఘాతుకమృగము లుండి మొఱపెట్టినను వానిమొఱ యాలకింపకపోవచ్చునా? తండ్రీ! అట్టియలజడిబడి నీసుకుమారప్రాణము లెట్లు నిల్వఁజాలె? కటకటా!

సీ. సకలనీతిప్రౌఢి సరిలేకమించినమతి యదియా యిది మాన్యచరిత
అఖిలరాజన్యమాన్యపదాబ్జునకుఁ గట్టఁ దగుపట్టిలా యివి ధైర్యరాశి
చటులజంఝూనిలఝంపాపదవ్యాప్తి జడమాళియా యిది భవ్యతేజ
జంబుకసూకరసర్పాదిసాహచర్యాగ్రహమేతను విది యమలచరిత
ఎంత శ్రీమంతునకు విధి యెంత వ్రాసె
కలిమి యొకచోట నిలకడ గాంచు టెపుడు
ప్రాణ ముండఁగఁ గడతేరి బ్రదికితిమన
రాదుబో యేరికైన ధరాతలమున.

అదే మెదలుచున్నాఁడు పలుకరింపుఁడు.

వై—అమ్మా! నీవు పల్కరించు టెంతయు నుచితము.

సుశీ—ప్రభుశేఖరా! సుఖమా నీకు?

మం—నన్ను సమాధినుండి మేల్కొల్పి నీ వెంతపాపము గట్టికొంటివి. నీవు ధన్యవు. నాపాపమున నేను నరకాగ్నిం బడియుంటిని. యాత్రవు లెట్లుండుచున్నవో చూడుము.

సుశీ—అయ్యో! నన్నెఱుంగుదురా?

మం—ఎఱుంగుదును. నీవు పిశాచమవు. నీ వెప్పుడు మృతినొందితివి?

సుశీ—అకటకటా! ఎంతపెడత్రోవనున్నాఁడు!

వై—అమ్మా! మెలఁకువ పూర్ణముగా గల్గలేదు. ఇంచుక తాళుము.

మం—ఎక్కడనుంటిని? ఎక్కడఁ జేరితిని? ఇది పగలా రాత్రియా? నన్ను దట్టమయినభ్రమ గ్రమ్ముచున్నది. శత్రువునకయిన నిట్టియవస్థ రానొల్లను. నే నేమి పల్కుచుంటిని? ఇవి నా చేతులేనా? సూది గ్రుచ్చిన నొచ్చునేమో చూతము. దైవమా! నాయవస్థఁ దెలిసి యుపాయముం బ్రసాదింపుము.

సుశీ—అయ్యా నన్ను కటాక్షములతో వీక్షించి యాశీర్వదన మొసంగుము. అయ్యో! నీవిట్లు ప్రణతుడవు గాఁదగువా? వలదువలదు.

మం—నన్ను బరిహాస మొనర్పకుము. నేను మతిపోయిన శతవృద్ధుడను. మిమ్మెఱుంగునట్లు దోచుచున్నదిగాని నామతి కడుసంశయాత్మకముగ నున్నది. ఎంతయోచించిన నేగట్టిన యీపుట్టములు నా కెట్టుజొప్పడినవో జ్ఞప్తికిరాకున్నది. నిన్ను నెక్కడ నుంటిని! నే డున్న దెచట? నాకుం బోలినట్లు చెప్పెద నవ్వబోకుము. నీవు మాసుశీలవు గావా?

సుశీ—ఔ నౌను తండ్రీ.

మం—ఏదీ మాతము నీబాష్పములు తడిగా నున్నవా? నీవు విషమిచ్చినను త్రాగుటకు సిద్ధముగా నున్నాడను. నీకు నాయెడ ప్రేముడి లేదని నేనెఱుంగుదును. నీతోఁబుట్టువులు గడుగృతఘ్నులయి నా కపకృతి యొనర్చిరి. అట్టినడవడికి నీకైనం గొంతగారణ మున్నదిగాని వారి కిసుమంతయును లేదు.

సుశీ—నాకుఁగూడ నేమియును లేదు తండ్రీ!

మం—ఏమి! నే నిపు డున్నది మాళవదేశమా?

సుమి—అయ్యా! కాదు నీరాష్ట్రముననే యున్నాఁడవు.

మం—నన్ను వంచింపకుఁడు.

వై—అమ్మా! నీ వింక హృదయస్వాస్థ్యము గల్గియుండుము. చూచితివా పూర్వరౌద్రావేశ మెట్లడగిపోయినదో. కాని వెనుకటి విషయములు జ్ఞప్తికి దెచ్చి కలతపఱచు టిప్పు డెంతయు ననుచితము. పూర్ణస్వస్థత చేకూఱువఱకు నాయనను విశ్రమింపనిండు.

సుశీల—అయ్యా! దయచేసి కొంచె మిట్లు మెల్లఁగా సాగిరాఁగలరా?

మం—నేను పెద్దవాఁడను. మతిలేనివాఁడను. నాచెయ్వులను మఱచి మన్నింపుఁడు. (సుమిత్రుఁడు రాజపురుషుఁడును దక్క తక్కినవారు నిష్క్రమించుచున్నారు.)

రాజపురుషుడు—వర్ధమానుఁ డట్లు వధింపఁబడినది నిజమేనా?

సు—సంశయ మేల?

రా—ఇప్పు డాయన సేనలకు నాథుఁ డెవఁడు?

సు—చంద్రసేనుని దాసీపుత్రుఁ డని వదంతి?

రా—స్వేతకీర్తి సుమిత్రునితో గాంధారదేశమున నున్నట్లొక ప్రవాద మున్నది.

సు—ప్రవాదము బహుముఖములుగా వినవయ్యెడు. సేనలు సమీపించుచున్నవి. ఇఁక తడయంజనదు.

రా—సమరము ఘోరభంగిని సాగుచున్నది. నీకు భద్రమాగాత.

(నిష్క్రమించుచున్నాఁడు.)

సు—నాయుద్యమములకు నేఁటియుద్ధము ఫలోదయకాలము సఫలమగునో విఫలమగునో.

(నిష్క్రమించుచున్నాఁడు.)

శ్రీ

మందపాల చరిత్రము

పంచమాంకము.

రంగము—కురుక్షేత్రసమీపమున భారతశిబిరము.

[దోషాకరుఁడు, మందర, పెద్దమనుష్యుఁ డొకఁడు, భటులును సూర్య ధ్వజపటములతోఁ బ్రవేశించుచున్నారు]

దో—శ్వేతధ్వజుని నిశ్చయము నిలవఁబడియున్నదో లేదో కనుఁగొనలేకున్నాను. అతని చిత్తముస్థిరముకాదు. అతి సంశయాత్ముఁడై నిముసమున కొకమాఱు మనసు మార్చుకొనును. పర్యవసానముఁ దెలిసిరమ్ము. (పెద్దమనుష్యుఁడు నిష్క్రమించుచున్నాఁడు)

మం—చండిక సేవకునిపని దీర్చినట్లున్నది.

దో—నాకును అదే సందేహము.

మం—ప్రియమిత్రమా! నీకు నేనొనర్పంబోవు నుపకారమును గుర్తెఱుఁగుదువు గదా. నేనొకప్రశ్నం బడిగెదను. ఉత్తర మున్నది యున్నట్లు చెప్ప వేఁడెదను. నాతోఁబుట్టువుపై నీ కాదరము లేదా?

దో—గౌరవపూర్వకముగా నాదరమే కాని వేఱొండులేదు.

మం—ఆమెతో పరిచయము చాలింపుము. అది నాకు హృదయవేదన పెంచెడిని.

దో—నీ కావంత యావంతయు వలదు. అదె నీసోదరియు భర్తయు

[శ్వేతధ్వజుఁడు, చండిక, భటులును సూర్యధ్వజపటములతోఁ బ్రవేశించుచున్నారు.]

చం—(స్వగతము) యుద్ధమున నపజయమయినను నైతుగాని నాతోఁబుట్టువు నన్నాతనికిం బ్రాపనోప.

శ్వే—రాజు తనప్రియతనూజం జేరెనఁట. మనయాధర్మపరిపాలనాపరిభూతి మన ప్రకృతివర్గము కొంత మనలఁ దిగనాడి వారిం జేరె నని తెలియవచ్చుచున్నది. నా

90

శౌర్య మధర్మపక్షమున నెన్నండును బ్రజ్వరిల్లదు. కాని మాళవసైన్యములు మనరాష్ట్రి మాక్రమించుచుండె నని విన్నంత నే పౌరుషము కొంత వాడుచున్నది.

దో.—నీపలుకు లెంత యౌదార్యసమంచితములుగా నున్నవి.

మం—దీని కేల యింత సిద్ధాంతపూర్వపక్షములు.

చం—శత్రుసేన మోసల్లడాసినప్పు డీగృహకల్లోలములఁ దలపోసికొన నేల?

శ్వే—మన సేనానాయకులతో కావలయు కార్యగతి యాలోచింతము.

దో—మీరు కొల్వుకూటముఁ జేరుతఱికి నేనును వచ్చి చేరెద.

మం—సోదరీమణీ! నీవు మాతోడ రమ్ము.

చం—ఏల?

మం—అది యన్నిభంగుల నుచితముగ తోఁచెడిని. దయసేసి రమ్ము.

చం—(స్వగతము) మీకౌటిల్యము నాకు గోచరించె. నేను మీతో రా వలను పడదు.

[వారు నిష్క్రమించుచుండఁగా మారువేషముతో శ్వేతకీర్తి ప్రవేశించుచున్నాఁడు.]

శ్వే. కీ—నీవు నాబోటిదీనునితో సంభాషింప నిచ్చగింతువేని క్షణము తాళుము.

శ్వే. ధ్వ—ఇదె వచ్చెదను ఏమి నీపని?

(శ్వేతధ్వజుఁడు, శ్వేతకీర్తి తక్క తక్కినవారు నిష్క్రమించుచున్నారు.)

శ్వే. కీ—(ఉత్తర మందిచ్చుచు)

మ. అనికిం బోవక పూర్వ మిందలి రహస్యార్థంబు వీక్షించి యం
దున నీకు స్వయమైనఁ దక్షణము నిన్నుం జేరఁగా బంపు బం
పిన నే వచ్చి కృపాణపాణి నయి శత్రుం బోరి సాధింతు దీ
నను గన్పట్టు సమస్తరుం బ్రజిత నానాహూరమధ్యంబునన్.

వివరమున నీపనిదీని నేని యంతతో నీపై జరుగుచున్నకుట్ర లన్నియు దెలియఁగలవు. భగవంతుఁడు నిన్నాయుష్మంతుం జేయుఁగాత.

శ్వే. ధ్వ—నేఁ దీనిఁ జదువుకొనునంతవఱకు నిలువుము.

శ్వే. కీ—నిలువ వలనుపడదు గాని యవసరము పట్టినపుడు నాకై భేరి మ్రోయింపుము నే వచ్చెద.

శ్వే. ధ్వ—అయితే సరే. ఇదె నీపత్రికఁ జదువుకొనియెద. (శ్వేతకీర్తి నిష్క్రమించుచున్నాఁడు.)

[దోషాకరుఁడు ప్రవేశించుచున్నాఁడు]

దో—శత్రుసైన్యము చూపు మేరలో నున్నది. ఇది వారిసంఖ్యాసామర్థ్యముల వివరము. జాగరూకులయిన చారులఁ బుత్తెంచి తెల్పించితి. ఇఁక మీరు తడవు సేయం జనదు.

శ్వే. ధ్వ—జాగు సేయక సమరసన్నాహ మొనర్చెదము. (నిష్క్రమించు చున్నాఁడు.)

దో—శ్వాపదీయుగముక్రింద నొడ్డోలపై యనూయలు సేయు నీయుక్తకును మాట యిచ్చితిని. ఇం కెవ్వరి స్వీకరించువాఁడ. ఉభయులను గ్రహింతునా? ఒకతెనా? లేక యుభయులను త్యజింతునా? ఉభయులు సజీవులయి యుండునంతవఱకు నాకెవను అనుభవింప వలనుపడదు. అనాథను గ్రహింతునేని చంద్రిక చండకృశానుతుల్యయై మండిపడు. ఇది యటులుండఁగాక చంద్రిక నాథుని బ్రతిఘటించి నా యభ్యుదయము నిల్పుకొనఁజాలుటయు దుష్కరము. కానిమ్ము ప్రస్తుత మీతని సాహాయ్యసంపత్తిచే జయలక్ష్మి వడసి, పిదప నాతనిఁ దీర్పనోపు నాపెం జేపట్టెదఁగాక. సుశీలామందపాలుర కితఁడు సూపంచ లంచ నన్ను గ్రహించి యుద్ధము జయప్రదమయి వారలు నాచేఁ జిక్కినచో వారలం జేయుటెట్లు? నా కీదీర్ఘవిచారములతోఁ బనియేమి? కార్యంబు ధైర్యంబుతో నడుపుటయు నాపని. (నిష్క్రమించుచున్నాఁడు.)

రంగము—లోన కలకలము

ధ్వజతూర్యములతో సుశీలామందపాలురును వారిసైనికులును బ్రవేశించి నిష్క్రమించుచున్నారు.

[చంద్రసేనుఁడు శ్వేతకీర్తియుఁ బ్రవేశించుచున్నారు.]

శ్వే. కీ—అయ్యా! యీచెట్టునీడ నిలిచి ధర్మోజయతుఁ అని యాశీర్వదించుచుండుము. నేఁ బ్రదికి వచ్చి నిన్నుఁ జేరఁగల్గుదు నేని నీయోగక్షేమముల వహించెదను.

దో. చం—ఆయుష్మంతుడవై రమ్ము. పొమ్ము

(శ్వేతకీర్తి నిష్క్రమించుచున్నాఁడు)

[లోన కలకలము—శ్వేతకీర్తి ప్రవేశించుచున్నాఁడు]

శ్వే. కీ—అయ్యా! కేలిటు లిమ్ము? రమ్ము పోదము. రాజు పరాజితుఁ డయ్యె. రాజును గొమార్తెయు నభిమాతులచేఁ జిక్కిరి.

చం—ఎక్కడకుఁ బోవలె. ముగ్గుట కీదోటు దగదా?

శే కీ—ఓహో! మరలం బూర్వగంతలోం బడుచుంటివా? జననకు జన్మమరణములవిషయమున స్వాతంత్ర్య మెక్కడది. ఏది వచ్చినను సమ్మతించి తలయొగ్గవలసినవారె.

చం— ఔ నదియు నిజమె. నిష్క్రమించుచున్నాడు.

రంగము—కురుక్షేత్రమున భారతసేనానివేశము.

[జయతూర్యములతోడను ధ్వజపటములతోడను దోషాకరుండును బందీకృతులయి సుశీలామంచపాలురును, సేనానియు సైనికులును ప్రవేశించుచున్నారు.]

దో— సేనానీ! ప్రభుచిత్తములు దెలియువరకును వీరిని గొంపోయి తగురక్షణశాలలో నుంచుము.

సు— పుణ్యమునకుం బోయినం బాప మెదురైనది వసుధపై మన కొకరికె గాదు. తండ్రీ! నీనిమిత్తమయి వగపు దగిలియున్నదిగాని, ఛేద మొన్నడును నామది కెక్కుట లేదు. మన మీపుత్రికారత్నములను సోదరీమణులను జూడఁగలయునా ?

మం— ఛీ ! వాండ్ర మొగము జూడనోప. మనమిరువురమును గారాగృహమున బంజరమందలి పక్షియుగ్మమువలె నొండొరుల గానగోష్ఠిం గాలక్షేపము సేయుదము. పురాతనాధునాతనవృత్తాంతముల నన్నిటిని స్మరణకుం దెచ్చుకొని యానందింతము. రాజకీయవ్యవహారములంగూర్చియు ముచ్చటింతము. అధికారము దొలంగినవారిని అధికారమునకు వచ్చినవారిని వారివారికృత్యములనుగూర్చియు చర్చింతము. దైవజ్ఞులవలె భావిరాజ్యాదర్శసిద్ధాంతముల నుపన్యసింతము. ప్రపంచమునందలి కల్లోలము కారాగృహకృత్యములు దూరి మనలం జేరనేరవు.

దో— వారిని వొడ్కొని పొమ్ము.

మం— అమ్మా ! యిట్టిస్వార్థత్యాగములకు దేవతలు మెత్తురు మనుష్యమాత్రులు మనల నెడంబాపంజాల కుందురుగాత! (అని సుశీలను గౌఁగిలించుచున్నాఁడు.) అమ్మా కంటంబడియొత్తి వెంటరమ్ము పోదము (రక్షితులై, సుశీలామంచపాలురు నిష్క్రమించుచున్నారు.)

దో— సేనానికి లేఖ నందిచ్చుచు

శా. యోధాగ్రేసర దీనదోఁడెడు సముద్యోగంబు శీఘ్రంబుగా
సాధింపం దగు పారితోషిక మహైశ్వ్యం బందె దీ విద్యోడన్
సాధుత్వంబు వహింతువేనియు వినాశం బాట తథ్యంబు నే
వాదర్శం బిది ఖడ్గపాణి యనుకంపావశ్యుఁ డైనం జెడున్.

సే—దేవా! మహాప్రసాదము. (నిష్క్రమించుచున్నాఁడు.)

[తూర్యములతో శ్వేతధ్వజుఁడు, చండిక, మందర మరియొక సేనానియు భటులును బ్రవేశించుచున్నారు.]

శ్వే—శబాస్! ఈప్రొద్దు నీకార్యమునకు దైవము తోడ్పడియె. ప్రతిపంథులను బందీకృతులఁ జేసి తెచ్చితివి. వారిని నాశ మొనర్పవేని వారిసౌఖ్యమునకు మనక్షేమమునకు ననురూప మగురీతిని వారి నాదరించెదను.

దో—రాజుయొక్క పలితశిరంబును ధర్మపక్షమును ప్రజలహృదయముల నాకర్షించి మనల కనర్థ మొనర్పనోపునని యాలోచించి సుశీలామందపాలుర నేకాంత నికేతనంబున సురక్షితులుగా నొనరించితిని. వారిసంగతి విచారింప మన కిది సమయంబు గాదు.

చ. పలువుర మిత్రబాంధవులఁ బాసినయుష్మలికంబు పెల్లునం
గలన జయంబు గేవల సుఖప్రద మాట సుది త్రితి స్వనం
బులుపయి నాత్మప్రాహుతిని బ్రుంగుచు నర్ధున వారిఁ దోగు నా
జలజము లట్లు తాపమును సౌఖ్యము నొక్కట నందుచుండెదన్.

కావున పదంపడి యుక్తావసరంబున వారిపరామర్శకుం జాలితము.

శ్వే—ఓయి! ప్రకృతివర్గములోనివాఁడ వగు నీ విట్లు సమానప్రతిపత్తిపూర్వకము భాషించెద వేల? చాలు, చాలు పెద్ద పేలకుము.

మందర—అతని సామాన్యవ్యాకలు మదుద్దేశాధీనములు. నీ వింతదూరము వలుకక మున్న మాయభిప్రాయముల దెలిసికొనిన మేలయ్యెండు. నాప్రతినిధిగా సేనల నడపి సర్వకార్యములు నిర్వహించిన యాతని నీసమానునిగా నేలఁ దెలియఁజాలవైతివి? ఇంత చేలతన ముండునే!

చం—నీ కేల నంత వేగిరపాటు? నీయధికార మేల? అతని కీర్తియాధిక్యత గల్పింప నతనిపరాక్రమము చాలదా?

మం—కాగాని నాయధికారముగూడ నతనిం జేరినచో నతని కీరాష్ట్రమున తుల్యుఁ డుండఁడు.

చం—నిన్నుఁ జేపట్టినంగదా యతని కట్టిగౌరవము గల్గుట?

మం—ఆహా! పేళన కాడినమాటలే నిజముగుటయుఁ గల్గునగదా!

చం—నీవైఖరిఁ గని కెట్టుము నే యుంటిని.

మం—నాకేమో జబ్బుగా నున్నది. కానిచో నీకుఁ దగినయుత్తర మిచ్చియుందును. ఓశూరాగ్రణీ! నా సైన్యమును, సర్వస్వమును నన్నును నీయధీనము సేసికొని నీయిష్టానుసారము వినియోగపరచికొనుము. ఇదె సూర్యచంద్రులు సాక్షులుగ నీయధీనము చేయుచున్నదాన.

చం—అతనిం జేపట్టఁదలఁచితివా?

శ్వే. ధ్వ—వలదన నీవశమా?

దో—అయ్యా! వలదన నీతలమును గాదు.

శ్వే. ధ్వ—ఛీ! దాసీపుత్ర, యిఁకే వారించెదను.

మం—(దోషాకరునకు) నీవు నేఁ జేసినప్రతిజ్ఞను భేరి మ్రోయించి చాటఁ బంపుము.

శ్వే. ధ్వ—నిముసము తాళుము. దోషాకరా! రాజద్రోహము నాపాదించి నిన్నును ఈకచ్చేలక్రింద త్రోచును (చండికదెస జూపుచు) ఇదె నిగ్రహించుచున్నాను. ప్రియమయిన మరదలా! ఈతఁ డింతకుమున్నె నాభార్యకు మాటిచ్చియున్నాఁడు ఆ మెకయి పూని నే నీప్రార్థనకడ్డము పెట్టుచు నీ కిష్టమయినచో నన్నె పెండ్లియాడు మని నిన్ను వేఁడుచున్నాను.

చం—ఆహా! ఈయుపాఖ్యానము సొగసుగానే యున్నది.

శ్వే. ధ్వ—దోషాకరా! నీ వాయుధపాణివైయే యున్నాఁడవు. భేరి వేయించెదను. ఈలేఖలో వివరింపఁబడిన నీద్రోహము నిర్ధారణచేయుటకీసేనలో నొకఁడును సన్నద్ధుఁడు గానిచో, నే నాపనికిం బూనెద. ఇదె నాప్రతిజ్ఞ.

మం—నాకు ప్రాణము మీఁదికి వచ్చినది.

చం—(స్వగతము) అట్లు గానిచో నోషధుల కెవ్వరు నమ్ముదురు.

దో—ఇదె నాప్రతిశపథము. నన్ను ద్రోహియను వానరాధముఁడు కేవల మృషావాదియు నీచహృదయుఁడునని ఖడ్గపాణినయి సిద్ధాంతీకరించెద. ఇదె నామాటగా భేరి మ్రోయింపుఁడు.

మం—నాకు ప్రాణము నిలుచునట్లు తోఁచదు.

శ్వే. ధ్వ—ఆ పెను నాశిబిరమునకుఁ దోడ్కొనిపొండు భేరీమనుష్యునిఁ బిలువుఁడు. (మందరను దోడ్కొనిపోవుచున్నాఁడు.)

[భేరీ మ్రోయించువాఁడు ప్రవేశించుచున్నాఁడు.]

ఓరీ! భేరీ మ్రోయించి దీనిం జాటుము.

భేరీవాఁడు—(మ్రోయించి చదువుచున్నాఁడు.) ఈసేనలో నీద్రోహాకరుఁడు ద్రోహియని వానితో ద్వంద్వయుద్ధమున గెలిచి నిర్ధారణ చేయఁజాలు క్షత్రియ సంజాతుఁ డున్నచో మూడవతూరి యీభేరి మ్రోగినతత్క్షణమే వెల్వడి రావలసినదిగా రాజాజ్ఞ.

దో—మ్రోయింపుము. మొదటి భేరీనాదము.

దో—మరల రెండవ భేరీనాదము.

దో—మరల మూడవ భేరీనాదము.

[లోపల భేరీమ్రోత—శ్వేతకీర్తి యుద్ధసన్నద్ధుఁడై భేరీ మ్రోయింపువాని ము న్నిడుకొని ప్రవేశించుచున్నాఁడు.]

శ్వే. ధ్వ—ఆవచ్చునాతఁ డేల వచ్చుచున్నాఁడో తెలిసికొనుము.

భేరీమనుష్యుఁడు—ఎవఁడవు నీవు? నీపే రేది? కుల మేది?

శ్వే. కీ—ద్రోహముచే నా పేరు మాసినదిగాని నే మార్గాఁనుదానికిం గులమున నింపుక యుఁ దీసిపోను.

శే. ధ్వ—నీ వెవ్వరి మార్గానిరొదవు?

శ్వే. కీ—ద్రోహాకరునికయి యెవఁడు పోరఁజొచ్చునో వానిని.

శే. ధ్వ—అల్లదె అతఁడు స్వయముగా కత్తి గట్టియున్నాఁడు.

శ్వే. కీ—ఒరనుండి బెరికి యడిదముం గేల నమర్పుము. నీయందు దోష మాపాదించి నేభాషింపఁబోవుపలుకులు నీహృదయంబునకు ములుకులయి బాధ యొనర్చినచో నీ చేతికరవాలముతోఁ బరిహరించికొనుము.

ఉ. ప్రాయుతరాజ్యవైభవము ప్రాభవము న్భవదీయవిక్రమ
శ్రీయును జీరికిం గొనక చెప్పెద సత్యము ఖడ్గపాణినై
యీయఖిలప్రపంచమున నెయ్యెడ నీసరిద్రోయి లేఁడు తీ
క్ష్ణాయసఖడ్గధార యిది సాక్షిగఁ దెల్పెద నీవు గాదనన్.

క. ద్రోహివి తండ్రికి నన్నకు
ద్రోహివి దైవంబునకును ద్రోహివి మిత్ర
ద్రోహివి రాజద్రోహివి
ద్రోహివి నీ వెల్లయెడల దుష్టవిచారా.

దో—సమరధర్మమును రాజనీతియు విచారించినచో నే నీకులగోత్రంబులు దెలియువఱకును గయ్యమునకుఁ జొరకుండుటయే యుచితముగాని నీవేషభాషలయందుఁ

...మనః శక్తి జాడ్యమ్ము విలంబమ్మునకు కారణమై పియ్యకొనకున్నది.... నాయెడల నా పాపఫలము లన్నియుం గల్ల లని నిరూపించుటకై దుఃఖిత్తుఁడై యున్నాఁడ. చేతనయిన నిలిచి మగటిమి చూపుము.

[పోరికిఁ జొచ్చుచున్నాఁడు దోషాకరుఁడు నేల గూలుచున్నాఁడు.]

శ్వే. ధ్వ—కావుఁడు కావుఁడు.

శం—దోషాకరా! నీవీపనికిఁ బూననేకూడదు. వంచనచే నిన్నిందు దించి యీ మాయ లింతి సేసిరి.

శ్వే. ధ్వ—ఛీ! పిశాచమా నోరు మూయుము!— మాయ వేని యీ జాబుతో మాయించెద. దోషాకరా! చూడు యీజాబునీ ఘోరదోషముల బయలుపుచ్చుచున్నది. (చంపఁబోవుచున్నది) పిశాచీ. చంపకుము. ఇదియెల్ల నీకు విశదమే యయి యుండు.

శం—అయిన నన్ను జేయువా రెవరు? నానిశ్చితమే శాసనంబుగ నుండ నన్ను శాసించువాఁ డెవఁడు?

శ్వే. ధ్వ—ఛీ శాకినీ! అయితే ఇదియెల్ల నీయొక్కతో నడిచినదే.

శం—పెక్కుమాట లేల? నే నెఱుఁగనిది లేదు. (నిష్క్రమించుచున్నది.)

శ్వే. ధ్వ—ఆమె వెంటఁ జని చర్యలు గని పెట్టుఁడు. సాహసమునకుం జొరబూనును.

దో—నీ వాడెనదెల్ల నేఁ జేసినవాఁడ. ఇంకను నేఁ జేసిన దుష్కృతములు పెక్కులు గలవు కాలక్రమమున నన్నియు బయలుపడును. అంతయు మించినది. నేనును గతించుచున్నాఁడ. కాని నాకు నీపుట్టుపూర్వములు దెలియ నెంతయు కుతూహలము గలదు తెలిపి నావీనులకు విందొనర్పుము.

శ్వే. కీ—చ. మనము పరస్పరంబును సమాహితచిత్తము లొప్ప నీక్షమా
విని యు మిట్లొనర్చుటను బ్రీతి జనించెను. నాభిజాత్యమం
దున నొకపీసమంతయిన న్యూనత నాయెడ లేదు లేదు నీ
జనకునకే జనించితిని సాధ్వికి నాతనిధర్మపత్నికిన్.

గీ. దైవఘటన దలఁప తప్పక న్యాయమై
బరఁగు నుత్కటమగు పాపపుణ్య
ఫలము లీత్రనువునఁ బడయుజనుండు నీ
జనన మిందులకును సాక్ష్య మరయ.

దో—అన్నా! సత్యము వక్కాణితివి. నాకు కాల మాసన్న మయినది.

శ్వే. ధ్వ—నాయనా! నీనడకలో నే నీయాభిజాత్యము స్ఫురించినది. నీమాటలు బ్రాహ్మణుల శాంతియు వింపొనర్చినవి. నీయెడ నా కిన్నఁడును ద్వేషము లేశమును లేదని దైవముసాక్షి గాఁ బల్కెద విశ్వసింపుము.

శ్వే. కీ—మహాత్మా! నే నది యెఱుంగుదును.

శ్వే. ధ్వ—అనఘా! నీయజ్ఞాతవాస మెట్లు గడపితివి నీతండ్రిదురవస్థ లెట్లు దెలిసితివి. నా కిది సవిస్తరముగా వినం గుతూహలం బయ్యెడు.

శ్వే. కీ—తెలిపెద నవధరింపుము. నాయుసురుగొనం బుట్టిన రాజశాసనము విన్నదిమొదలు నిరంతరప్రాణభయాస్తుఁడనై—అక్కటా! ప్రాణము లెంతతీపియో గానిమరణశేవ నాతుల్య మగుప్రాణభయమును బ్రతిక్షణమును భరింతుముగాని ఒక్కసారి యుసురు విడిచి ముక్తి గాంచ నోపముగదా. అక్కడక్కడఁ దిరుగుచుం దుదకు నీచ జాతులకైనను వెక్కసముగా నోపు వికారవేషము గైకొంటిని. ఆస్థితిలో గళితమణులపసాములలక్కగూడుల పాలుపు వహించి రక్తధార లొలుకు రిక్తనేత్రములతో మాతండ్రి నాకుం దారసించిన నే నాతని నడపుచు, ననునయాలాపంబుల నతని యాత్మహత్యాప్రయత్నంబు లుడిపితినిగాని, యది యేమిబుద్ధి మోహమో యాతనికి నన్నుం దెలిపికొనసైతి, కడకు గడియకిందట నే నీయుద్ధమునకు సన్నద్ధుఁడనై వచ్చునిజేంబువర్దర్శనప్రాప్తివిషయకసంశయమునం జేసి నన్నుం దెల్పికొని పూసగుచ్చినట్లు నావృత్తాంత మెల్ల దెలిపితి. ఈకథ వినునప్పు డతనియంతరంగమునం జిరిగొను ఖేదమో దము లాముదుకని జీర్ణహృదయ మవిముంచెంగాని, దాతఁ జేయఁబడినదేమో నాహృదయ మవియకున్నయది.

దో—నీకథ నాహృదయమును గరగించుచున్నయది. నీ విం కేమో చెప్పఁ దలఁచినట్లు నాకుఁ దోఁచినది. చెప్పుము. నాహృదయమును గొంత మందికిఁ బదనుపడ వచ్చును.

శ్వే. ధ్వ—నాహృదయ మిదివరకే నీరై పోనున్నది. ఇంకను విచారకరమైన దున్నచో విరమింపుము. నాగుండె తాళఁ జాలదు.

శ్వే. కీ—సహృదహృదయమున కిదియే చరమావధిగా నోపు-నైనను మానవదుఃఖమున కొక చరమావధిలేనట్లు దోఁచుచున్నయది. అపారదుఃఖపారావారమగ్నుడనై -నేనున్న యత్తటి నొకవృద్ధు డక్కడి కేతెంచి, నన్నును నాదుఃఖమును గుర్తెఱింగినవాఁడు గావున నన్నుం గౌగిలించికొని బ్రహ్మాండకటాహము వీటలువారునట్లు పెద్దపెట్టున

నాక్రందనము సేసి, మాతండ్రి శవముపైఁబడి యేడ్చుచు, రాజు దుర్దవస్థ దెల్పుచు పరవశుఁడై యుండఁగా యిక్కడ ఛేరి రెండుమారులు మ్రోసెను. అంతట నే బయలుదేరి వచ్చితిని.

శ్వే. ధ్వ—అయితే యీ పెద్ద మనుష్యుఁడెవడు.

శ్వే. కీ—రాజుచే వెడల నడపఁబడియు, మారువేషమున నాయన కొల్వు జొచ్చి నానిపెలుసైతము సేవగించు నూడిగములు సేసిన సుమిత్రుఁడు.

[రక్తములో నెల్లదగు కత్తి చేబూని యొక పెద్దమనుష్యుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

పె—రక్షింపుఁడు రక్షింపుఁడు.

శ్వే. కీ—ఎట్టిరక్షణగావలె?

శ్వే. ధ్వ—పలుక వేల!

శ్వే. కీ—రక్తముతోఁడి యీకత్తి యెక్కడిది?

పె. మ—నులివెచ్చనిరక్తముతో నది పొగ లెగయుచున్నది చూడుఁడు. ఆరక్త మామెహృదయమునుండి వచ్చినది. అక్కటా ఎంతలో నామెకు కాలము సరిపోయినది!

శ్వే. ధ్వ—ఆమె యెవరు? పలుక వేల?

పె. మ—అయ్యో! మీరాణి, ఆమెతోఁబుట్టువునకు విషము వెట్టి తాను కత్తివాతబడినది. విషము పెట్టిన ట్లామెయే యొప్పకొనినది.

హో—నా రిర్వురకును నాహృదయమును సమర్పణ సేసితిని. ముఖ్వురమును శీఘ్రముగఁ గూడెదము గాక.

శ్వే. కీ—ఇదె సుమిత్రుఁడు వచ్చుచున్నాఁడు.

శ్వే. ధ్వ—ఊపిరి యున్నను లేకున్నను వాండ్రశరీరముల నిటకుం దోడ్కొని రండు. ఈశ్వరునియొక్క యీ ఘోర చర్యలు మనల మేనుఁలను వడకించుచున్నవిగాని మనహృదయములకు జాలిగొలుపకున్నయవి.

(పెద్దమనుష్యుఁడు నిష్క్రమించుచున్నాఁడు.)

[సుమిత్రుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

ఓహో! ఇతఁడేనా సుమిత్రుఁడు ఆహా! కాలవైపరీత్యము. ఈతనికి సామాన్య సత్కారమైన నీపు వలనుపడ కున్నయది.

సు—అయ్యో! మారాజు ననుజ్ఞగొనిపోవవచ్చినాఁడ నతఁ డేడ?

శ్వే. ధ్వ—అయ్యో! ఎంతపరాకు పడితిమి! దోషాకరా! సుశీలామందపాలుర నేమి సేసితివి? సుమిత్రుఁడా; ఈవిపరీతము చూచినావా?

[చండికామందరల శరీరముల లేచుచున్నవి.]

సు—అయ్యో! ఏల యిట్లు?

దో—ఉభయులును నాయందు బద్ధానురాగులై యొకతె రెండవదానికి విషమిచ్చి తాను బొడుచుకొన్నది.

శ్వే. ధ్వ—ఔనట్లే. వాండ్ర ముఖములఁ గన్పడును.

దో—నా కవసానము సమీపించినయది. నాప్రకృతి నుల్లంఘించియైన జన్మలో నొక యుపకృతి సేయ నిశ్చయించినాఁడ. కోటకు సత్వరముగా నొకని నంపుఁడు. వధ కుత్తరువు సేసి సుశీలామందపాలుర నక్కడకు పంపియుంటిని. కార్యము మించకుండ నంపుఁడు.

శ్వే. ధ్వ—పరుగెత్తుము. పరుగెత్తుము.

శ్వే. కీ—ఎక్కడకు? ఎవరివద్దకు? అభిజ్ఞానపత్ర మేది?

దో—నీమాట లెంతయు నుచితములు. నా కత్తి గైకొని నా సేనానియొద్దకు సత్వరమున బొమ్ము.

శ్వే. ధ్వ—పరుగెత్తుము. (శ్వేతకీర్తి నిష్క్రమించుచున్నాఁడు.)

దో—సుశీల నురిదీసి యామెయే యాత్మఘాతంబు చేసికొనెనని ప్రకటింపవలసినదిగా నేనును చండికయు వ్రాలుసేసి యుత్తరువు గొసంగి సేనానియధీనము సేసి సుశీలామందపాలురను గోటకుఁ బంపితిమి.

శ్వే. ధ్వ—భగవంతుఁడు రక్షించుఁగాత. వీని నిటనుండితోడ్కొని చనుఁడు.

(దోషాకరుని మోసికొని పోవుచున్నారు.)

[సుశీలయొక్క మృతశరీరమును సందిటఁ బెట్టుకొని రాజును, శ్వేతకీర్తియు, సేనానియు మరికొందరును బ్రవేశించుచున్నారు.]

మం—వాపోవ రేల? మీగుండెలు ఱాతఁ జేయఁబడె గాఁబోలు. మీనోళ్లు నా కుండిన మిన్ను బీటలువార రోదనసేయుదునా! అయ్యో; నానిక్షేప మనుగంటిపోయెనే. కొనయూపి రైనను లేకపోయెగా. అద్ద మొకటి దీసికొనిరండు. ఊపిరిపరీక్ష చేయుదము.

సుమి—అకటా! నేఁడు ప్రలయదినముగాఁ గన్పట్టుచున్నది.

శ్వే. కీ—అట్లే తోఁచుచున్నది.

శ్వే. ధ్వ—మిన్ను విఱిగిపడి ప్రపంచప్రళయ మౌ గాకే !

మం—అమ్మా ! ఈవెంద్రుక కదలుచున్నది. ఇది నిజమైన నాకష్టమ్ములు గట్టెక్కఁ గలవు.

సు—మహాప్రభూ ! (పాదప్రణామము సేయుచున్నాఁడు)

మం—తొలఁగిపొమ్ము. పొమ్ము.

శ్వే. కీ—అయ్యా ! అతఁడు భవత్ప్రియమిత్రుఁ డగుసుమిత్రుఁడు.

మం—ఛీ ఘాతుకులారా ! మీవలననే దీనిప్రాణములు దాటిపోయినవి. మీరీచింతకు రాకుండిన రక్షించుకొనియుందు. అయ్యో ! తల్లీ ! ఎంతలో భంగ పెట్టితివి.

శా. అమ్మా ! సాధ్వి రో ! దీనవత్సల ! సుశీలా ధాత్రిపైఁ జెన్నిధా
వమ్మై నన్నుఁ జిరంబు ప్రోతువనుచు న్నాకుండు విశ్వాస మీ
విమ్మాడ్కి న్నృపుఁగా నొనర్తువని నే నెఫ్డుం దలంప న్నిమే
షమ్మైనం దడయంగ రాదె యిట న న్నత్యన్నిధిం బుత్రికా.

తల్లీ ! నిన్నరిదీయు నాపాపకర్మ నొకవేటు నఱికితినిగాని నినుం దక్కించుకొనేరనైతి.

సేనాని—నిజమే వాని నఱికినాఁడు.

మం—నఱుక లేదఁటరా దుర్మతీ ? నాకాలమున నేఁ గరవాల మెఱనఁడి జెఱికికేల నమర్చినతోడనే వైరిశిరములు వేనవేలు భూమి నలంకరించెడిని. మున్నెన నాకువచ్చినకష్టములచే నాజవసత్త్వము లుడిగినవి. నీ వెవ్వఁడవో చెప్పఁగల్గుదు నేమో ప్రయత్నించెదను.

సుమి—కష్టము లనుభవించుటనుమునం బ్రపంచమున నీకు సాటి నీవే గనఁబడుచున్నావు.

మం—నాకన్నులు గానజాలవు. నీవు సుమిత్రుఁడవు గావా ?

సు—చిత్తము మహాప్రభూ. దేవరపరిచారకుఁ డేడ ?

మం—వాఁడు మంచి సేవకుఁడు. వాఁడు నావిపత్తుల బడదన్నటులోఁ జాల నేర్పరిగా నుండెను. ఇపుడు చచ్చి స్వర్గమునుండబోలు.

సు—అయ్యా ! వాఁ డన్యుఁడు గాఁడు. వాఁడే నేను.

మం—సరే చూతము లే.

సు—నీప్రథమదురవస్థనాఁడుమొదలు నీపాదసేవ సేయుచు—

మం—నీకు స్వాగతము.

సు—అయ్యో! యేటిస్వాగతము? ఎటుజూచినను ద్రోహమున నాశనము కనుల బడుచున్నవి. నీకొమార్తెయు ద్రోహముచే మడిసెను.

మం—అట్లు గానోపు.

శ్వే. ధ్వా—ఆయన యాడుకది యాయనకు దెలియనట్లున్నది. మనలను దాపి కొనిన లాభము లేదు.

శ్వే. కీ—సత్యము. నిష్ప్రయోజనమే.

[సేనాని ప్రవేశించుచున్నాడు.]

సే—మహాప్రభూ! దోషాకరుడు దీతెనాడు.

శ్వే. ధ్వా—పరిస్థితి చింత. ప్రకృతమునుగూర్చి యాలోచింపవలెను.

మ. వినుడీ మిత్రులు నాప్తులు న్స్వజనులు న్వృద్ధుల్ బుధు ల్నాదు ప్రా
ర్థన మీ క్షోభము మాన్పగావలయు యత్నంబెల్ల గావించి మీ
యనఘుం(డ్మందపాలుని దెస జ్ఞాపుడు) జేరెడు గాక యీ యఖిల రాజ్యంబుం
పదిలమ్ము
మన నెల్ల లెల్లగంగలారమ్ము దయా మైత్రీ సనాథాత్ములై.

గీ. శ్వేతకీర్తి ప్రియ మిత్రులు శ్వేతపదవి
వేఁ ప్రతిష్ఠితులయి పృథ్వీభరంబుఁ
బూను కార్యమునందు దివానిశంబు
మాకుఁ దోషయ్యెదరు గాక మాన్యగరిమ.

కం. మిత్రులు నాప్తులు వారల
మైత్రికి ననురూపమైన మాన్యతఁ గనుఁడీ
శాత్రవు లెల్లరు దమతమ
శత్రుత్వఫలంబు గుడువ సమయము డాసెన్.

మం—నా ప్రయత్నములు నేలపాలైనవి. అయ్యో! ఎంతకతి వచ్చినది.

ఉ. అక్కట! జీవకోటు లిల నంతము లేక పరిభ్రమింపఁగా
వెక్కసమైతె నీవు, పృథివిం జెడు దైవముకంటి కిట్లు నీ
వక్కటికంబు లేక నను నాఁడె పుట్టిచ చనంగ నాయమే
దిక్కుఁజెయున్న నన్నుఁ గడతేర్చెదువా, చెవరమ్మ పుత్రికా.

నా బహిఃప్రాణము వాసిపోయె నిఁక నా బొందిలో ప్రాణము లుండనోపవు.

(మూర్ఛిల్లి మృతినొందుచున్నాఁడు.)

శ్వే. కీ—అయ్యో? నేలఁ గూలుచున్నాఁడు.

సుమి—హా దయయమా! అలిసిపో వేల.

శ్వే. కీ—అయ్యా! కను విచ్చి చూడుము.

సు—చింతలచేఁ జివికి క్రుంగి రాలినాఁడు. ఆయన యాత్మస్వార్థ్యమునకు ధ్యానము సేయుదుము.

శ్వే. కీ—అంతా అయిపోయినది.

సుమి—కా కేమున్నది. ఇంతవఱకు నిలుచుటే నా కాశ్చర్యముగఁ గన్పట్టెడు.

శ్వే. ధ్వ—వారిని దోడ్కొనిపొండు. సుమిత్రశ్వేతకీర్తులారా! ఇఁక విచారమే మనపాలు కాటికిఁ బోవువరకును గర్మము మానదు. పరమాప్తులగు మీసాహాయ్యముచే నే నీరాజ్యభారనిర్వహణమందు గొంత యూరట గాంచెద.

సుమి—నేనును నాయజమానునిపజ్జకుం బోవలె. (నిష్క్రమించుచున్నారు.)

శ్వే. కీ—మనమిట్లు జాలిపడవలదు. ఐహికసుఖదుఃఖములయందు పరమార్థభ్రాంతి చేసి ఖేదమోదము లందుట పామరలక్షణము. ప్రాజ్ఞుఁడు సుఖదుఃఖములను లాభాలాభములను జయాపజయములను గణింపక ఫలాభిసంధి వర్జించి ధర్మ మాచరింపవలెను. (ఉభయులు నిష్క్రమించుచున్నారు.)